



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 19-6-2025 పేజీలు: 20


### యోగాలో పాల్గొనే ప్రజల రవాణా సదుపాయంపై

# మంత్రుల సమీక్ష



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

ఈ నెల 21న విశాఖ వేదికగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు హాజరయ్యే ప్రజలకు కల్పించే రవాణా సదుపాయంపై మంత్రులు సమీక్షించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో రాష్ట్ర మంత్రులు పి. నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రజలు సులభంగా ఆయా వేదికల వద్దకు చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల కేటాయింపు, తరలింపు, పార్కింగ్ తదితర విషయాల్లో అనుసరిస్తున్న విధానాలపై అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ రాకుండా పక్కా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ కృష్ణబాబు, జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్, రాష్ట్ర స్థాయి ఐఎస్ఐ అధికారులు, ఎంపీ శ్రీ భరత్, స్థానిక ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ఐసీ భవనంలో తాత్కాలిక రైల్వే జీఎం ఆఫీస్!

7వ పేజీలో

# ట్రాఫిక్ పద్మవ్యూహంలో నగరం



- యోగ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా దారి మళ్లింపులు మొదలు
- ఈ కారణంగా ఎక్కడకక్కడ ట్రాఫిక్ జామ్
- కిలోమీటర్ పొడవున నిలిచిపోతున్న వాహనాలు
- పలు అవస్థలు పడుతున్న వాహనదారులు
- ట్రాఫిక్ ప్రణాళిక మళ్ళీ ఫెల్యూర్..!
- అంబులెన్స్‌లకు తప్పని గండం
- ప్రోటోకాల్ పైనే దృష్టి పెట్టిన పోలీసులు



(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖలో ఈనెల 21న భారీ ఎత్తున చేపడుతున్న ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు సందర్భంగా విశాఖ పోలీసులు చేపట్టిన ట్రాఫిక్ ఆంక్షలు వలన పలువురు వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈనెల 20 అలాగే 21వ తేదీలలో పూర్తిస్థాయిలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి. అయితే ఈ నెల 17 నుంచి విశాఖపట్నం పోలీసులు ఆంక్షలు అమలు చేయడంతో విశాఖ మొత్తం ఎక్కడకక్కడ దారి పొడుగునా ట్రాఫిక్ రద్దీ కనిపిస్తుంది. ఈ కార్యక్రమం నిర్వహించే ప్రధాన వేదికతో పాటు ఇతర వేదికల పరిధిలో మాత్రమే (తరువాయి 2వ పేజీలో)

### మారేడుమిల్లి అడవుల్లో ఎన్‌కౌంటర్

# ముగ్గురు మావోయిస్టు అగ్ర నేతలు మృతి





**మారేడుమిల్లి, జూన్ 18, మేజర్ న్యూస్:** 'ఆపరేషన్ కగార్' మావోయిస్టుల పాలిట శరాఘాతంలా మారింది. వరుస ఎన్‌కౌంటర్లతో అరణ్య రోదనలు మిన్నంటుతున్నాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం తెల్లవారుజామున అల్లూరి సీతారామ రాజు జిల్లా రంపచోడవరం, మారేడుమిల్లి మండలాల సరిహద్దులో భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. వివరాల్లోకి వెళితే.. కొండమొదలు, చింతకూరు, కొయ్యలగూడెం అటవీ ప్రాంతాల్లో మావోయిస్టు అగ్ర నేతలు సంచరిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు అల్లూరి జిల్లా పోలీసులు, గ్రేహౌండ్స్ సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి నుంచి కూంబింగ్ ఆపరేషన్ చేపడుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం వారికి మావోయిస్టులు ఎదురుపడగా, ఇరువర్గాల మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణకు చెందిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు, ఏవోబీ (తరువాయి 2వ పేజీలో)

## 20, 21 తేదీల్లో అన్ని స్కూళ్లకు సెలవులు

**విశాఖపట్నం, జూన్ 18, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని పాఠశాలలకు రెండు రోజుల పాటు శెలవులు ప్రకటిస్తున్నట్టు విశాఖ జిల్లా విద్యా శాఖాధికారి ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ హరేంధిరా ప్రసాద్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండు రోజుల కాంపెన్సేటరీ శెలవులు అమలు చేయాలని ఆయా పాఠశాలల యాజమాన్యాలకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 20, 21 తేదీల్లో ఈ సెలవులు అమలు చేయాలని పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 పురస్కరించుకొని సెలవు తేదీలోమ్ఖుల అన్ని యాజమాన్య పాఠశాలల్లోనూ ఉదయం పూట కచ్చితంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగా కార్యకలాపాలు నిర్వహించాలని కోరారు. ఈ ఫోటోలను సంబందిత లీప్ అప్ యాప్ నందు అప్లోడ్ చేయాల్సిందిగా కోరారు.

## చెవిరెడ్డి అరెస్ట్ .. కూటమి ప్రభుత్వం కుట్ర

### మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



**శ్రీకాకుళం, జూన్ 18, మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపీ ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేసిన మద్యం విధానంపై కుట్రాత్మకంగా రెడ్‌బుక్ ఆధారంగా తప్పుడు కేసు నమోదు చేసి, ప్రజా నేతలను వేధించడమే లక్ష్యంగా కూటమి సర్కార్ అరాచకానికి పాల్పడుతుందని... ఈ కుట్రలో భాగంగానే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా అరెస్టు చేసిందని మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధపు వాంగ్మూలాలు, తప్పుడు సాక్ష్యాలతో కుట్ర పన్నుతూ, చంద్రబాబు ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యాన్ని పాడు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. బెంగళూరులోని విమానాశ్రయంలో చెవిరెడ్డిని అదుపులోకి తీసుకునే వరకు వారు ఈ కేసులో నిందితులుగా (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## కూటమి ప్రభుత్వం కుట్ర

నమోదు కాలేదు. అయినా వారిపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి అడ్డుకోవడం నిబంధనలకు పూర్తిగా విరుద్ధం.ఇప్పటికే చెవిరెడ్డి పలుమార్లు ప్రకటించినట్లు తాను ఎప్పుడైనా విచారణకు సిద్ధమని, చిన్న ఉద్యోగులను ఇబ్బంది పెట్టకండని, తాను పారిపోవడం లేదని మీడియా ద్వారా స్పష్టం చేశారు. అయినప్పటికీ సిట్ రహస్యంగా చర్యలు చేపట్టి లుక్ అవుట్ నోటీసులతో అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ఇది చంద్రబాబు సర్కార్ బరితెగింపు పాలనకు ప్రజాస్వామ్య పరిరక్షణపై జరిపే పోరాటాలను అణిచివేయాలన్న కుట్రకు నిదర్శనంగా నిలుస్తోందని.. ఈ అరెస్ట్‌ను తక్షణమే ఉపసంహరించాలని.. ప్రజా స్వరాన్ని అణచే ప్రయత్నాన్ని ఏమాత్రం సహించమని... ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ అన్నారు.

## ముగ్గురు మావోయిస్టు అగ్ర నేతలు మృతి

స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్, మావోయిస్టు జోనల్ కమిటీ సభ్యురాలు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ మెంబర్, మావోయిస్ట్ పార్టీ అగ్రనేత చలపతి భార్య అరుణ తీవ్రమైన బుల్లెట్ గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆమెపై రూ.20 లక్షల రివార్డు కూడా ఉంది. అదేవిధంగా ఈ కాల్పుల్లో మరో దళ సభ్యుడు అంజు మృతి చెందినట్లుగా తెలుస్తోంది. అయితే, ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో మూడు ఏకే-47 రైఫిళ్లతో పాటు భారీగా మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు వెల్లడిరచారు. మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించనున్నారు. కాగా, గాజర్ల రవి అలియాస్ గణేశ్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా వెలిశాల. ఆయన సోదరులు ఆజాగ్, అశోక్ (ఐతు) కూడా మావోయిస్టు పార్టీలో పని చేశారు. ప్రజల కోసం వారు చేస్తున్న పోరాటాన్ని చూసి ఆకర్షితుడ్కెన రవి కూడా పార్టీలో చేరిపోయారు. సోదరుడు ఆజాద్ గతంలో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా.. మరో సోదరుడు అశోక్ కొన్నాళ్ల క్రితం పోలీసుల ఎదుట సరెండర్ అయ్యాడు. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు. మారేడుమిల్లి, జూన్ 18, మేజర్ న్యూస్: 'ఆపరేషన్ కగార్' మావోయిస్టుల పాలిట శరాఘాతంలా మారింది. వరుస ఎన్‌కౌంటర్లతో అరణ్య రోదనలు మిన్నంటుతున్నాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, మారేడుమిల్లి మండలాల సరిహద్దులో భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. వివరాల్లోకి వెళితే.. కొండమొదలు, చింతకూరు, కొయ్యలగూడెం అటవీ ప్రాంతాల్లో మావోయిస్టు అగ్ర నేతలు సంచరిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు అల్లూరి జిల్లా పోలీసులు, గ్రేహౌండ్స్ సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి నుంచి కూంబింగ్ ఆపరేషన్ చేపడుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం వారికి మావోయిస్టులు ఎదురుపడగా, ఇరువర్గాల మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణకు చెందిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్, మావోయిస్టు జోనల్ కమిటీ సభ్యురాలు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ మెంబర్, మావోయిస్ట్ పార్టీ అగ్రనేత చలపతి భార్య అరుణ తీవ్రమైన బుల్లెట్ గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆమెపై రూ.20 లక్షల రివార్డు కూడా ఉంది. అదేవిధంగా ఈ కాల్పుల్లో మరో దళ సభ్యుడు అంజు మృతి చెందినట్లుగా తెలుస్తోంది. అయితే, ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో మూడు ఏకే-47 రైఫిళ్లతో పాటు భారీగా మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు వెల్లడిరచారు. మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించనున్నారు. కాగా, గాజర్ల రవి అలియాస్ గణేశ్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా వెలిశాల. ఆయన సోదరులు ఆజాగ్, అశోక్ (ఐతు) కూడా మావోయిస్టు పార్టీలో పని చేశారు. ప్రజల కోసం వారు చేస్తున్న పోరాటాన్ని చూసి ఆకర్షితుడ్కెన రవి కూడా పార్టీలో చేరిపోయారు. సోదరుడు ఆజాద్ గతంలో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా.. మరో సోదరుడు అశోక్ కొన్నాళ్ల క్రితం పోలీసుల ఎదుట సరెండర్ అయ్యాడు. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు.

# ట్రాఫిక్ పద్మవ్యూహంలో నగరం..!

(మొదటి పేజీ తరువాయి)



ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయాలని పలువురు కోరుతున్నారు. పోలీసుల అనాలోచిత నిర్ణయాల కారణంగా నేడు సిటీలో ఏ జంక్షన్ చూసినా ట్రాఫిక్ ఈ రద్దీతో కనిపిస్తుందని వాహనదారులు చెబుతున్నారు. మొత్తం విశాఖ సిటీ ట్రాఫిక్ పద్మవ్యూహంలో ఇరుక్కుపోయినట్లు వెల్లడిస్తున్నారు. యోగా పేరుతో నరకం చూపిస్తున్నారంటూ విశాఖ పోలీసులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు రోజుల నుంచి ఆనందపురం నుండి అగనంపూడి వరకు పోలీసుల ఆంక్షలతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. దీనికి తోడు వేరే జిల్లాల నుంచి భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశిస్తూ ఉండటంతో ట్రాఫిక్ రద్దీ మరీ పెరిగిపోతుంది. ఈ ట్రాఫిక్ రద్దీ కారణంగా ఆ జంక్షన్లో వచ్చే ఆంబులెన్స్‌లకు వెళ్లడానికి చోటు లేక ఆ ట్రాఫిక్ రద్దీలో ఇరుక్కుపోతున్నాయి. జిల్లా యంత్రాంగం అటు పోలీసు యంత్రాంగం ముందస్తు ప్రణాళికలు లేకుండా తీసుకున్న నిర్ణయాల ద్వారా నగరంలో ఎక్కడికక్కడ ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నాయి. భారీ ట్రాఫిక్ లో అత్యవసర సర్వీసులకు తిప్పలు తప్పడం లేదు. యోగా దినోత్సవం నిర్వాహనకు మూడు రోజులు ముందే నగరంలో ఇటువంటి పరిస్థితులు నెలకొనడంపై సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. ఇది అధికారుల వైఫల్యంటూ వాహనదారులు మండిపడుతున్నారు.

### ట్రాఫిక్ ఆంక్షలతో తీవ్ర ఇబ్బందులు..

విశాఖపట్నంలో ట్రాఫిక్ ఆంక్షల కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్న పోలీసు యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ జామ్ లతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్ల విస్తరణ జరగకపోవడం, జనాభా పెరగడం వంటి కారణాల వల్ల ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రమయ్యాయి. ముఖ్యంగా ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో వాహనదారులు, నగరవాసులు ఇబ్బందులు పడుతున్నారు. నగరంలో ట్రాఫిక్ జామ్ లు తరచుగా జరుగుతున్నాయి. పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ ఆపడం కారణంగా కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్ల విస్తరణ జరగకపోవడం, జనాభా పెరగడం వంటి కారణాల వల్ల ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. ముఖ్యంగా విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణీకులు ట్రాఫిక్ కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల ట్రాఫిక్ పోలీసులతో వాహనదారులు వాగ్వాదాలకు దిగుతున్న సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుతం పోలీసుల ఆంక్షలు కారణంగా నగరంలో ట్రాఫిక్ సమస్య ప్రధాన సమస్యగా మారింది. ట్రాఫిక్ ఆంక్షలు, ట్రాఫిక్ జామ్ లు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చివరికి అంబులెన్స్ లకు ఈ ట్రాఫిక్ పద్మవ్యూహం లో చిక్కికొని పరిస్థితి ఏర్పడింది.

### ట్రాఫిక్ ఆంక్షలపై సీపీ ఆదేశాలు..

జూన్ 21న బీచ్ రోడ్డు ప్రధాన వేదికగా జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నందున ఆ ప్రాంతానికి ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ నగర పోలీసు కమిషనర్ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ అంశంలో భాగంగా ప్రధాన వేదికకు చేరుకునే వారికి ఏపీఐఐసీ మైదానంలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా ఈ నెల 17వ తేదీ నుండి 21 వరకు ఎన్టీఆర్ సర్కిల్ నుండి పార్క్ హొటల్ వరకు బీచ్ రోడ్డు పూర్తిగా మూసివేయటం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా పార్క్ హొటల్ నుండి భీమిలి బీచ్ వరకు ఈ నెల 19 నుండి 21 వరకు రెండు రోజుల పాటు బీచ్ రోడ్డును కూడా భద్రతా కారణాల దృష్ట్యా మూసివేయడం జరుగుతుందని తెలిపారు. అయితే బీచ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తే బాగుండేది కానీ విశాఖ సిటీ తో పాటు జిల్లా మొత్తం కూడా ట్రాఫిక్ ఆంక్షలు విధించడం పట్ల పలురు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఇతర జిల్లాల నుంచి భారీగా వాహనాలు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా దారి మళ్లింపులు అలాగే కొన్ని ప్రాంతాలలో వాహనాల పార్కింగ్కు స్థలాల కేటాయించినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది హాజరవుతున్నట్లు పోలీసులే తెలియజేస్తున్నారు.ఈనెల 20 అలాగే 21వ తేదీలలో ఈ ఆంక్షలు పూర్తిగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కానీ మూడు రోజుల ముందుగానే సిపి ఆదేశాలు అమలు కావడంతో విశాఖ నగరం మొత్తం ట్రాఫిక్ లో ఇరుక్కుపోయింది.

### ఉదయం, సాయంత్రం వేళలో భారీగా ట్రాఫిక్ జామ్..

నగరంలో ఉదయం, సాయంత్రం వేళల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. వివిధ పనుల నిమిత్తం వెళ్లేవాళ్లు అలాగే విద్యార్థులు వ్యాపారస్తులు భారీ సంఖ్యలో ఉదయం రోడ్ల మీదకు రావడంతో ట్రాఫిక్ సమస్యలు వచ్చి పడుతున్నాయి. అలాగే సాయంత్రం వేళ కూడా వాళ్ళు తిరిగి వచ్చే సమయంలో అదే రీతిలో ట్రాఫిక్ రద్దీ కనిపిస్తుంది. సాధారణ రోజులలో ట్రాఫిక్ ఎక్కువగానే ఉంటుంది. నేడు యోగ దినోత్సవ సందర్భంగా విశాఖలో పోలీసులు అమలు చేస్తున్న ట్రాఫిక్ ఆంక్షలు వలన ఈ పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యింది. విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సాయంత్రం అయితే రద్దీ మరింతగా ఉంటుంది. ఇంకా ఇతర జిల్లాల నుంచి వేర్వేరు ప్రాంతాల నుంచి ఉదయం సాయంత్రం వేళల్లో భారీగా నగరానికి వాహనాలు వస్తూ ఉండటం వల్ల కూడా ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. ప్రణాళిక బద్ధంగా వాహనదారులకు అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరైన జంక్షన్ లో రహదారులలో దారి మళ్లింపులు ట్రాఫిక్ కాంక్షను అమలు చేస్తే బాగుండేది. కానీ 5 లక్షల మంది జనాభా విశాఖ నగరానికి వస్తున్నారని చెబుతూ ఇష్టానుసారంగా ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయడం పట్ల పలువురు ధ్వజమెత్తుతున్నారు.

## యావత్ ప్రపంచం చూపు విశాఖ వైపు: మంత్రి డోలా

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

ఈ నెల 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా. డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. బుధవారం నాడు విశాఖ దసపల్లా హొటల్ లో మంత్రులు అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ తో కలసి మీడియా సమావేశంలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి మాట్లా డుతూ.... యోగా మన సాంప్రదాయానికి ప్రతిరూపం మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరి ఆరోగ్య జీవనశైలిలో భాగం. ప్రధాని నరేంద్ర మోదీ భావనలతో ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ఇప్పటివరకు 10 యోగా దినోత్సవాలు ఘనంగా నిర్వహించాం, 11వ యోగా దినోత్సవాన్ని విశాఖ నగరంలో జరపడం రాష్ట్రానికి గర్వకారణం. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ హాజరుకానుండగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా యోగాసనాల్లో పాల్గొననున్నారు. ప్రపంచవ్యాప్తంగా 175 దేశాల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. విశాఖ బీచ్‌లో కాళీ మాత ఆలయం నుంచి బీచ్ వరకు యోగా ప్రదర్శన ఉంటుంది. ఇక్కడ 3 లక్షల 26 వేల మందితో యోగా చేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే మొత్తం 5 లక్షల మంది పాల్గొననున్న యోగా కార్యక్రమం ద్వారా విశాఖ నగరంలో గిన్నిస్ బుక్ రికార్డు నెలకొల్పేలా ఏర్పాట్లు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మందిని ఈ యోగా ప్రదర్శనలో భాగం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ కార్యక్రమంలో 25 వేల మంది విద్యార్థులు 108 సూర్య నమస్కారాలు



చేస్తారు. వీటన్నింటికీ విశాఖ వేదికగా మారనుంది. ఇది రాష్ట్రానికి దక్కిన అపూర్వ గౌరవం, అందరూ దీనిలో భాగం కావాలి. 14 సంవత్సరాలు పైబడినవారంతా కార్యక్రమంలో పాల్గొనుండగా, దూరప్రాంతాల నుంచి వచ్చే వారికోసం రవాణా, భోజన వసతి, బస, మరుగుదొడ్ల ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశాం. ఇప్పటికే కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం. ఎవరికీ ఇబ్బంది కలగకుండా నిర్దిష్ట సమయానికి అంటే తెల్లవారుజామున 5 గంటలకే కార్యక్రమ ప్రాంగణాలకు చేరేలా చర్యలు తీసుకున్నాం. ఈ కార్యక్రమ విజయవంతానికి వాలంటీర్లు, సిబ్బంది కట్టుబడి ఉండాలి" అని తెలిపారు. మీడియా ఈ కార్యక్రమ విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి కోరారు. "యోగా అనేది జీవితంలో ఒక భాగంగా మారాలని, అందరు ప్రజలు దీన్ని ఆచరించాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ఆ సందేశాన్ని ప్రపంచానికి ఇవ్వాలనే ఉద్దేశంతోనే విశాఖ వేదికగా ఎంపిక చేశాం," అని మంత్రి బాలవీరాంజనేయస్వామి స్పష్టంచేశారు.




## కౌలు రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత

### – రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు వెంకన్న



**దేవరాపల్లి, జూన్ 18, మేజర్‌న్యూస్:** పల్నాడు జిల్లాలోని గిట్టుబాటు ధర కోసం రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకన్న అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం పల్నాడు జిల్లాలో పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఒకేసారి ముగ్గురు కౌలు రైతులు అప్పులు బాధ తాళలేక అత్మహత్య చేసుకోవడం విచారకరమన్నారు. ఇవి పూర్తిగా ప్రభుత్వ హత్యలేనని పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు పవన్ కల్యాణ్ కౌలు రైతులను ఉద్ధరిస్తున్నట్లు పోజులు కోట్టారని విమర్శించారు. తీరా నేడు అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా కౌలు రైతులను విస్మరించారని, దాని పర్యవసానమే నేడు కౌలు రైతులు అత్మహత్యలని తెలిపారు. వెంటనే కౌలు రైతులు అత్మహత్యలు అపాలని, చనిపోయిన కౌలు రైతులు కుటుంబాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నాదెండ్ల మండలంలోని రామాపురం కాలనీకి చెందిన నస్యం ఆదినారాయణ (45) తనకున్న ఒకటిన్నర ఎకరం సొంత భూమితోపాటు 70 ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారని, ఈ ఏడాది 70 ఎకరాల్లో పత్తి, మిర్చి, శనగ, పొగాకు పంటలు వేశారన్నారు . పెరిగిన సాగు ఖర్చులు, తగ్గిన దిగుబడులు, ధరల పతనం కావడంతో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. పంటల సాగు నిమిత్తం సుమారు రూ.50 లక్షల వరకు అప్పులు చేశారని అప్పులు తీర్చలేక తీవ్ర మనస్తాపంతో సోమవారం రాత్రి సమీపంలోని పొలాల్లో పురుగుమందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారని తెలిపారు. ప్రభుత్వ రైతులను ఆదుకోకపోవడం వల్లనే తరుచూ అత్మహత్యలు జరుగుతున్నాయని తెలిపారు. దీనికి ప్రభుత్వ పూర్తి బాధ్యత వహించి కౌలు రైతులను ఆదుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు.

## పంటలు మార్పిడి వలన అధిక దిగుబడులు



**రావికమతం, జూన్ 18, మేజర్‌న్యూస్:** పంటల మార్పిడి వలన అధిక దిగుబడులు సాధ్యమని కొన్నపూడి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త ఎన్. సత్తిబాబు తెలిపారు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా కొత్తకోటలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరి పంట తీసిన తర్వాత చిరుధాన్యాలు, పూల తోటలు సాగు చేయడం వలన అధిక దిగుబడులు సాధ్యమని తెలిపారు . ఈ ఖరీఫ్ సీజన్ లో నారుమడుల తయారీ, విత్తన శుద్ధి లపై మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ విమల బీర తదితరులు పాల్గొన్నారు.

## గెడ్డ పోరంబోకు భూమి కబ్జాకి గురైంది



**సబ్బవరం, జూన్ 18, మేజర్‌న్యూస్:** సబ్బవరం గ్రామం సర్వేనెంబర్ 255లో గెడ్డ వాగు పోరంబోకు భూమి రెవెన్యూ రికార్డులో నమోదయ్యి ఉన్నది. ఆ గెడ్డ 9 ఎకరాల 75 సెంట్లు కలిగి ఉన్నది. ఆ భూమిని భూకబ్జాదారులు గెడ్డ వాగును మొత్తం కప్పి వేశారు. గెడ్డ పోరంబోకు భూమి ప్రక్కన కొంత జిరాయితి భూమి కూడా కలిగి ఉన్నది. ఆ భూమిలో వసుంధర లేఅవుట్ వేసి ఉన్నారు. గెడ్డవాగు భూమిని కప్పి వేసి అవి కూడా లేఔట్ లో కలిపి వేశారు. గెడ్డవాగు భూమిని కూడా జిరాయితీ భూమి కింద రికార్డు మార్పించి కొంతమంది భూకబ్జాదారులు అమ్మి వేశారు. ఈ విషయం పైన స్పందన కార్యక్రమంలో దళిత చైతన్య సేవా సంఘం అధ్య క్షులు గొల్లపల్లి ప్రభాకర్ రావు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ జిల్లా సర్వే యర్ తో కొలిపించి మరల ప్రభుత్వం ఆ భూమిని తీసుకుంటుందని చెప్ప డం జరిగింది. మరల ఈరోజు తేదీ 18 -6-2025న దళిత చైతన్య సేవా సంఘం అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ రావు ఆర్డీవోతో ఈ విషయం పైన చెప్పడం జరిగింది. ఆర్డీవో స్పందించి ఈ భూమిపై సర్వే చేసి ఆ భూమిని మరల ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పడం జరిగింది. తొందరలోనే జిల్లా సర్వేయర్ ను పంపించి 9 ఎకరాల 75 సెంట్లు భూమిని సర్వే చేసి సర్వే రాళ్లు పాతిస్తామని అన్నారు. గెడ్డ వాగు పోరంబోకు భూమిని కబ్జా చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, జూన్ 18, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం నాడు గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో కోనసీమ జిల్లా కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు చేతుల మీదగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నియోజకవర్గంలోని మాకవరపాలెం మండలం తూటిపాల గ్రామానికి చెందిన కొల్లు వరుణ్ శ్రీ తేజ 1,02373/- రూపాయల నర్సీపట్నం మండలం గప్పాడ గ్రామానికి చెందిన వెంకీ నాయుడు 63,954/- నర్సీపట్నం మున్సిపాలిటీ పాత సంతబయలు కు చెందిన మామిడి పార్వతి 40,595/- రూపాయలు ఆర్థిక సాయం చెక్ లను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలకు సీఎం సహాయనిధి గొప్ప భరోసాగా నిలుస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి అనేక పేద కుటుంబాలకు ఆపద సమయంలో ఆశ్రయంగా మారిందన్నారు. గత పది నెలల్లో నియోజకవర్గం లోని 34 మందికి పైగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవంలో యువకులు పాల్గొనాలి

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపు



**నర్సీపట్నం, జూన్ 18, మేజర్‌న్యూస్:** ఈ నెల 21వ తేదీన విశాఖపట్నం భీమునిపట్నం బీచ్ రోడ్డులో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు అన్నారు. నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆయన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోనసీమ జిల్లా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, విశాఖపట్నంలో జరిగే యోగా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది పాల్గొననున్నారు. అదే సమయంలో దేశవ్యాప్తంగా రెండు కోట్ల మంది పాల్గొనబోతున్నారు. విశాఖపట్నంలో జరిగే ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనేవారికి జియో ట్యాగింగ్ ట్యాగ్, టీషర్ట్, యోగా మాట్ ఉచితంగా అందజేయబడతాయని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా నుండి 60 వేల మంది, నర్సీపట్నం నియోజకవర్గం నుండి 5 వేల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మన కార్యకర్తల నుంచి మండలానికి 100 మంది చొప్పున మొత్తం 400 మందిని పంపించనున్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ



గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, గవర్నర్ గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు, పలు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం చాలా ప్రతిష్టా సంవత్సర కాలంలో ఇన్ని అభివృద్ధి పనులు చేయగలిగామంటే, అది మోదీ కూటమి ప్రభుత్వ సహకారం వల్లేనని చెప్పారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రధానమంత్రి మోదీ గారి సహకారం రాష్ట్రానికి ఎంతో అవసరమని, పోలవరం ప్రాజెక్టు, రైల్వే జోన్‌లకు ఆయన ఎంతో సహాయపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలానికి రెండు బస్సులు చొప్పున ఏర్పాటు చేయబడతాయి. 20వ తేదీ మధ్యాహ్నానికి బస్సులు మండల కేంద్రాలకు చేరుకుంటాయి. ఒక్కో బస్సులో 50 మంది చొప్పున పాల్గొనాల్సి ఉంటుంది. 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు బస్సులు మండల కేంద్రాల నుండి బయల్దేరి, రాత్రికి అనకాపల్లిలో ఏర్పాటు చేసిన ఏకాంబిడేషన్ పాయింట్లకు చేరుకుంటాయి. అక్కడ రాత్రి విశ్రాంతి తీసుకోవాలి. 21వ తేదీ తెల్లవారుజామున 2:30 గంటలకు బస్సులు విశాఖపట్నం – భీమిలి బీచ్ రోడ్డులో జరుగు యోగా కార్యక్రమానికి బయలుదేరతాయి. కార్యక్రమం పూర్తయిన అనంతరం తిరిగి అనకాపల్లిలోని ఏకాంబిడేషన్ పాయింట్లకు చేరుకుని, అక్కడనుండి తిరిగి తమ గ్రామాలకు వెళతారు. ఈ సందర్భంగా బండారు సత్యానందరావు మాట్లాడుతూ, విశాఖలో జరగబోయే యోగా కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించబోతుందని చెప్పారు. ఇది మన రాష్ట్రానికి ప్రధానమంత్రి ఇచ్చిన గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. యోగా ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుని, ఇది మన ప్రాచీన వారసత్వ సంపదగా నిలిచిందని, 177 దేశాలు యోగా జరుపుకుంటుండటంతో భారతదేశ ఔన్నత్యం ప్రపంచానికి తెలుస్తోందని అన్నారు. కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, నాలుగు మండలాల పార్టీ ప్రెసిడెంట్ లు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఇన్చార్జులు నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన



**నెల్లిమర్ల, జూన్ 18, మేజర్ న్యూస్:** రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన సాగుతుందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వెల్లడించారు. నెల్లిమర్ల మండలం సీతారామునిపేటలో బుధవారం రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందించే వరి విత్తనాలు ఆమె పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల పంటలు విషపూరితంగా తయారవుతున్నాయని చెప్పారు. సేంద్రీయ ఎరువులతో పంటలు పండిస్తే అధిక దిగుబడులు రావడంతో పాటు, ఆ పంటలు తిన్న మనం ఆరోగ్యవంతంగా ఉంటామని చెప్పారు. రైతులు ఆధునిక యంత్రాలు, శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయాలని చెప్పారు. యువత వ్యవసాయం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పాడి ఆవులను పెంచితే పాలుతో పాటు ఎరువు లభిస్తోందన్నారు. తోటపల్లి కాలువ ద్వారా నియోజకవర్గానికి నీరొచ్చేవిధంగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. చీపురుపల్లిలో మైనింగ్ వల్ల కాలువ ద్వారా నీరు రావడానికి అడ్డంకి ఏర్పడిందని చెప్పారు. ఆ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు నిర్మాణం వేగవంతం చేయడానికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే నియోజకవర్గానికి సాగునీరుతో పాటు, తాగునీరందుతుందన్నారు. చిన్న సన్నకారు రైతులను వ్యవసాయాధికారులు ప్రోత్సహించాలని చెప్పారు. ఎప్పటికప్పుడు వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విత్తనాలతో పాటు, స్ప్రేయర్లు, యంత్ర పరికరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చీపురుపల్లి ఎడిఎ ఎన్ కోటేశ్వరరావు, విజయనగరం ఎడిఎ బి నాగభూషణం, ఎఓలు పి శ్రీలక్ష్మి, సంగీత, సర్పంచి రాంబార్కి రామారావు, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, అంబళ్ల అప్పలనాయుడు, యడ్ల గోవిందరావు, కరుమజ్జి గోవిందరావు, గంటా సతీష్, ఎఇఓ నాగరాజు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకం కింద 67 లక్షల మందికి చెల్లించాం: మంత్రి కొండపల్లి



**బొబ్బిలి, జూన్ 18: మేజర్ న్యూస్:** రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం దర్బారు హాలులో విలేకరుల సమావేశంలో మంత్రి కొండపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అందుకే రైతులకు సబ్సిడీ పై యంత్ర పరికరాలు ను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు ఈ సంవత్సరం అందిస్తున్నామని చెప్పారు. బొబ్బిలి ఏపీఐఐసి గ్రోత్ సెంటర్ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక స్థానికులకు ఉద్యోగ భద్రత కల్పించడం జరుగుతుందని చెప్పారు. తల్లికి వందనం పథకం కింద 67 లక్షల మంది విద్యార్థులకు ఈ సంవత్సరం డబ్బులు ఇవ్వటం జరిగిందని తెలిపారు. అర్హత ఉండి రానివారికి జులై 5 న ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. తల్లికి వందన పథకం పై వైసీపీ నాయకుల చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామని దీనిని కూటమి నాయకులు, కార్యకర్తలు తిప్పి కొట్టాలని చెప్పారు. బొబ్బిలి నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జూన్ 21, అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని మంత్రి కొండపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబినాయన, బుడా చైర్మన్ తెంటు లక్షుంనాయుడు పాల్గొన్నారు.




### సన్న చిన్న కారు రైతులను

# ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు





**బొబ్బిలి, జూన్ 18: మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సన్న చిన్న కారు రైతులను అందుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశమని రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం బొబ్బిలి మండల పరిషత్ ఆవరణలో రైతులకు సబ్సిడీ పై యంత్ర పరికరాలు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విజయనగరం జిల్లా వెనుకబడిన ప్రాంతం అని తెలిపారు. అలాగే గత ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 6 వేలు రూపాయల కు అదనంగా 7,500 రూపాయలు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. బొబ్బిలి పారిశ్రామిక వాడలో సరైన పరిశ్రమలు లేకపోవడం తో ఉద్యోగాలు లేకుండా పోయాయి అని తెలిపారు. ఇక్కడ సరైన పరిశ్రమలు స్థాపించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ధాన్యం పండించిన రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించడంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. గత ప్రభుత్వం 1600 కోట్లు బకాయిలు రైతులు కు చెల్లించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించిన విషయం గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ తల్లి కి వందనం పథకం అందించామని మంత్రి కొండపల్లి తెలిపారు. అలాగే సంకిలి చక్కెర కర్మాగారం ద్వారా చెరకు ను పంపించేందుకు యాజమాన్యం తో మాట్లాడడం జరిగిందని చెప్పారు. సచివాలయం వ్యవస్థ ద్వారా పనులు వేగవంతం జరుగుతుందని కితాబు ఇచ్చారు. నేడు మనం ప్రభుత్వం 20 వేలు రూపాయలు అన్నదాత సుఖీభవ కింద రైతులు కు మూడు దఫాలుగా రైతులు కు పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందని మంత్రి కొండపల్లి తెలిపారు. రైతులకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు సకాలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశం లో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ భవిష్యత్తు లో వ్యవసాయం చేసే రైతుకు మాత్రమే ఆడపిల్లని ఇచ్చి పెళ్లి చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే రైతులు వ్యవసాయం చేయడానికి కూలీలు దొరకడం లేదని దాంతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులు స్వంతం గా వ్యవసాయం చేయడానికి సబ్సిడీ పై యంత్ర పరికరాల ను అందజేస్తున్న విషయాన్ని తెలిపారు. బుడా చైర్మన్ తెంటు లక్షుంనాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయాన్ని దండగ చేస్తే, మరల కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగగా మార్చిందని వెల్లడించారు. అనంతరం విజయనగరం జిల్లాలో రైతులకు,867 వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మరియు బొబ్బిలి శాసనసభ్యులు బేబీనాయన, ఎంపిపి శంభంగి లక్ష్మి, జెడ్పీటీసీ సంకిలి శాంతి కుమారి, మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్,వ్యవసాయ శాఖ జేడీ వి టి. రామారావు, ఏడీ మజ్జి శ్యాం సుందర్, ఎంపిడిఓ పి. రవికుమార్ బిజెపి నియోజకవర్గ సమన్వయకర్త మరిసర్ల రామారావు,జనసేన నాయకులు గిరడ అప్పలస్వామి, బాబు పాలూరు, టిడిపి నాయకులు అల్లాడ భాస్కరరావు, వాసిరెడ్డి సత్యనారాయణ, గెంబలి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు,ప్రకృతి వ్యవసాయం అధికారులు, ప్రజాప్రతినిధులు,రైతులు మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం కదంతొక్కిన మహిళలు





**నెల్లిమర్ల, జూన్ 18, మేజర్ న్యూస్:** తాగునీటి కోసం నెల్లిమర్ల నగరపంచాయతీ మహిళలు బుధవారం కదంతొక్కారు. ఖాళీ బిందెలతో నగరపంచాయతీ కార్యాలయం వద్ద గల విజయనగరం-పాలకొండ రహదారిపై బైఠాయించారు. దీంతో వాహనాలు స్తంభించిపోయాయి. సుమారు అరగంట పాటు మహిళలు బైఠాయించడంతో ఇటు రామతీర్థం జంక్షన్ అటు మొయిద జంక్షన్ వరకూ వాహనాలు స్తంభించిపోయాయి. దీంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ఎఎస్ఐ మూర్తి జోక్యం చేసుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు. అనంతరం మహిళలు నగరపంచాయతీ మేనేజర్ జయరాంకి సమస్యను విన్నవించారు. పైప్ లైన్ పాడవ్వడం వల్ల నీరురావడం లేదని మేనేజర్ చెప్పారు. అనంతరం కార్యాలయంలోకి దూసుకెళ్లి బైఠాయించారు. నెలరోజులుగా 6,8,9,10 వార్డులకు వీధి కుళాయిలు రాక తాగునీటికి అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పన్నులు వసూలులో చూపిస్తున్న శ్రద్ధ తాగునీటి సమస్య పరిష్కారంలో చూపించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. కమిషనర్ వచ్చి సమాధానం చెప్పే వరకూ వెళ్లమని భీష్మించి కూర్చొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కలిశెట్టి కన్నంనాయుడు, వీరభద్రరావు పాల్గొన్నారు.

## గ్రామ సభల కోసం అధికారులతో ఎంపీడీవో సమీక్ష సమావేశం



**బాడంగి, జూన్ 18, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి ధర్తి ఆబ్ జనజాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా బాడంగి మండలంలోని పినపింకి, వాడద, ఆకులకట్ట, బొత్సవానివలస తదితర గ్రామ పంచాయతీల్లో ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు గ్రామ సభలను నిర్వహించనున్నట్లు వాటిని అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు బుధవారం ఆయన ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష సమావేశమును ఆయన కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనమండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంక్షేమ సహాయకులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం లో మాట్లాడుతూ గ్రామ సభల్లో ప్రజలకు అవసరమైన వివిధ ప్రభుత్వ పథకాల వివరాలను తెలియజేసేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ గ్రామ సభల్లో ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, పీఎంజేఏవై కార్డులు, కుల ధృవీకరణ పత్రాలు, స్థానికత సర్టిఫికెట్లు రైతులకు కేసీసీ కార్డులు, పీఎం కిసాన్, జనధన్ ఖాతాలు, గ్యాస్ కనెక్షన్లు, PMJJBY/PMSBY బీమా పథకాలు, విశ్వకర్మ, మాతృవందన పథకం వాటి వలన లాభాలు మరియు పిల్లల టీకా కార్యక్రమం వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు సమగ్ర అభివృద్ధికి గ్రామస్థాయిలో నిర్వహించే ఈ గ్రామ సభలు మౌలికంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించేందుకు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.




# జిల్లా గ్రంథాలయానికి ఆధునిక రూపం

## కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవతో ఏఏఐ నిధులు



**శ్రీకాకుళం, జూన్ 18, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయాన్ని ఆధునికంగా తీర్చిదిద్దేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI) తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) నిధులను అందించనుందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ప్రణాళికకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేసిన అభ్యర్థన మేరకు ఏఏఐ ముందుకు వచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే ఒక ప్రముఖ మోడల్ గ్రంథాలయంగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని జేసీ పేర్కొన్నారు. విద్యార్థులు, పాఠకులకు ఉపయోగపడే సౌకర్యాలతో ఇది స్టేట్ ఆఫ్ ఆర్ట్ గ్రంథాలయంగా అభివృద్ధి చేయబడుతుందని ఆయన వెల్లడించారు. ఈ నిధులను జిల్లా పాలనా యంత్రాంగమే వినియోగించనుందని, ఎలాంటి ప్రైవేటీకరణ అంశం ప్రస్తావనకే రాలేదని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రంథాలయం పూర్తి స్థాయిలో ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉంటుందని, ఇప్పటికే ప్రజా ఆస్తిగా ఉన్న ఈ గ్రంథాలయం భవిష్యత్తులో కూడా అలాగే కొనసాగుతుందన్నారు. గ్రంథాలయం ప్రైవేటీకరణ చేస్తారనే అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఖాన్ తేల్చి చెప్పారు. గ్రంథాలయ అభివృద్ధి పూర్తయిన తర్వాత విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఇది ఎంతో ఉపయోగపడే కేంద్రంగా మారుతుందని జేసీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మైనర్ బాలలను పనిలో పెట్టరాదు

### : సహాయ కార్మిక అధికారి జయశంకర్



**నరసన్నపేట, జూన్ 18, మేజర్‌న్యూస్:** మైనర్ బాలలను పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నరసన్నపేట సహాయ కార్మిక అధికారి జయశంకర్ అన్నారు. నరసన్నపేట పట్టణంలోని వివిధ దుకాణాలు మెకానిక్ షాపులు హొటల్స్ సంస్థల్లో కార్మిక అధికారి జయశంకర్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీ నిర్వహించారు. 18 సంవత్సరాలలోపు బాల కార్మికులును దుకాణాలలో, వాణిజ్య సముదాయాలలో పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణ యజమానులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఐసిడిఎస్ నుండి గీత, బీబీఏ నుండి మాధవి, చైల్డ్ లైన్ నుండి మౌనిక, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విద్యా బలోపేతమే

## కూటమి ప్రభుత్వ లక్ష్యం

### : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**పోలాకి, జూన్ 18, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ నందు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సర్వేపల్లి విద్యార్థి మిత్ర విద్య కిట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని, నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా విద్యార్థులకు ఆధునిక హంగులతో కూడిన అనేక రకాల సదుపాయాలు కల్పిస్తూ, నాణ్యమైన భోజనం, నాణ్యత కలిగిన యూనిఫామ్, షూస్, పుస్తకాలు అందించడం రాష్ట్ర విద్యా చరిత్రలో ముఖ్యమైన సంఘటన అని అన్నారు. విద్యార్థుల నిష్పత్తికి సరిపడా ఉపాధ్యాయుల నియమించి, మోడల్ స్కూల్ వ్యవస్థ ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. రాష్ట్రంలోనే ఈదలవలస మోడల్ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, అదే గుర్తింపుతో విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధనలో ఉపాధ్యాయుల కృషి గొప్పదని ఆయన దానికి అనుగుణంగా విధి నిర్వహణలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, కూటమి నాయకులు ప్రిన్సిపల్ పైడి ప్రవీణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**పలాస, జూన్ 18, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కాశీబుగ్గ బస్టాండ్ వద్ద గల అనట్న క్యాంటీన్ ను బుధవారం మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు మధ్యాహ్నం భోజన సమయంలో అకస్మాత్తుగా సందర్శించి,క్యాంటీన్ నిర్వహణ,పారిశుధ్యం,ఆహార నాణ్యతలను నిశితంగా పరిశీలించారు.బెనిఫిషియర్స్ తో క్యాంటీన్ లో ఆహార నాణ్యత,రుచులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అన్న క్యాంటీన్ కు ఆహారం కొరకు విచ్చేసిన పేద ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నాణ్యమైన ఆహారాన్ని,సేవా భావంతో అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని సిబ్బందిని ఆదేశించారు.స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష ఇక్కడ అన్న క్యాంటీన్ లో అందిస్తున్న ఆహార నాణ్యతను,లభ్యతను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారని అదే రకంగా లబ్ధిదారుల ఫోన్ నెంబర్లను, ఆహార టోకెన్లను కూడా ఆన్లైన్ చేస్తున్నామని తద్వారా ప్రభుత్వం కూడా క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి,లబ్ధిదారుల ఫీడ్ బ్యాక్ ను తీసుకుంటుందని కమీషనర్ రామారావు తెలిపారు.

## మహాసింగిలో లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం



**కొత్తూరు, జూన్ 18, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మహాసింగి గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం లో స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణంలో అధిక సంఖ్య లో దంపతులు పాల్గొని కళ్యాణం నిర్వహించారు.శ్రీకూర్మం కు చెందిన వరదచారి, ఆలయ పురోహితులు బాలకృష్ణ పాడి కళ్యాణం చేయించారు.కార్యక్రమం గోగుల ప్రసాద నాయుడు ఆధ్వర్యంలో రిటైర్డ్ టీచర్ శెట్టి భానోజీరావు పర్యవేక్షణ లో నిర్వహించారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు పరిసర ప్రాంతాల ప్రజలకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణం చూడడానికి కొత్తూరు పెద్దలు హాజరయ్యారు.

## స్పందించారు.. తొలగించారు..

### సూర్య వార్త కీ స్పందన



**నరసన్నపేట, జూన్ 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న అనధికార ప్రచార బోర్డులను గ్రామపంచాయతీ సిబ్బంది బుధవారం సాయంత్రం తొలగించారు. ఈ ప్రచార బోర్డుల వల్ల ప్రమాదాలకు గురవుతున్నామని ఫిర్యాదుల మేరకు మేజర్ పంచాయతీ ఈఓ పి. ద్రాక్షాయిణి ఆధ్వర్యంలోని పంచాయతీ సిబ్బంది తొలగింపు చర్యలు చేపట్టారు. వివిధ పత్రికల్లో సోషల్ మీడియాలో వచ్చిన కథనాల మేరకు స్పందించిన ఈవో ప్రచార బోర్డులను తొలగించే ఏర్పాటు చేయడం పట్ల పట్టణ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ అనధికార ప్రచార బోర్డులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## యోగ డే విజయవంతం చేయండి : ఎమ్మెల్యే



**నరసన్నపేట, జూన్ 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఆర్ అండ్ బి బంగ్లా లో శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ నెల 21వ తేదీన విశాఖపట్నంలో నిర్వహిస్తున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులు ఎమ్మెల్యే ఆదేశించారు. నియోజకవర్గ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమం విజయవంతనికి సహకరించాలని, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేటట్లు కార్యాచరణ చేయాలని ఎమ్మెల్యే సూచించారు .ఈకార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి పార్టీ జోనల్- 1 కోఆర్డినేటర్ పెళ్ళాకూరి శ్రీనివాస్ రెడ్డి , నియోజకవర్గ సమన్వయ కర్త బగ్గు అర్చన క్లస్టర్ ఇంచార్జు పాల్గొన్నారు.

## గంభీరం ప్రాథమిక పాఠశాలకు ఎన్ఆర్ఐ దంపతుల ల్యాప్టాప్ విరాళం



**ఆనందపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం గంభీరం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఎన్ఆర్ఐ దంపతులు దుర్గ మల్లికార్జునరావు, సావిత్రి ల్యాప్టాప్ విరాళంగా అందజేశారు. విద్యార్థుల బోధనలో సాంకేతికత వినియోగం పెరగాలన్న సంకల్పంతో వారు ఈ సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ, “ఈ ల్యాప్టాప్ విద్యార్థులకు ఆధునిక పాఠన పద్ధతులను అందించడంలో ఎంతో ఉపయోగపడుతుంది. అలాగే విద్యార్థుల సమాచారం ఆన్‌లైన్‌లో నిర్వహించడంలోనూ ఇది ఎంతో సాయపడుతుంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లలిత, శివగంగ, వరలక్ష్మి, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు రోజులుగా త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### పట్టించుకోని వాటర్ వర్క్స్ అధికారులు, కానరాని కాంట్రాక్టర్



**గాజువాక, జూన్ 17, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాజువాక జోన్ 66వ వార్డు పరిధిలో త్రాగునీరు రాక గత నాలుగు రోజులుగా వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. త్రాగునీరు రాని సంగతి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక 1 ఎం జి డి నుంచి పైప్ లైన్ ద్వారా 66వ వార్డు కి త్రాగునీరు సరఫరా జరుగుతుంది. అయితే 67వ వార్డు పరిధిలోని సంతోషిమాత ఆలయం వద్ద గల 250 ఎమ్మెస్ డెలివరీ పైపు డామేజ్ అయింది. ఈ పైపు ద్వారా 66 వార్డుకి త్రాగునీరు సరఫరా జరుగుతుంది. గత నాలుగు రోజులుగా 66వ వార్డు ప్రజలు ఎంత మొత్తుకున్నా పట్టించుకునే నాథుడే లేడు. గాజువాక లోని వాటర్ వర్క్స్ కు సంబంధించి లీక్స్, మెయింటెనెన్స్ పనులను రేడియేషన్ యాక్సెస్ అనే కాంట్రాక్టర్ ఏడాదికి 1.20 కోట్లకు చేజిక్కించుకున్నారు. అయితే సదరు కాంట్రాక్టర్ గత పది నెలల నుంచి లీకులు అరికట్టడంలో విఫలమయ్యాడు. తాగునీటి అధికారులు ఫోన్లు చేసిన కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడం విశేషం. పనులు చేయని కాంట్రాక్టర్ ను నిషేధిత జాబితాలో పెట్టకుండా అధికారులు తాత్సారం చేయడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులకు సదరు కాంట్రాక్టర్ ముడుపులు అందించాడని అందుకే వాటర్ వర్క్స్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గాజువాక పరిధిలోని 1 ఎం జి డి, కె బి ఆర్, 16 విలీన గ్రామాల పంచాయతీలకు సంబంధించి అగనంపూడి త్రాగునీటి విభాగాలలో ఎటువంటి లీక్స్ వచ్చినా యుద్ధ ప్రాతిపదికన కాంట్రాక్టర్ పనులు చేయవలసి ఉంది. అయితే కాంట్రాక్టర్ త్రాగునీటి విభాగానికి కూడా అందుబాటులో ఉండరని తెలుస్తోంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి వలన గాజువాక ప్రజలకు త్రాగునీరు దొరకడం దుర్లభంగా మారింది. జీవీఎంసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గాజువాక లోని త్రాగునీటి విభాగంలో ప్రక్షాళన చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న చిన్న శ్రీను



**భీమునిపట్నం, జూన్ 18, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం, గొల్లలపాలెం 3వ వార్డు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్,జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను). 3 వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో చిన్న శ్రీను మాట్లాడుతూ ఇంతవరకు క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో, ఎలాంటి అవమానాలు ఎదుర్కొన్నారో నాకు తెలుసు మీ పరిస్థితి నేను అర్థం చేసుకోగలను. అప్పుడు ఇక్కడ ఉండే నాయకులవలె కాకుండా నేను కూడా మీలానే క్షేత్ర స్థాయి నుండి కష్టపడి ఈ స్థాయికి వచ్చాను, అందువలన మీ పరిస్థితులు నేను అర్థం చేసుకోగలను. అందుకనే ఇకపై ఏ ఒక్క కార్యకర్తకు కూడా ఇబ్బందులు, అవమానాలు కలగకుండా చూసుకొనే పూర్తి బాధ్యత నేను తీసుకుంటా,మీ కష్టసుఖాల్లో తోడుంట, ఎల్లవేళల అందుబాటులో ఉంటా నా నెంబర్ ప్రతిఒక్క కార్యకర్త తీసుకోండి ఏ క్షణంలో అయినా అందరికి అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎంపీపీ వాసు రాజు, శిల్లా కరుణాకర్ రెడ్డి,కదిరిఎల్లాజీ, వాసుపల్లి కొండబాబు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, కొండ్రు రామసూరప్పుడు, గుండాసు మధు నాయుడు, అనపర్తి సూర్యప్రకాశరావు , ఆర్.ప్రభాకర్ నాయుడు, ముక్కి కృష్ణ, చెల్లూరి గౌరీ నాయుడు, బాకీ రమణారెడ్డి, బోని సంజీవరావు, బోర నాగరాజు, బోని శ్రీను, ఎ. బాలకృష్ణ,వాడ మొదల జగ్గారావు, కుంకు పూడి ఎర్రి బాబు, గేదెల సత్యనారాయణ, బర్రి రాజు, అస్లాం ఖాన్, భాష, పాసి వినోద్, సి.హెచ్. పద్మరాజు, అల్లిపిల్లి అశోక్, వాసుపల్లి జగదీష్, ఎన్.ప్రసాద్, ఎస్.రమేష్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో నగరవాసులందరూ పాల్గొనాలి

### : ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



**అక్కయ్యపాలెం, జూన్ 18, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో ఈ నెల 21న జరగనున్న యోగాంధ్ర కార్యక్రమం సన్నాహాలను పరిశీలించేందుకు విశాఖ ఉత్తరం నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కార్యాలయానికి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారు, పత్తిపాటి పుల్లారావు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, నజీర్ గారు, ఉషా కిరణ్, సురేష్ బాబు, జోనల్ కమిషనర్లు రాము, శివ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్యక్రమం ఏర్పాట్లపై సమగ్ర చర్చ జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సంబంధించిన సమన్వయం చేశారు. ప్రధాన వేదికగా ఆర్.కె. బీచ్‌లో 5 లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తదితర ప్రముఖులు హాజరవుతారని , 326 కంపార్ట్‌మెంట్లు, 2,000 సీసీటీవీ కెమెరాలు, ఎల్ఈడీ స్క్రీన్లు, యోగా మ్యాట్లతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. గిన్నిస్ రికార్డు సాధన లక్ష్యంగా, ‘యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్’ థీమ్‌తో ఈ కార్యక్రమం జరగనుంది. విశాఖపట్నం నగరవాసులందరూ ఈ కార్యక్రమంలో భాగమై, దానిని ఘన విజయం చేయాలని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు పిలుపునిచ్చారు.

## యోగాంధ్రపై అవగాహన ర్యాలీ




**ఆరిలోవ, జూన్ 18, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,11 వ వార్డు 18 వ సచివాలయం పరిధి అన్నా నగర్, తోట గరువు కాలనీ, తోట గరువు, ఏరియాలో యోగాంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో 11వ వార్డు తెలుగుదేశం పార్టీ వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు ,వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, కార్యదర్శి పేపర్ నాయుడు , జనసేన వార్డు అధ్యక్షులు సారి పిల్లి రాము , టిడిపి సీనియర్ నాయకులు ఎం.కృష్ణంరాజు, మూది అప్పారావు , 18 వ సచివాలయం సిబ్బంది అడ్మిన్ జోష్ణ , వాసంతి , పవన్ , ఆర్ పి లు మన్యాల లక్ష్మి , కిలానిరమణమ్మ, పొదుపు సంఘాలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులుకు యూనిఫామ్స్, బుక్స్ పంపిణీ

### – టీడీపీ ఇంచార్జ్ బుడుమూరి గోవింద్



**ఆరిలోవ, జూన్ 18, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,9 వ వార్డు పెదగదిలి లో ఉన్న ఎంపీపీ ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న పిల్లలకు బుధవారం యూనిఫామ్స్, స్కూల్ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బాగ్స్, బెల్ట్ లు 9 వ ఇంచార్జి బుడుమూరి గోవింద్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నిరుపేదల పక్షపాత పార్టీ గా ఎప్పుడు పేదల పక్షానే ఉంటుందని. అందుకే విద్య, వైద్యం పై ఎక్కువ శ్రద్ధ చూపిస్తుందని. అందుకే గవర్నమెంట్ స్కూల్ లలో చదువుతున్న పిల్లలకు ప్రభుత్వం అన్ని సాకర్యలు అందిస్తున్నదని ఇలాంటి మంచి కార్యక్రమం నకు శ్రీకారం చుట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో స్కూల్ హెడ్ మాస్టర్ రవికాంత్ , టీచర్స్, తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, 9 వ వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమురి భూలక్ష్మి, 49 వ బూత్ ఇంచార్జి ఒమ్మి రాజు, రాయి అప్పాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలలో అగ్నిప్రమాదం



**మధురవాడ, జూన్ 18, మేజర్‌న్యూస్:** మధురవాడ హుడా రోడ్ శ్రీ విశ్వ ఎడ్యుకేషనల్ అకాడమీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా పై అంతస్తులు మంటలు వ్యాపించాయి. సంఘటన సమయంలో పొగ వలన కళాశాల విద్యార్థులను ఈ భవన క్యాంపస్ విద్యార్థులనువేరొక క్యాంపస్ కి తరలించారు. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చాయి ఈ సంఘటనపై కాలేజీ యాజమాన్యం వివరణ ఇస్తూ ఎలాంటి ప్రాణనష్టంగాని ఆస్తి నష్టం గానీ జరగలేదని తెలియజేశారు. ఈ కళాశాలకు ఫైర్ సేఫ్టీ సిస్టం లేకపోవడం వల్లనే అగ్ని ప్రమాదం జరిగిందని స్థానికులు అంటున్నారు.

## ఎల్ఐసీ భవనంలో తాత్కాలిక రైల్వే జీఎం ఆఫీస్

- విశాఖలో పలు రైల్వే భవనాల పరిశీలన
- డీఆర్ఎం కార్యాలయంలో జీఎం పేషీ
- పట్టాలెక్కిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ పనులు



**విశాఖపట్నం, జూన్ 18, మేజర్‌న్యూస్ :** విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు పట్టాలెక్కాయి. రైల్వే జీఎం సందీప్ మాథూర్ ఇటీవల బాధ్యతలు చేపట్టిన తర్వాత తిరుపతి ఏడు కొండల స్వామి వారి దర్శనం చేసుకున్న వెంటనే అటు బెజవాడ...ఇటు వాల్తేరు...గుంతకల్లు రైల్వే డివిజన్ల అధికారులతో సమీక్షలు నిర్వహించారు. ఎక్కడెక్కడ ఏయే సమస్యలున్నాయో ఆయా డీఆర్ఎం ల ద్వారా తెలుసుకుని వాటిని చక్కదిద్దే యత్నం చేస్తున్నారు. డివిజన్ల సంగతి అటుంచితే విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ నిర్మాణ పనులపై జీఎం దృష్టి పెట్టారు. ప్రస్తుతానికి అయితే వాల్తేరు రైల్వే డీఆర్ఎం కార్యాలయంలోనే జీఎం పేషీని తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. పూర్తి స్థాయిలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసేంత వరకూ అక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహించనున్నారు. జీఎం కార్యాలయ నిర్మాణానికి, ఇతర పనులకు వచ్చే అడ్డంకులను త్వరితగతిన క్లియర్ చేసేసి ముందడుగు వేశారు. విశాఖలో సమస్యాత్మక పరిస్థితులను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ నెల 21వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ విశాఖలో ఉంటుండడంతో రైల్వేకి సంబంధించి అడ్డంకులన్నింటినీ వారి దృష్టికి తీసుకెళ్లి మరింత వేగంగా రైల్వే జోన్ పనులు పట్టాలెక్కించనున్నట్టు తెలిసింది. మరో పక్క తాత్కాలిక రైల్వే జీఎం కార్యాలయానికి అనుగుణంగా ఉన్న భవనాలను విశాఖలో పరిశీలించారు. ఈస్టుపాయింట్ కాలనీలోని రైల్వే అతిథి గృహంను తాత్కాలికంగా జీఎం కార్యాలయంగా ఉంచాలని స్థానిక అధికారులు సూచించినప్పటికీ అందుకు జీఎం సున్నితంగా తిరస్కరించారు. ఎల్ఐసీ భవనంలోని మెట్రో రైల్ ప్రాజెక్టు ఆఫీసు సమీపంలోనే జీఎం కార్యాలయం పెడితే బాగుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. తాత్కాలికంగా ఇక్కడే జీఎం కార్యాలయాన్ని ఏర్పాటు చేసే యోచనలో అధికారులున్నారు. ముడసర్లోవలో నిర్మాణమవుతున్న జీఎం కార్యాలయ భవనానికి సంబంధించి బీఆర్‌టీఎస్ రోడ్డుతో అనుసంధానంపై స్థానిక అధికారులతో సమన్వయం చేసుకోవాలని ప్రణాళికలు రచిస్తున్నారు. దాదాపు 52 ఎకరాల విస్తీర్ణంలో అత్యంత సుందరంగా జీఎం కార్యాలయ నిర్మాణం జరుగుతోంది. అందుకు తగ్గట్టుగా రహదారుల అనుసంధానం ఆ ప్రాంతంలో లేకపోవడంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి.

## రహదారి రద్దీ సమర్థంగా నిర్వహించేందుకు 182 సిబ్బందికి అస్ట్రామ్ యాప్‌పై శిక్షణ



**విశాఖపట్నం, జూన్ 18, మేజర్ న్యూస్:** ఎత్తున వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా యోగాంధ్ర ఈవెంట్ సందర్భంలో రహదారి రద్దీ సమర్థంగా నిర్వహించేందుకు ఈ 182 మంది పోలీస్ సిబ్బందికి నేడు ఈ యాప్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. స్మార్ట్ సిటీ పరిష్కారాల్లో ప్రఖ్యాత గ్లోబల్ సంస్థ ఆర్గాడిస్ ఐ.బి.ఐ గ్రూప్ స్థానిక పోలీసు శాఖ , మున్సిపల్ అధికారులతో కలిసి ఈ శిక్షణ నిర్వహించింది. ఈ యాప్ రియల్ టైమ్ ట్రాఫిక్ నిఘా, పార్కింగ్ స్థలాల లైవ్ అప్డేట్స్, సంఘటనల నివేదికలు, ప్రజలకు అధికారిక సూచనలు అందించే అత్యాధునిక ప్లాట్‌ఫారంగా రూపొందించబడింది. ఈ యాప్‌ను 2025 జూన్ 8న హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత లాంచ్ చేశారు. శిక్షణలో భాగంగా, పోలీసులు యాప్‌లోని ముఖ్యమైన ఫీచర్లను ప్రాక్టికల్ డెమోలు, సిమ్యులేషన్ ద్వారా నేర్చుకున్నారు. అస్ట్రామ్ , జీపీఎస్ డేటా, సిసిటివి ఫీడ్స్ , ఏఐ విశ్లేషణల ద్వారా ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలను గుర్తించి, ట్రాఫిక్ రీ-రూటింగ్, సిగ్నల్ మేనేజ్‌మెంట్‌ను సమర్థవంతంగా అమలు చేయటానికి సహాయపడుతుంది. యోగాంధ్ర ఈవెంట్ సమయంలో పార్కింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు, ఈ యాప్ లైవ్ పార్కింగ్ సమాచారం అందిస్తుంది. అలాగే, ప్రజలు యాప్ ద్వారా ట్రాఫిక్ అప్డేట్స్, పార్కింగ్ సమాచారం తెలుసుకోవచ్చు. ఈ శిక్షణతో, పోలీసులు ఈ యాప్ ను వాడటానికి సిద్ధంగా ఉండగా, నగర ట్రాఫిక్ నిర్వహణ మరింత సాంకేతికంగా, సమర్థవంతంగా మారనుంది. ప్రజలుకూడా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ప్రయాణాన్ని సమర్థవంతంగా ప్లాన్ చేసుకోవాలని పోలీసులు కోరుతున్నారు.

## అండర్-19 వాలీబాల్ జట్టులో ఎంపికైన మాస్టర్ మౌర్యను అభినందించిన పోర్టు ఛైర్మన్ అంగముత్తు



**విశాఖపట్నం, జూన్ 18, మేజర్ న్యూస్:** భారతదేశం తరఫున అండర్-19 వాలీబాల్ జట్టులో ఎంపికైన మాస్టర్ మౌర్య నందమూడిని విశాఖపట్నం పోర్టు అథారిటీ ఛైర్మన్ డా. ఎం. అంగముత్తు, అభినందనలు తెలిపారు. 2025 జూన్ 10 నుంచి 16వ తేదీ వరకు ఉజ్బెకిస్తాన్‌లో జరిగిన సీఏవీఏ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ కోసం ఎంపిక కావడం విశాఖ వాసులు గర్వించదగిన విషయం అని ఆయన ప్రశంసించారు. మౌర్య సాధించిన ఈ విజయాన్ని ప్రశంసించిన చైర్ పర్సన్, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విశాఖపట్నం పోర్టు కార్యదర్శి టి . వేణు గోపాల్ మౌర్యకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మౌర్య తండ్రి విశాఖపట్నం పోర్ట్ లో ఉద్యోగిగా ఉన్నారు. భారత జట్టులో ఎంపిక కావడం ద్వారా మౌర్య విశాఖ నగరానికి గౌరవం తీసుకొచ్చాడు. మౌర్య నందమూడికి భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేకూరాలని, అంతర్జాతీయ వేదికపై భారతదేశం తరఫున ప్రతినిధ్యం వహించే అద్భుతమైన అవకాశాన్ని పొందిన మౌర్య భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విశాఖపట్నం పోర్టు అథారిటీ యాజమాన్యం హార్దిక శుభాకాంక్షలు తెలియజేసింది.

## యోగాంధ్ర కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన హోం మంత్రి అనిత



**విశాఖపట్నం, జూన్ 18, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల ఏర్పాట్లలో భాగంగా ఏయూలోని యోగాంధ్ర కమాండ్ కంట్రోల్ సెంటర్ ను హోం మంత్రి అనిత పరిశీలించారు. యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా ట్రాఫిక్ ఏర్పాట్లను పరిశీలించారు. భారీఎత్తున ప్రజలు తరలిరానున్నందున ట్రాఫిక్ పరంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నగరంలో సీసీ టీవీలు, నిఘా కోసం డ్రోన్లు ఉపయోగించాలని ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపు వంటి అంశాలపై దృష్టి సారించి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను హెూం మంత్రి ఆదేశించారు.

## లోతేరుకు ఆర్టీసీ బస్సు సేవలు



**అరకులోయ, జూన్ 18,మేజర్ న్యూస్:** మారుమూల గిరిజన గ్రామం లోతేరుకు ఆర్టీసీ బస్సు సేవలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. నూతనంగా ఆర్టీసీ బస్సు సర్వీసును ఏపీఎస్‌ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర ప్రభుత్వ అధికారులు,గిరిజన ప్రజా ప్రతినిధులు,ప్రయాణీకుల సమక్షంలో ప్రారంభించారు. అరకులోయ మండల కేంద్రం నుంచి చినలబుడు,హట్టగుడ, బట్టివలస,గన్నెల,తడక గిరిజన గ్రామాల మీదుగా లోతేరు వరకు ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు సేవలు అందించనుంది. ఈ మార్గంలో ఆర్టీసీ బస్సును ప్రవేశపెట్టడంతో పెదలబుడు,చినలబుడు, మాదల,బొండాం,లోతేరు పంచాయతీలకు చెందిన వందలాది గ్రామాల గిరిజనులకు ప్రయాణ సౌకర్యం కలుగుతుంది. ఈ సందర్భంగా ఏపీఎస్‌ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర మాట్లాడుతూ విజయనగరం జోన్ పరిధిలో రహదారి సౌకర్యం ఉన్న ప్రతి మారుమూల గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నదే తమ పార్టీ అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు. ఆర్టీసీకి గణనీయంగా ఆదాయం వచ్చే రహదారులను గుర్తించి, అవసరమైతే వాటిని మెరుగుపరిచి బస్సు సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు. తమ ఆర్టీసీ బస్సు సేవలను ప్రతి ఒక్క ప్రయాణికుడు సద్వినియోగపరుచుకోవాలని ఎస్.దొన్నుదొర కోరారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్ ఉమామహేశ్వర రావు,పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు,మాదల పంచాయతీ సర్పంచ్ వంతల. శ్రీనివాస్,తెలుగుదేశం పార్టీ నాయకులు మహాదేవ్,పాడి చందు,కిల్లో.కుమార్,త్రినాధ్, విజయనిర్మల,కిల్లో.నాగరాజు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కాన్వాయ్ పార్కింగ్ ఏర్పాట్లు పరిశీలన



**విశాఖపట్నం, జూన్ 18, మేజర్ న్యూస్:** ఈనెల 21 విశాఖలో జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరవుతున్న నేపథ్యంలో విశాఖ కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పార్కింగ్ ఏర్పాట్లు పరిశీలించి కలెక్టర్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి.

## యోగాను విజయవంతం చేయాలి



**విశాఖపట్నం, జూన్ 18, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21 న విశాఖలో జరగనున్న యోగాంధ్ర ఏర్పాట్లపై భీమిలి పార్టీ కార్యాలయంలో అధికారులు, నాయకులతో బుధవారం సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో నమ్మకంతో ఈ జాతీయ స్థాయి వేడుకకు విశాఖను వేదికగా ఎంపిక చేశారని, ఆయన అంచనాను అందుకునేలా.. చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్రను విజయవంతం చేయాలని అధికారులకు, కూటమి నాయకులు, కార్యకర్తలకు వక్తలు దిశా నిర్దేశం చేశారు. మున్సిపల్ మంత్రి పి.నారాయణ, ఎంపీ ఎం.శ్రీభరత్, పరిశీలకులు జీవీ ఆంజనేయులు, కొమ్మారెడ్డి శ్రీధర్, బీద రవిచంద్ర, దామచర్ల సత్య, జనసేన నుంచి పంచకర్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి



**చింతపల్లి జూన్ 18 మేజర్ న్యూస్ :** పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించ బడుచున్న ధాత్రి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్స్ అభియాన్ పీఎం జన్ధన్ గ్రామసభ లను సద్వి నియోగం చేసుకోవాలని లోతుగెడ్డ సర్పంచ్ చింతర్ల సునీల్ అన్నారు. స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు సూచనల మేరకు మండలం లోని పలు పంచాయతీలకు చెందిన వివిధ గ్రామాలలో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ఇందులో భాగంగా చౌడుపల్లి పంచాయ తీ కేంద్రంలోనూ, కిటుముల పంచాయతీ పకాబు, లోతు గెడ్డ పంచాయతీ చెరుకుం పాకల, కొమ్మంగి పంచాయతీ కేంద్రంలోనూ, ఐ ఈ సి., శిబిరాలు నిర్వహించారు. ఆయా పంచాయతీ లకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతి గ్రామ సభలో ఆధార్, రేషన్, మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగింద న్నారు. ఈ గ్రామ సభలలో కుల ధ్రువీకరణ పత్రాలు, జన్ దన్ ఖాతాలు, పీఎం కిసాన్ వంటి వాటిపై కౌంటర్లు ఏర్పా టు చేసి లబ్ధిదారులకు ఆయా సేవలు అందించారు. అందించ డం జరిగిందన్నారు. ఈ కార్య క్రమాలలో ఆయా పంచాయ తీల సర్పంచ్ లు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో పాటు అంగ న్వాడీలు ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో ఆ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే హామీతో దీక్ష విరమించిన ఆప్కాస్ ఉద్యోగులు



**పార్వతీపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొందినప్పటికీ కేవలం 13 వేల జీతంతో జీవితాలు గడుపుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేకపోతున్నామంటూ గత 9 రోజులుగా రోజులుగా దీక్షకు దిగిన పార్వతీపురం మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులు (ఆప్కాస్) ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర హామీతో దీక్ష విరమించారు. ఎమ్మెల్యే విజయ్ చంద్రను కలిసి తమ గోడు వినిపించడంతో స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో వారు దీక్ష విరమించారు. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆప్కాస్ కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర తమ పట్ల చూపిన చొరవ అభిమానానికి కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అందరి ఆరోగ్యమే యోగాంధ్ర లక్ష్యం



**గరుగుబిల్లి, జూన్ 18, మేజర్‌న్యూస్:** అందరి ఆరోగ్యమే యోగాం ధ్ర లక్ష్యమని పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్ రాజారావు అన్నారు.మండల పరిధి లోని తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి మరియు శ్రీకోదండరామస్వామి ప్రాంగణంలో ఋషి యోగా కేంద్రం వద్ద పాలకొండ మరియు వీరఘట్టం వారి సహకారంతో బుధవారం నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవములలో భాగము గా యోగా కార్యక్రమమును ఘనం గా నిర్వహించారు.యోగాంధ్ర కార్యక్ర మంలో భాగంగాజిల్లా దేవాదాయ శాఖ అధికారి రాజారావుతో పాటు, దేవస్థానం కార్యనిర్వాహన అధికారి వి వి సూర్యనారాయణ,తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు,తదితరులు యోగా చేశారు.అనంతరం జరిగిన సమా వేశంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి రాజారావు మాట్లాడుతూ నిత్య జీవితంలో యోగా భాగం కావాలని పేర్కొన్నారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా దేవదాయ శాఖ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమా ల నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.దేవస్థానం కార్య నిర్వ హణ అధికారి వి.వి సూర్యనారా యణ మాట్లాడుతూ ప్రస్తుత జీవ నంలో బిపి, షుగర్, వంటి వ్యాధుల తో బాధపడుతున్నారని అటువంటి వారికి మానసిక ప్రశాంతతను చేకూ ర్చడమే కాకుండా వాటిని యోగా నియంత్రిస్తుందని తెలిపారు.తోట పల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ డొల్లు పారి నాయుడు మాట్లాడుతూ యోగా దినచర్యలో ఒక భాగము కావాలని తెలిపారు.అదేవిధంగా యోగా కార్య క్రమంకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం ఇవ్వాలని పిలుపునిచ్చారు. మన దైనందిన జీవనశైలిలో యోగ భాగ మైనప్పుడే శారీరకంగా మానసికంగా ఆనందకరమైన జీవితం సాధ్యమవు తుందన్నారు.ఈకార్యక్రమంలో దేవ స్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయు డు,పెడారపు పోలిరాజు, తదితరు లు పాల్గొన్నారు.

# వ్యవసాయ పరికరాలు ఇతర రైతులకు ఉపయోగపడాలి

### అధిక ఆదాయం వచ్చే పంటలపై దృష్టి సారించాలి

### వ్యవసాయ యంత్ర పరికరాల రాయితీ చెక్కు పంపిణీలో జిల్లా కలెక్టర్ స్పష్టీకరణ



**పార్వతీపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** జిల్లాలోని 2024-25 సం.లో ప్రభుత్వ రాయితీతో పొందిన వ్యవసాయ యంత్ర పరికరాలు రైతుల అవసరాలు పోనూ ఇతర రైతులకు ఉపయోగపడేలా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల సరఫరా రాయితీ నిధుల పంపిణీ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో రూ.514.09 లక్షల విలువ గల పరికరాలను 50 శాతం రాయితీతో రూ.227.72 లక్షలకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. వీటిని ఇతర రైతులు లబ్ధిపొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎరువుల వినియోగం తగ్గించి, ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని రైతులకు సూచించారు. రబీలో వరికి బదులుగా అధిక ఆదాయం తెచ్చిపెట్టే లాభసాటి పంటలైన మొక్కజొన్న, కందులు, చిరుధాన్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మంచి వ్యవసాయ విధానాలు, శ్రీవరి సాగు, చిరుధాన్యాలు, కంది, ప్రకృతి వ్యవసాయంపై ఉత్తమ రైతులతో అవగాహన కల్పించాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం 920 మంది చిన్న, సన్నకారు, గిరిజన రైతులకు కింద రూ.2 కోట్ల 27 లక్షల 72 వేల రాయితీ నిధుల చెక్కును, కందులు, ఎంటియు 1426 సన్నరకం వరి విత్తనాల మినీ కిట్లను కలెక్టర్ రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్ మాట్లాడుతూ కర్షక్ పోర్టల్ ద్వారా లబ్దిదారులను పారదర్శకంగా గుర్తించి వ్యవసాయ పరికరాలను అందజేయడం జరిగిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యవసాయ పరికరాలను రైతు సేవా కేంద్రాల దగ్గరే రైతులకు అందించినట్లు తెలిపారు. పరికరాలను ఆగ్రో సంస్థ సరఫరా చేసిందని, మరమ్మతులు, సాంకేతిక సమస్యలు తలెత్తితే వాటిని తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆగ్రో సంస్థ జిల్లా మేనేజరును కోరారు. రాయితీ నిధులను రైతుల ఖాతాల్లో ఆన్ లైన్ ద్వారా జమచేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏపీ ఆగ్రో సంస్థ జిల్లా మేనేజర్ శంకర్ బాబు మాట్లాడుతూ 2024-25 సం.కు గాను రూ. 227 లక్షల రాయితీని ఇవ్వడం జరిగిందని, 2025-26లో కూడా వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీ ఇవ్వనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, గ్రామ వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రకృతి వ్యవసాయం అమలు అమోఘం

**గరుగుబిల్లి, జూన్ 18, మేజర్‌న్యూస్:** మండలంలోని గిజబ, దత్తివలస గ్రామాలలో ఒడిస్సా రాష్ట్రం రాయగడకు చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రధాన కోఆర్డినేటర్ దినేష్ కొర్నేత్ బాలకృష్ణ ఆధ్వర్యంలో 15 మంది రైతులు క్షేత్ర సందర్శన చేయడంతో పాటు, ప్రకృతి వ్యవ సాయ పద్ధతులతో పంటలు పండి స్తున్న రైతులుతో మాట్లాడారు.ఈ సందర్భంగా క్షేత్రాలలో కార్యక్రమాలు వారి యొక్క అనుభవాలు,ఆచరిం చే పద్ధతులు, ఆదాయ-వ్యయాలు, దిగుబడులు మొదలగునవి చర్చించి ఆనందం వ్యక్తం చేశారు.ముందుగా నవధాన్యాలు వలన లాభాలు గురించి తెలుసుకున్నారు.ఈమేరకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో వ్యవసాయం చేస్తున్న రైతు గంట మహాలక్ష్మి తన అనుభవాలను వివరిస్తూ గత ఐదు సంవత్సరాల నుంచి నవధాన్యాలు క్రమేపి పెంచు కుంటూ పోతూ ఈ సంవత్సరం 30 రకాలు విత్తనాలు మిశ్రమం, ఒక ఎకరానికి 25 నుంచి 30 కేజీలు వేయడం జరిగిందని తెలిపారు. భూమిని సారవంతం చేయడానికి మరియు ఏ విధమైన రసాయనక ఎరువులు అవసరం లేకుండా, పెట్టుబడుల అవసరం లేకుండా ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలు సమృద్ధిగా లభించిన వలన దిగుబడులు ఆశాజనకంగా వస్తున్నాయన్నారు. ఈ పద్ధతులను చూసి మిగతా రైతులు నవధాన్యాలు వేయడం జరుగుతుందన్నారు. ఇచ్చట ఆచరించే పద్ధతులు, కషాయాలు- ద్రావణాలు తయారీ విధానం , అంతర పంటలు, మిశ్రమ పంటలు విధానం ఒరిస్సా రాష్ట్రంలోని, రాయగడ పరిసర ప్రాంతాల్లోని రైతులతో చేపించడానికి మాకు చక్కని అవకాశంగా భావిస్తున్నామ న్నారు.రీజనల్ టెక్నికల్ అధికారి జి హేమసుందర్ మాట్లాడుతూ ఋతు పవనాలు ముందుగా రావడం వలన రైతులు ముందస్తుగా నవధాన్యాలు సిద్ధం చేసుకుని అదును ప్రకారం వారి యొక్క క్షేత్రంలో వేసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనం కలుగు తుందన్నారు.పంట దిగుబడులకు ప్రకృతి వ్యవసాయంలో ఏకైక మార్గం నవధాన్యాలు ఒక ఎకరాకు 25 నుంచి 30 కేజీలు వేయడం ఉత్తమ మైన



మార్గమని దీనివలన భూమిలో సేంద్రీయ కర్బన శాతం పెరగడంతో పాటు రైతు మిత్రులైన వాన పాము లు వృద్ధి చెందడం జరుగుతుందని రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి విధానం పాటించడం వలన క్రమేపి దిగుబడులు పెరుగుతూ, పురుగులు తెగుళ్లు తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ట్రానస్ లేటర్ బాలకృష్ణ నార్త్ కోస్ట్ రీజనల్ పీఈ తరుణ్ ఆదిత్య , ఎన్ఎఫ్ఏలు గొల్లు అన్నపూర్ణ, యస్.దేవిప్రసాద్ , శ్రీనివాసు, మండల్ ఇన్చార్జి వెలమల పోలి నాయుడు, రైతులు గంట మహా లక్ష్మి, జెంజేటి పరమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ విచారణలో కుమ్ములాటలు.!





### విచారణ వాయిదా వేసి వెళ్లిపోయిన ఎంపీడీఓ

### తదుపరి చర్యల కోసం పై అధికారులకు నివేదిక.!

### ఇంకో సారి విచారణ ఉంటుందని వెల్లడి.!

**మెరకముడిదాం జూన్ 18 మేజర్ న్యూస్:** కొన్ని నెలలు గా నలుగుతున్న బైరిపురం ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణను ఎట్టకేలకు ఉపాధి హామీ అధికారులు బుధవారం ఉదయం 11 గంటలకు పంచాయితీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ విచారణ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు, ఉపాధి హామీ ఎపిఓ కామేశ్వరరావు, ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ అల్లెన. నరేంద్ర కుమార్, ఎ.ఓ సుధాకర్ పట్నాయక్ పాల్గొన్నారు. అయితే ప్రారంభం లోనే ఈ విచారణ రసా బసాగా మారింది. కుమ్ములాటలు, తోపులాటలతో పంచాయతీ కార్యాలయము ఆవరణ అంతా మార్మోగిపోయింది. దీంతో అర్ధాంతరంగా విచారణ వాయిదా పడింది. సహృద్భావ వాతావరణంలో జరగవలసిన ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ గందరగోళంగా మారి వేతన దారులు అధికారులను అడ్డుకునే వరకూ వచ్చింది. దీంతో విచారణ అధికారిగా ఉన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు ఉపాధి హామీ పథకం ప్రోగ్రామింగ్ అధికారి అయిన గొర్లె. భాస్కరరావు సహనం కోల్పోయి విచారణను అర్ధాంతరంగా వాయిదా వేసి వెళ్ళిపోయేందుకు ప్రయత్నించగా, విచారణకు పెద్ద ఎత్తున హాజరైన వేతన దారులు ఎంపిడిఓ వెళ్లిపోయే సమయంలో కారును అడ్డగించి, అనుకూల, వ్యతిరేక వర్గాలు వారు పెద్ద ఎత్తున కేకలు వేసారు. ఎంపిడిఓ సహనం కోల్పోయి కారును అక్కడే వదిలేసి నడక ప్రయాణం పట్టారు. ఎంపీడీఓ అడ్డగింతను గమనించిన మిగిలిన ఉద్యోగులు దొడ్డి మార్గం గుండా బయటకు వెళ్లిపోయిన సంఘటనలు చోటుచే సుకున్నాయి.

### విచారణ మరలా ఉంటుంది: ఎంపీడీఓ

### ఇలాంటి సంఘటనలు దురదృష్టకరం

బైరిపురం పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ పై వచ్చిన ఫిర్యాదు పై విచారణ నిమిత్తం బుధవారం మండల ఉపాధి హామీ అధికారులు వెళ్ళగా, వేతన దారులు సమన్వయం పాటించక పోవడంతో అక్కడ పరిస్థితులు అనుకూలించకపోవడంతో గందరగోళం మధ్య విచారణ వేయవలసి వచ్చిందని ఎంపీడీఓ మరియు ఉపాధి హామీ పి ఓ అయిన గొర్లె. భాస్కరరావు తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. బైరిపురం లో బుధవారం చోటు చేసుకున్న సంఘటనలను పై అధికారులకు నివేదిస్తామన్నారు. "మేజర్ న్యూస్ విలేకరి" మరల విచారణ ఉంటుందా అని ఎంపీడీఒ ను అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, అధికారుల ఆదేశాలతో మళ్ళీ విచారణ చేపడతామని ఎంపీడీఓ గొర్లె. భాస్కరరావు ముభావంగా సమాధానం ఇచ్చారు. ఈ విచారణలో భాగంగా ఇరు పార్టీలు తరఫున అగ్ర నాయకులుఅయిన మాజీ సర్పంచులు కె. ధనుంజయ, పప్పల. కృష్ణ మూర్తి, మండల వైస్ ప్రెసిడెంట్ కందుల.మల్లి, పప్పల.కృష్ణ మిల్లీ కిష్ణ హాజరవ్వగా, 200 మంది వరకు వేతనదారులు హాజరైనట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర రావు తో పాటు ఏపీఓ కామేశ్వరరావు, ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ అల్లెన. నరేంద్ర కుమార్, మండల పరిషత్ ఏవో సుధాకర్ పట్నాయక్ ఫీల్డ్ అసిస్టెంట్ ఉమెన్ పోలీస్ తోట.ధన లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ బూడి. శ్రీనివాసరావు తో పాటు మండల టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు కిట్లు పంపిణీ చేసిన మంత్రి



**లక్కవరపుకోట, జూన్ 18, మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండలం జమ్మాదేవిపేట గ్రామ కేంద్రం గా నడప బడుతున్న కొత్త వలస వ మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఎస్ .కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారితో కలిసి బుధవారం సందర్శించారు. అనంతరం పాఠశాలలో గల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్ ను విద్యార్థి నీలకు మంత్రి పంపిణీ చేసారు పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద 15,000/- ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు గురుకుల పాఠశాలలో ప్రారంభానికి నాంది పలికింది అన్న ఎన్టీ రామారావు అని కూటమి ప్రభుత్వం కూడా బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు కృషి చేస్తుంది ప్రైవేటు పాఠశాల విద్యార్థులు దీటుగా బాగా చదువుకోవాలని విద్యార్థులు సూచించారు ఈ సందర్భంగా మంత్రి . పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతూ మానవాళికి అత్యంత గొప్ప ఆస్తి పర్యావరణం అని భావి తరాలకి మనమందించాల్సిన వారసత్వ సంపద పర్యావరణంమాత్రమే అని మనకు ప్రకృతిపై హక్కు ఎంతుందో పరిరక్షించుకోవాల్సిన భాధ్యతా అంతే ఉందని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కొత్తవలస మార్కెట్ కమిటీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మాజి జెడ్పిటిసి కరేడ్ల ఈశ్వరరావు, చింతలపాలెం సర్పంచ్ మాకెన నవీన్ పాత్రుడు మరియు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విశాఖ బ్యాంకు ద్వారా లబ్ధిదారునికి భీమా చెక్కు అందించిన అధికారులు



**బొబ్బిలి, జూన్ 18, మేజర్ న్యూస్:** మండలం లోని మెట్టవలస గ్రామం నికి చెందిన మీసాల గోపాలం భార్య ఇటీవల ప్రమాదం శాత్తు మృతి చెందడం జరిగింది. ఆమె ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు బొబ్బిలి బ్రాంచ్ లో భీమా పథకం లో సభ్యత్వం పొందినందున వారి కుటుంబానికి భీమా రూపంలో 12 లక్షలు భరోసా బ్యాంకు నుండి చెక్కు రూపంలో బుధవారం బ్యాంకు సిబ్బంది అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం రీజినల్ మేనేజర్ రామకృష్ణ రాజు, బ్రాంచ్ మేనేజర్ జి. అప్పలనాయుడు, ఎస్బిఐ జనరల్ ప్రతినిధులు మహేష్, సురేష్, మెట్టవలస గ్రామ సర్పంచ్ పి.మాధవరావు, వైస్ ఎంపీపీ శంకర్రావు మరియు బ్యాంకు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## స్టేట్ బ్యాంకు మేనేజరుకు బదిలీ



**రామభద్రపురం, జూన్ 18, మేజర్ న్యూస్:** స్థానిక స్టేట్ బ్యాంకు మేనేజరు బెల గాం హరీంద్ర కు జిల్లా కేంద్రం విజయ నగరంకు బదిలీ అయ్యింది. ఈయన సు మారు ఏడాది ఈ బ్రాంచ్ లో విధులు నిర్వహించారు. ఖాతా దారులతో మమేకం అయ్యి తనదైన శైలిలో విశిష్ట సేవలు అందించారు. సమయపాలన పాటిస్తూ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ అన్ని పథకాల అమలుకు కృషి చేశారు. బదిలీ సందర్భంగా సిబ్బంది హరీంద్రకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. నూతన బ్రాంచ్ మేనేజర్ గా బొబ్బిలి ఆర్బీవో నుంచి బీ.నాగరాజు విధుల్లో చేరనున్నారు. ఈ కార్యక్రమంలో క్యాష్ ఇన్చార్జి హరికృష్ణ,సిబ్బంది లక్ష్మం నాయుడు,ధర్మారావు,శ్రావణి,అరుణకుమారి, సిఎస్ పి పి.వీ సత్యారావు పాల్గొన్నారు.

## తీరిన జాతీయ రహదారి వంతెన సమస్య



**పూసపాటి రేగ, జూన్ 18, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పూసపాటిరేగ జాతీయ రహదారి వంతెన అండర్ పాస్ పనులు పూర్తి కావడంతో వాహనదారులు, స్థానికులు హర్షత్రేఖాలను వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఏళ్లగా ఈ సమస్య పట్టిపీడిస్తుండడంతో 'సూర్య'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఇందుకుగాను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తో పాటు జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ స్పందించి జాతీయ రహదారి వంతెన కిందన ఉన్న రహదారికి పూర్తిస్థాయిలో పక్క తారు రోడ్డును వేసి మోక్షం కల్పించినట్లు అయింది. జాతీయ రహదారుల విస్తరణ కార్యక్రమంలో భాగంగా పూసపాటి రేగ జాతీయ రహదారి కూడలి మార్గంలో వంతెన కింద భాగంలో సాంకేతిక కారణాలను ఎరగా చూపి నిలిపివేశారు. క్రషర్ బొగ్గు వేసి వంతెన రహదారి నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో వంతెన కింద మార్గంలో వెళ్లే వాహనాల రాకపోకల వలన దుమ్ము దూళి అధికంగా ఉండడంతో వాహనదారులు నానా అవస్థలు పడేవారు. రహదారి సమీపంలో విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులతో పాటు వ్యాపారస్తులు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల ఉద్యోగులు కూడలి మార్గోలో వేచి చూడాలంటేనే దుమ్ముదులతో సతమతమై పలు వ్యాధులు కూడా గురయ్యేవారు. ఎమ్మెల్యే లోకం నాగమధుడు కూడా ఈ సమస్యను తెల్లారా చూసి సమస్య జటిలంగా ఉందని హైవే అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తానంటూ మండల సర్వసభ్య సమావేశాల్లో కూడా పలుమార్లు ప్రస్తావించి సమస్త పరిష్కారానికి మార్గం చూపడంతో స్థానికులు హర్షాత్రేఖాలను వ్యక్తం చేస్తున్నారు.

## సీజనల్ వ్యాధులుపై అవగాహన ఉండాలి




**కొత్తవలస జూన్ 18 మేజర్ న్యూస్:** మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ ఎన్విఎస్ లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థినిలకి సీజనల్ వ్యాధులు విద్యార్థులు విద్యార్థులకు వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, టైఫయిడ్, చికెన్ గునియా, పచ్చ కామెర్లు, డైయేరియా, వంటి వ్యాధులు, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు పై హెల్త్ అసిస్టెంట్ ఎల్. సత్యారావు ఆరోగ్య విద్య అందించారు. వాతావరణం లో మార్పులు వలన జ్వరాలు, జలుబు, దగ్గు, గొంతి నొప్పి, విరోచనాలు వాంతులు అవ్వొచ్చని, అందరూ కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని, తెలిపారు. హాస్టల్ విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో అవసరం అని తెలిపారు. జంక్ ఫుడ్స్ తినరాదని, ఒక్క రోజు జ్వరం వచ్చినా, ఒక్క విరోచనం అయినా వెంటనే తెలియ జేయాలని తెలిపారు. చర్మ వ్యాధులు గజ్జి, దురద, తామర వంటివి రాకుండా ఉండాలంటే తడి బట్టలు వేసుకోరాదని, ఎవ్వరి సబ్బు, తువ్వాలు వారివి వాడుకోవాలని తెలిపారు. కంటి సమస్యలు ఉంటే తెలియజేయాలనీ తెలిపారు. ఏజెన్సీ ఏరియా ఆరుకు, పాడేరు, దేవరపల్లి, సాలూరు, మక్కువ పార్వతీపురం నుండి వచ్చిన విద్యార్థిని లకు మలేరియా ఆర్. డి. టి. కిట్స్ ద్వారా సామూహిక రక్త నమూనాలు సేకరణ 45 మందికి చేసి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం వైస్ ప్రిన్సిపాల్ మాధవి, హెల్త్ సూపర్ వైజర్ ఈశ్వరరావు,హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏ. ఎమ్. భవాని, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్ వరలక్ష్మి లు పాల్గొన్నారు

# వెలుగు కార్యాలయంలో అవినీతికి అడ్డులేదా







- **ఉన్నతాధికారులు పట్టించుకోరా**
- **గ్రామాల్లో వినోఏలు అవినీతిలో మునిగితేలుతున్నారు.**
- **మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల మూకుమ్మడి ద్వజం**

**రామభద్రపురం, జూన్ 18 మేజర్ న్యూస్:** మండల వెలుగు కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతున్న పట్టించుకునేవారే కరువయ్యారని మండల సభ్యులు మూకుమ్మడిగా ద్వజమెత్తారు. మండల సర్వసభ్య సమావేశం బుధవారం మండల అధ్యక్షులు చొక్కావు లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడివలస ఎంపిటీసీ, తెలుగుదేశం జిల్లా నాయక డు మడక తిరుపతిరావు మాట్లాడుతూ గ్రామాల్లో వివోఎలు డ్వాక్రా మహిళలను దోచుకుంటున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపించారు. ముఖ్యంగా స్త్రీనిధి రుణాల్లో సభ్యుల న ఎంచి అదనంగా వసూళ్లు చేస్తున్నారని, రెండుమూడు వాయిదాలు అదనంగా తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అంతే కాకుండా సభ్యులు చెల్లిస్తున్న అమౌంట్కు రశీదులు కూడా ఇవ్వడం లేదని, దీనివల్ల డ్వాక్రా సభ్యులు ఎంతగానో నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దందా కొన్నేళ్ల నుంచి సాగుతున్నా జిల్లా అధికారులు స్పందించక పోవడం దారుణమని మిర్తివలస సర్పంచ్ మజ్జి రాంబాబు అన్నారు. చాలా గ్రామాల్లో వివోఏలు బ్యాంకు లింకేజీ రుణాలు కూడా సభ్యుల నుంచి అదనంగా డబ్బులు వసూళు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా మండలంలో ఈ వివోఏల పనితీరు బాగోలేదని వీరిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని సభ్యులు డిమాండ్ చేశారు. అంతే కాకుండా వెలుగులో పనిచేస్తున్న సీసీలు, వివోఏలు ప్రజాప్రతినిదులకు ఏ మాత్రం గౌరవం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని శిష్టు సీతారాంపురం సర్పంచ్ ప్రతినిది కర్రోతు వెంకన్న ఆరోపించారు. మండల సమావేశానికి ఏపీఎం గానీ, సీసీలు గానీ రాకపోవడం తీవ్రంగా పరిగణించాల్సి వస్తోందని అన్నారు. అలాగే గత ఏడాది డిసెంబర్ నెలలో వేసిన గ్రావెల్ రోడ్డుకు ఇప్పటివరకు బిల్లులు చెల్లించకపోవడం ఎంతవరకు సమంజసమని రొంపల్లి ఎంపిటిసి సభ్యులు భవిరెడ్డి శంకరరావు ప్రశ్నించారు. ఆరు నెలలు కావస్తున్నా ఆ పనికి ఎంబుక్ రికార్డు చేయకపోవడంతో ఇంజ నీరింగ్ అధికారుల పనితీరుకు నిదర్శనమన్నారు. వ్యక్తిగత కక్షతోనే మండల ఇంజనీరింగ్ అధికారి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, మండలంలో జరుగుతున్న అవకతవకలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్లో ఫిర్యాదు చేశానని తెలిపారు. అంతేకాకుండా వెండర్లతో కుమ్మక్కై నిధులు స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా అధికారులు స్పందించి ఇంజనీరింగ్ అధికారులు చేస్తున్న అవినీతిపై జిల్లా అధికారులు విచారణ జరిపించాలన్నారు. అలాగే రెవెన్యూశాఖలో 5 సెంట్ల భూమి లేనివారికి కూడా ఎక్కువ భూమి ఉన్నట్టు రికార్డులు చూపిస్తున్నాయ ఎని, దీనివలన చాలా మంది ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నారని మామిడివలస ఎంపీటీసీ సభయులు మడక తిరుపతిరావు సభ దృష్టికి తెచ్చారు. దీనివలన తల్లికి వందనం, రైతు భరోసారాక ఎంతో మంది నష్టపోతున్నారని, దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించాలని కోరారు. అలాగే ఈ ఏడాది పెద్దగెడ్డ ప్రాజెక్టు ద్వారా రూ.18 లక్షలతో 7 పనులు మంజూరయ్యాయ ఎని, త్వరలో ఈ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే మండలంలో కొన్ని పంచాయతీల్లో 46 పనులకు గానూ రూ.6 కోట్ల 33 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపామని ఇరిగేషన్ ఏఈ హరిబాబు తెలిపారు. హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ మాట్లాడుతూ ఈ ఏడాది కొత్త ఇళ్లు మంజూరుకు ఇప్పటి వరకు 1360 మంది దరఖాస్తు చేసుకున్నారని, త్వరలోనే కూటమి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. ఈ నెలాఖరులోగా ఇంకా ఎవరైనా ఇళ్లు కావాల్సిన వారు తమ పేర్లను ఆయా సచివాలయాల ద్వారా నమోదు చేసుకోవాలని చెల్లించకపోవడం ఎంత వరకు సమంజసమని రొంపల్లి ఎంపిటీసీ సభ్యులు భవిరెడ్డి శంకరరావు ప్రశ్నించారు. ఆరు నెలలు కావస్తున్నా ఆ పనికి ఎంబుక్ రికార్డు చేయకపోవడంతో ఇంజ నీరింగ్ అధికారుల పనితీరుకు నిదర్శనమన్నారు. వ్యక్తిగత కక్షతోనే మండల ఇంజనీరింగ్ అధికారి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, మండలంలో జరుగుతున్న అవకతవకలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్లో ఫిర్యాదు చేశానని తెలిపారు. అంతేకాకుండా వెండర్లతో కుమ్మక్కై నిధులు స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా అధికారులు స్పందించి ఇంజనీరింగ్ అధికారులు చేస్తున్న అవినీతిపై జిల్లా అధికారులు విచారణ జరిపించాలన్నారు. అలాగే రెవెన్యూశాఖలో 5 సెంట్ల భూమి లేనివారికి కూడా ఎక్కువ భూమి ఉన్నట్లు రికార్డులు చూపిస్తున్నాయ ఎని, దీనివలన చాలా మంది ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నారని మామిడివలస ఎంపీటీసీ సభయులు మడక తిరుపతిరావు సభ దృష్టికి తెచ్చారు. దీనివలన తల్లికి వందనం, రైతు భరోసారాక ఎంతో మంది నష్టపోతున్నారని, దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించాలని కోరారు. అలాగే ఈ ఏడాది పెద్దగెడ్డ ప్రాజెక్టు ద్వారా రూ.18 లక్షలతో 7 పనులు మంజూరయ్యాయ ఎని, త్వరలో ఈ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే మండలంలో కొన్ని పంచాయతీల్లో 46 పనులకు గానూ రూ.6 కోట్ల 33 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపామని ఇరిగేషన్ ఏఈ హరిబాబు తెలిపారు. హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ మాట్లాడుతూ ఈ ఏడాది కొత్త ఇళ్లు మంజూరుకు ఇప్పటివరకు 1360 మంది దరఖాస్తు చేసుకున్నారని, త్వరలోనే కూటమి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. ఈ నెలాఖరులోగా ఇంకా ఎవరైనా ఇళ్లు కావాల్సిన వారు తమ పేర్లను ఆయా సచివాలయాల ద్వారా నమోదు చేసుకోవాలని చెల్లించకపోవడం ఎంత వరకు సమంజసమని రొంపల్లి ఎంపిటీసీ సభ్యులు భవిరెడ్డి శంకరరావు ప్రశ్నించారు. ఆరు నెలలు కావస్తున్నా ఆ పనికి ఎంబుక్

రికార్డు చేయకపోవడంతో ఇంజ నీరింగ్ అధికారుల పనితీరుకు నిదర్శనమన్నారు. వ్యక్తిగత కక్షతోనే మండల ఇంజనీరింగ్ అధికారి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, మండలంలో జరుగుతున్న అవకతవకలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్లో ఫిర్యాదు చేశానని తెలిపారు. అంతేకాకుండా వెండర్లతో కుమ్మక్కై నిధులు స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా అధికారులు స్పందించి ఇంజనీరింగ్ అధికారులు చేస్తున్న అవినీతిపై జిల్లా అధికారులు విచారణ జరిపించాలన్నారు. అలాగే రెవెన్యూశాఖలో 5 సెంట్ల భూమి లేనివారికి కూడా ఎక్కువ భూమి ఉన్నట్లు రికార్డులు చూపిస్తున్నాయ ఎని, దీనివలన చాలా మంది ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నారని మామిడివలస ఎంపీటీసీ సభయులు మడక తిరుపతిరావు సభ దృష్టికి తెచ్చారు. దీనివలన తల్లికి వందనం, రైతు భరోసారాక ఎంతో మంది నష్టపోతున్నారని, దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించాలని కోరారు. అలాగే ఈ ఏడాది పెద్దగెడ్డ ప్రాజెక్టు ద్వారా రూ.18 లక్షలతో 7 పనులు మంజూరయ్యాయ ఎని, త్వరలో ఈ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే మండలంలో కొన్ని పంచాయతీల్లో 46 పనులకు గానూ రూ.6 కోట్ల 33 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపామని ఇరిగేషన్ ఏఈ హరిబాబు తెలిపారు. హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ మాట్లాడుతూ ఈ ఏడాది కొత్త ఇళ్లు మంజూరుకు ఇప్పటివరకు 1360 మంది దరఖాస్తు చేసుకున్నారని, త్వరలోనే కూటమి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. ఈ నెలాఖరులోగా ఇంకా ఎవరైనా ఇళ్లు కావాల్సిన వారు తమ తెరను ఆయా సచివాలయాల ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. రామభద్రపురం నుంచి బొబ్బిలి వెళ్లే రహదారి పూర్తిగా గోతులు, గుంతలమయం అయిందని దీనివలన ఎంతోమంది ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్ జే ఈని సభ్యులు కోరారు. మామిడివలసలో మూడు విధుల్లో తాగునీరు అందడంలేదని సర్పంచ్ అప్పలనాయుడు తెలిపారు. రొంపల్లిలో విద్యుత్ వైర్లు నేలకొరిగి పోయి మూగజీవాలు చనిపోతున్నా ట్రాన్స్కో అధికారులు స్పందించకపోవడందారుణమని ఎంపీటీసీ సభ్యులు భవిరెడ్డి శంకరరావు సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై అధికారులను ఎ న్నిసార్లు ప్రశ్నించినా ఫలితం లేకపోతోందని అన్నారు. గ్రామానికి చాలా ఏళ్లుగా లైన్మెన్ లేకపోవడంతో విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో 50 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఎస్సీ, బీసీ, ఇతర క లాలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని వార్డెన్ వెంకటరావు తెలిపారు. పాతరేగ గ్రామంలో ఉపాధి పనులు లేవని సర్పంచ్ ప్రతినిది గొట్టావు పైడిపునాయుడు సభ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం, హెచ్ఎటీ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## అనధికారిక మద్యం దుకాణాలపై దాడులు

### తొమ్మిది మద్యం సీసాల పట్టివేత



**పూసపాటిరేగ, జూన్ 18, మేజర్ న్యూస్:** భోగాపురం ఎక్సైజ్ శాఖ పరిధిలో సీఐ రవికుమార్ సిబ్బందితో కలిసి మెరుపు దాడులను బుధవారం నిర్వహించారు. దాడుల్లో పూసపాటిరేగ మండలం చోడమగ్రహారంలో ఓ వ్యక్తి అనధికారిక మద్యం దుకాణాన్ని నిర్వహిస్తున్నారు అంటూ సమాచారం అందడంతో ఆ దుకాణంపై దాడులను నిర్వహించి తొమ్మిది మద్యం సీసాలు 150 %ఎశ్రీ% పరిమాణం గల మద్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. అనధికారిక మద్యం దుకాణాన్ని నిర్వహిస్తున్న వ్యక్తిని కూడా అరెస్టు చేసి కోర్టు రిమాండ్కు తరలిస్తున్నట్లు సీఐ రవికుమార్ తెలిపారు. మద్యం లైసెన్స్ దుకాణాలు మినహా గ్రామాల్లో అనధికారిక గొలుసు దుకాణాలను నిర్వహించి నా, బహిరంగ ప్రదేశాల్లో మద్యాన్ని సేవించిన కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఎవరైనా అనధికారిక మద్యం దుకాణాలను నిర్వహిస్తున్నట్లు తమ శాఖకు సమాచారాన్ని అందిస్తే అటువంటి గొలుసు దుకాణాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని గొలుసు దుకాణాలను నిర్వహించిన వారిపై సమాచారాన్ని అందించి ఎక్సైజ్ శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా సిఐ రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు

## మత్తు పదార్థాలు , మాదక ద్రవ్యాలు వద్దు



**బొబ్బిలి, జూన్ 18: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణంలో గల ప్రభుత్వ ఐటీఐ కాలేజీ నందు బుధవారం మత్తు పదార్థాలు మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని ఎక్సైజ్ సిఐ పి. చిన్నం నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువత బానిస అయితే జరిగే నష్టాలు మరియు దాని వలన దేశానికి జరిగే నష్టం గురించి వివరించడం జరిగింది. మత్తు పదార్థాలు మరియు మాధక ద్రవ్యాలతో యువత పట్టు బ డితే చట్టపరమైనటువంటి శిక్షలు గురించి కూడా వారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. చిన్నమనాయుడు, సబ్ ఇన్స్పెక్టర్ బి. రాముడు, ఐటీఐ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు యుగంధర్, రాజు, రాములప్పడు , శివకాంత్, త్రినాథ్ మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే అభివృద్ధి పనులు పరిశీలించిన అధికారులు



**చీపురుపల్లి జూన్ 18 మేజర్ న్యూస్:** స్థానిక రైల్వే స్టేషన్ లో గత కొన్ని నెలలుగా జరుగుతున్న అభివృద్ధి పనులను విశాఖ రైల్వే అధికారుల బృందం బుధవారం పరిశీలించారు. స్టేషన్లో ప్రయాణికుల సౌకర్యం కల్పించేందుకు జరుగుతున్న అభివృద్ధి పనులు పర్యవేక్షించారు. పనులు త్వరిత గతిని పూర్తి చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. పనులు పరిశీలించిన అధికారుల బృందంలో సీనియర్ డీసీఎం కె పవన్ కుమార్, విజయ్ సైనీ, డి ఈ ఈ అశోక్ కుమార్, ఏ ఈ ఎన్ గౌరీ నాయుడు, స్థానిక రైల్వే స్టేషన్ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## త్వరలో టిడ్కో లబ్ధిదారులకు ఫ్లాట్లు కేటాయింపు: ఎమ్మెల్యే మాధవి



**నెల్లిమర్ల, జూన్ 18, మేజర్ న్యూస్:** నగర పంచాయతీ పరిధిలోని టిడ్కో కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించి త్వరలో లబ్ధిదారులకు ఫ్లాట్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చెప్పారు. కాలనీలో నూతనంగా నిర్మించిన 11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పట్టణం నుంచి కాలనీ వరకూ ప్రస్తుతం ఉన్న మట్టిరోడ్డును బీటీ రహదారిగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే కాలనీలో సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా, వీధిలైట్లు తదితర సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ తారక్ నాథ్, జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, గంటా సత్యనారాయణ, అప్పికొండ రవికుమార్, రవ్వా నాని, గదల అచ్చిన్నాయుడు, పలిశెట్టి దొరబాబు, విద్యుత్ శాఖ ఎస్ ఈ లక్ష్మణరావు, ఈఈ త్రినాథరావు, ఏఈ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజాం నియోజకవర్గ టీడీపీ మండల కమిటీల పరిశీలకుడిగా కొల్లి అప్పలనాయుడు నియామకం



**బాడంగి, జూన్ 18, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన తాజా ఉత్తర్వుల మేరకు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు గారిని రాజాం నియోజకవర్గానికి చెందిన టీడీపీ మండల కమిటీల పరిశీలకుడిగా నియమించారని అప్పలనాయుడు బుధవారం ఓ సందర్భంలో విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా కొల్లి అప్పలనాయుడు మాట్లాడుతూ, "ఈ గొప్ప బాధ్యతను నాకు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్టీ అభివృద్ధి కోసం పూర్తి సమయాన్ని కేటాయించి, అధికారం సాధించేందుకు నా వంతు కృషిని చేస్తాను" అని తెలిపారు. రాజాం నియోజకవర్గం లో టీడీపీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, బూత్ స్థాయి నుంచి పార్టీ వ్యవస్థను మరింత సుదృఢం చేయడం లక్ష్యంగా ఈ బాధ్యతలు బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని ఆయన అన్నారు

## నేడు జిల్లా లో 28 యంత్ర పరికరాలు పంపిణీకి సిద్ధం: రామారావు



**బొబ్బిలి జూన్ 18: మేజర్ న్యూస్:** జిల్లాలో రైతులకు సబ్సిడీ పై యంత్ర పరికరాలు పంపిణీ చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ జిల్లా జేడీ వి.టి. రామారావు తెలిపారు.ఈ మేరకు బొబ్బిలి లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 18 మంది రైతులు యంత్ర పరికరాలు కోసం 5 లక్షలు రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. వీరిలో 12 మందికి బ్యాంకు లు యంత్ర పరికరాలు పంపిణీ కి అంగీకారం తెలిపినట్టు చెప్పారు. అనంతరం బొబ్బిలి ఆరు యంత్రాలు మంజూరు అవ్వగా వీటిలో మూడు మాత్రమే బొబ్బిలి నియోజకవర్గానికి మంజూరు అయ్యాయి అని తెలిపారు.రైతులకు కావలసిన విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ శాఖ జెడి వీ టి రామారావు తెలియజేశారు..రైతులకు పంపిణీ చేయడానికి 50 వేల క్వింటాళ్ల విత్తనాలు సిద్ధం చేసినట్లు తెలిపారు.ఇప్పటికే 40 వేల క్వింటాళ్లు రైతు సేవ కేంద్రాలకు పంపించినట్లు తెలిపారు.వర్షాలు కూడా త్వరగా ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనులు మొదలు పెట్టాలని విజ్ఞప్తి చేశారు.రైతులకు కావలసిన అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందని తెలియజేశారు.

## 85 శాతం సూపర్ సిక్స్ హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేశామనడం అబద్ధం: ముప్వల



**బొబ్బిలి, జూన్ 18, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం సూపర్ సిక్స్ హామీలు. ఈ హామీలను 85% అమలుపరిచామని చెప్పడం అబద్ధమని జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ ముప్వల శ్రీనివాసరావు అన్నారు. టిడిపి నాయకులు సూపర్ సిక్స్ హామీలకు సంబంధించి కొందరేమో మొత్తం అన్ని అమలు చేశామంటున్నారు. మరికొందరు టిడిపి నాయకులు 85% అమలు చేశామంటున్నారు. ఈ రెండు కూడా అబద్ధాలే. 40 శాతం అమలు చేసింది వాస్తవం కానీ 60 శాతం ఇంకా అమలు చేయలేదు. సంవత్సరం అయినప్పటికీ అమలు చేసిన వాటిని చూసుకుంటే సామాజిక పెన్షన్ల పెంపు ఇది అమలు చేశారు. తల్లికి వందనం పథకం ఇప్పుడు అమలు చేస్తున్నారు. మహిళలకు సంబంధించి మూడు హామీలు ఇస్తే అందులో ఒక హామీ మాత్రమే ఇప్పటివరకు అమలైంది. మహిళలకు ఉచితంగా గ్యాస్ మాత్రమే అమలు అవుతుంది. అమలు కాని వాటిలో ఒకటి నిరుద్యోగ భృతి, రెండవది అన్నదాత సుఖీభవ, మూడవది ఎస్సీ,ఎస్టీ,బీసీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఈ మూడు అమలు కాలేదు. మహిళలకు సంబంధించి మూడు హామీలు ఇస్తే ఒకటి మాత్రం అమలు అవుతుంది. ఉచితంగా గ్యాస్ సరఫరా రెండు ఇప్పటివరకు అమలు కాలేదు 1మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు కాలేదు . 2వది ఆడబిడ్డ నిధి ఇంతవరకు అమలు కాలేదు. కాబట్టి 85% లేదా 100% శాతం సూపర్ సిక్స్ హామీలు అమలు అయ్యాయని చెప్పడం ఎంత మాత్రం కరెక్ట్ కాదు. అది పూర్తి అబద్ధం కాబట్టి అమలు చేయని హామీలను కూడా వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

## కొట్యాడ ఉన్నత పాఠశాలనుంచీ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనసన్మానం



**లక్కవరపుకోట జూన్ 18, మేజర్ న్యూస్:** మండలంలోని కొట్యాడ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఎచ్ ఎం పద్మావతి 11 మంది ఉపాధ్యాయులకు గ్రామస్తులు విద్యార్థులు స్కూల్ కమిటీ సభ్యులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు ఇక్కడ పనిచేసేనంతకాలం ఎంతో నిబద్ధతతో పనిచేసి పాఠశాలకు మండల జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకురావడంతో పాటు పాఠశాల అభివృద్ధిలో కూడా భాగస్వాములు అయ్యారని విద్యార్థులను జిల్లా స్థాయిలకు పాఠశాలకు పేరు తేవడంలో ఉపాధ్యాయులు చేసిన కృషి మరువలేని గ్రామస్తులు కొనియాడారు బదిలీపై వెళ్లడం బాధగా ఉన్న తప్పక బదిలీ అయ్యారని ఇలాంటి ఉత్తమ ఉపాధ్యాయులు బదిలీఅవడం కారణంగా విద్యార్థులకు తీరని లోటని వీరి స్థానంలో వచ్చిన ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ఉన్నతికి తొడ్పడి పాఠశాలకు మంచి పేరు తెస్తారని ఆశభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎచ్ ఎం జామి అప్పలనాయుడుగుమ్మడి శ్రీనివాసరావు ఇతరు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అన్నదానం కోసం రూ.లక్ష విరాళం



**చీపురుపల్లి జూన్ 18 మేజర్ న్యూస్:** చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రతి వారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం కోసం మండలంలోని పుర్రేయ వలస గ్రామస్తులు బుధవారం రూ .లక్ష విరాళం అందజేశారు. గ్రామ సర్పంచ్ సారిక మోహన్, కంది అప్పలనాయుడు, సారిక రామారావు, టంకాల రామకృష్ణ, అప్పలనారాయణ, పెద్దింటి సత్యం, పెద్దింటి సీతారాములు, హైమావతి, కనకరాజు, చిరంజీవి రాంబాబు, దుర్గ భవాని చేతుల మీదుగా రూ.లక్ష రూపాయల విరాళాన్ని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు, కనకమాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజుకు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమములో ఆలయం కమిటీ వైస్ చైర్మన్ పొట్నూరు త్రినాధరావు, ఆలయ కమిటీ సభ్యులు లంక చిన్నారావు, ఇలాపు ఆదిబాబు, వాసుదేవరావు, గురనా సత్యం చిలుకూరి శేఖర్, తమ్మిన వెంకటేష్, కోలా రాము, గవిడి శివ సాయి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లికి వందనం.. పేదల ఇంట ఆనందం: అప్పలనాయుడు



**బాడంగి, జూన్ 18, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకం అమలుతో తల్లుల మోముల్లో ఆనందం వెల్లివిరుస్తుందని, ప్రభుత్వానికి తల్లులు వందనం చేస్తున్నారని రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ కొల్లి అప్పలనాయుడు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ చదువుకు మించి ఆయుధం లేదని, చదువుతో ప్రపంచాన్ని మార్చవచ్చన్నారు. పిల్లల చదువుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పాఠశాలలు తెరచిన నాటికి సకాలంలో ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేయడంతో విద్యార్థులకు ఉపయోగపడిందన్నారు. ఈ పథకం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరుతోందని ఆనందం వ్యక్తం వేశారు. వైకాపా పాలకులు రాష్ట్రంలో 67.27 లక్షల మందికి అమ్మఒడి ఇచ్చామని చెప్పి కేవలం 42 లక్షల మందికి మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ తల్లికి వందనం పథకాన్ని విజయవంతంగా అమలు చేయడంతో వైకాపా నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు అని ఆయన విమర్శించారు. ప్రతి ఒక్కరూ గర్వపడే విధంగా సూపర్ పాలన చేస్తూ.. సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పాఠశాలలు తెరచిన రోజే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు అందజేసిందన్నారు. రాష్ట్రంలో 9600 ఆదర్శ పాఠశాలల్లో తరగతికో ఉపాధ్యాయుడిని నియమించి విద్యాప్రమాణాలు మెరుగుకు చర్యలు చేపట్టిందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకానికి హాస్టళ్లకు సన్నబియ్యం ఇప్పటికే సరఫరా చేసిందన్నారు. గత ప్రభుత్వం నాడు- నేడు పథకంతో నిధులు కాజేసిందని ఆరోపించారు.

## వ్యవసాయ ఉత్పత్తులు, యంత్ర పరికరాలను పరిశీలించిన మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యే బేబినాయన





**బొబ్బిలి, జూన్ 18: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండల పరిషత్ ఆవరణలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తులు మరియు రైతులు కు సబ్సిడీ పై రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న యంత్ర పరికరాలను వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ మేరకు రైతు సమావేశం లో పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు(బేబినాయన),బుడా చైర్మన్ తెంటు లక్షుంనాయుడు తదితరులు పరిశీలించారు. అనంతరం మంత్రి కొండపల్లి అక్కడ ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తులు, యంత్ర పరికరాలు వివరాలు ను అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు ఎంపిపి శంభంగి లక్ష్మి, జెడ్పీటీసీ సంకిలి శాంతి కుమారి, జేడీ టి.వి.రామారావు, ఏడి మజ్జి శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి నియోజకవర్గ పరిశీలకునుగా భీమరిశెట్టి శ్రీను



**మునగపాక, జూన్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన భీమరశెట్టి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీలో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ పదవులు, కార్పొరేషన్ పదవులు నిర్వహించి అధిష్టానం వద్ద మంచి గుర్తింపు పొందారు, అలాగే పందుర్తి నియోజకవర్గం ఎలక్షన్ పరిశీలకునుగా భీమర శెట్టి శ్రీనివాసరావును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నియమించింది, ఈ నియామకం పట్ల అనకాపల్లి జిల్లా, ఎలమంచిలి నియోజకవర్గం, మండలం, గ్రామస్థాయి టిడిపి నాయకులు అభినందనలు తెలియజేశారు

## యోగాంధ్రాపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సబ్బవరం, జూన్ 18, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం, సబ్బవరం గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, యోగాంధ్ర కార్యక్రమం పై, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యోగా లో జాతీయ స్థాయి విజేత అయినటువంటి, పండూరి జయలక్ష్మి, కొన్ని ఆసనాలు విద్యార్థులకు, నేర్పిస్తూ, ఆసన ప్రాధాన్యత మరియు వేసే విధానాల్ని, తెలియజేశారు. తర్వాత కళాశాల నుండి సబ్బవరం వరకు విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి యోగ ప్రాధాన్యత పైన గ్రామస్తులకు వివరించారు . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, డాక్టర్ గోపాలకృష్ణ డాక్టర్ రత్నప్రకాష్, ఎంవి రామకృష్ణ, శ్రీమతి లక్ష్మి, ఏం.గోవిందరావు, జాతీయ సేవా సమితి ప్రోగ్రాం అధికారి డాక్టర్ గణేష్..లెక్కల , స్థానిక రెవిన్యూ అధికారి సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి వాసవి మహాప్రస్థానం ద్వారా ఆర్థిక సాయం



**వి మాడుగుల, జూన్ 18, మేజర్‌న్యూస్:** మహాప్రస్థానం పథకం ద్వారా అనేక కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న అంతర్జాతీయ వాసవి క్లబ్ తాజాగా మాడుగుల మండలంలో మరొకరికి ఆర్థిక సాయం అందజేశారు. కింతలి గాదిరాయి రూరల్ వాసవి క్లబ్ సభ్యుడు అయిన వొమ్మలి గ్రామానికి చెందిన పుట్టా పెద్ద సూరిబాబు ఇటీవల మృతి చెందారు. ఈయన వాసవి క్లబ్ లో సభ్యత్వం కలిగే ఉండడంతో ఈ ఏడాది అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ నూతనంగా ప్రవేశపెట్టిన మహాప్రస్థానం పథకం ద్వారా బుధవారం సూరిబాబు కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనాథ్ శ్రీను స్వయంగా వెళ్లి ఆ కుటుంబానికి అందజేసారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పుట్టా మాధవి, క్లబ్బు ప్రెసిడెంట్ కే గున్నయ్య శెట్టి ,జంపిన వాసవి మాత ఆలయ కమిటీ చైర్మన్ మేడిశెట్టి అర్జున్ రావు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అధ్యక్షులు రామకృష్ణ కి, మహాప్రస్థాపన స్కీమ్ ఇన్చార్జి సింధాల్ కుమార్ కి, జిల్లా గవర్నర్ కొల్లూరి పార్వతి పూర్ణిమాకు స్థానిక క్లబ్బు ప్రతినిధులకు మృతిని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## అరబుపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి మృతి




**మునగపాక, జూన్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో అరబుపాలెం గ్రామానికి చెందిన బొడ్డేడ రాజా వెంకటప్రసాద్ వయసు 48 సంవత్సరాలు అను వ్యక్తి కుటుంబ సభ్యులతో ఇంటి వద్ద ఉన్నట్టు గత కొన్ని సంవత్సరాలుగా మానసికంగా అనారోగ్యంగా ఉన్నట్లు దీనిపై అతను ట్రీట్మెంట్ కూడా పొందుతూ ఉన్నట్లు రెండు రోజుల క్రితం తన మానసిక పరిస్థితి బాగోలేక గడ్డి మందు తాగినట్లు కేజీహెచ్ లో వైద్యం పొందుతూ బుధవారం చనిపోయారని వచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి ప్రసాద్ రావు తెలిపారు.

## మండల టిడిపి కమిటీ నియామకం



**మునగపాక, జూన్ 18, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక తెలుగుదేశం పార్టీ మండల కమిటీని బుధవారం పూర్తిస్థాయిలో నియమించారు,అచ్యుతాపురం శిల్ప గెస్ట్ హౌస్ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు సమక్షంలో మరియు రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ,అబ్జర్వర్ బొడ్డేడ శ్రీనివాసరావు,ఆళ్ల మంగరాజు, స్టేట్ కమిటీ నాయకులు ధూళి రంగనాయకులు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీను ఆధ్వర్యంలో మునగపాక మండల కమిటీ ప్రకటించడం జరిగినది మండల కమిటీ అధ్యక్షులుగా పెంటకోట విజయ్ ఉపాధ్యక్షులుగా పోలమర శెట్యెవీరప్పారావు జనరల్ సెక్రెటరీ అప్పికొండ విజయ్ కోశాధికారి ఎదురు రాము ఆర్గనైజింగ్ సెక్రటరీ లు దాడి జగన్నాధ రావు మొల్లేటిగణేష్ సారీ పిల్లి అప్పల శివప్రసాద్ సెక్రెటరీ లు మొల్లి అప్పలరాజు ఆడారివి వి కాశీలు సూరిశెట్టి రాము కార్యదర్శులు రేపాక మాలతి అప్పికొండ కన్నారావు ఆడారి నర్సింగరావు సేనాపతి శీను శరగడం జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సంస్తాగత ఎన్నికల పరిశీలకుడిగా మరిడయ్య



**నర్సీపట్నం, జూన్ 18, మేజర్‌న్యూస్:** మంగళగిరి టీడీపీ కేంద్రపార్టి కార్యాలయం నుండి వెలువడినఉత్తర్వులు ప్రకారం ఏపీ ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య ను అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో గల మాడుగుల నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా నియమించారు నాతవరం మండలం గునిపూడికు చెందిన మరిడయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని నన్ను గుర్తించి పార్టీ పై ఇంతటి బాధ్యతను అప్పగించిన మాన్యశ్రీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు,శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ,టీడీపీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారికి ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు గారికి,టీడీపీ ఏపీ స్టేట్ ప్రధాన కార్యదర్శి చింతాకాయల విజయ్ గారికి రుణపడి ఉంటాను అని అన్నారు.

## నర్సీపట్నం మార్కెట్ చైర్మన్‌గా గవిరెడ్డి వెంకటరమణ



**నర్సీపట్నం, జూన్ 18, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నూతన మార్కెట్ కమిటీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఇంటి వద్ద స్పీకర్ కు ధన్యవాదాలు తెలిపారు ప్రభుత్వము చైర్మన్ గా గవిరెడ్డి వెంకటరమణ నియమించింది ఈ సందర్భంగా నూతన కమిటీ బుధవారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారిని నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణతో పాటు వైస్ చైర్మన్ చిటికెల కన్నయ్య నాయుడు, మార్కెట్ కమిటీ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారు నూతన బృందానికి అభినందనలు తెలియజేస్తూ, రైతుల సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. మార్కెట్ కమిటీ ద్వారా వ్యవసాయదారులకు న్యాయం జరగాలని, పారదర్శకతతో సేవలు అందించాలని. మార్కెట్ కమిటీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## వివిధ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**రావికమతం, జోన్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో గురువారం వివిధ గ్రామాలలో విద్యుత్ సరఫర నిలిపి వేస్తున్నామని మండల విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. మేడివాడ, పి. పొన్నవోలు, కుముందానిపేట, అప్పలమ్మపాలెం, మర్రి వలస దొండపూడి, టి. అర్జాపురం, ఆర్ కొత్తూరు, గ్రామాల పరిధిలో ఉన్న విద్యుత్తు లైన్ల పై పలుచోట్ల వాలిపోయిన చెట్టుకొమ్మలు తొలగించేందుకు విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని ఆయన తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ ఉండదని ఆయన చెప్పారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కశింకోటలో విద్యార్థులకు కిట్స్ పంపిణీ



**కశింకోట, జూన్ 18, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కశింకోట నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థుల మిత్ర కిట్స్ విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ ఆళ్ళ శ్రీను విద్యార్థుల ఉద్దేశంతో మాట్లాడుతూ ఉన్నత చదువులు చదవాలని మరియు పాఠశాలకు,తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావాలని కోరారు. అదేవిధంగా తోటి విద్యార్థులతో స్నేహం భావం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఒ.వెంకటరావు కూటమి నాయకులు రాజారావు, నడిపల్లి సన్యాసిరావు, బొడ్డేడ సత్యనారాయణ, వేగి పవన్, వేగి సాయి, వార్డ్ మెంబర్స్ సురేష్,పాట కళ్యాణి గ్రామ పెద్దలు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.ఎస్ స్వర్ణ కుమారి, ఎం.ఈ.ఓ సురేష్ కుమార్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మండల డిప్యూటీ తహసిల్దార్‌గా గోవిందరావు



**ఆమదాలవలస, జూన్ 18, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండల రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గా పప్పల గోవిందరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆమదాలవలస మండల తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గోవిందరావుకు పదోన్నతి లభించడంతో డిప్యూటీ తహసీల్దారుగా నూతన బాధ్యతలు చేపట్టారు. పదోన్నతి పొందిన గోవిందరావును కార్యాలయ అధికారులు, వీఆర్వోలు అభినందించారు. రైతుల భూమి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన గోవిందరావు తెలిపారు. ప్రజలకు కార్యాలయంలో అన్నివేళలా అందుబాటులో ఉంటూ ఈ సర్వేలో ఎటువంటి సమస్యలు ఉన్నా తక్షణ పరిష్కారం చేస్తామని తెలియజేశారు. విధి నిర్వహణ బాధ్యతతో పనిచేస్తూ రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు.

## షర్మిల పర్యటనను విజయవంతం చేయండి



**ఆమదాలవలస, జూన్ 18, మేజర్‌న్యూస్:** ఏపిసిసి అధ్యక్షురాలు వైఏస్ షర్మిల ఈ నెల 19న గురువారం శ్రీకాకుళం జిల్లాలో పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ బొత్స వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న ఇందిర విజ్ఞాన భవన్ కు షర్మిల గురువారం మధ్యాహ్నం 3 గంటలకు చేరుకుంటారన్నారు. అనంతరం జిల్లాలో అన్ని నియోజకవర్గాల పార్టీ కార్యకర్తలు, నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## పే స్కేల్‌ను తక్షణమే అమలు చేయాలి



**పలాస, జూన్ 18, మేజర్‌న్యూస్:** పే స్కేల్ ను గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే అమలు చేయాలని విఆర్ఎ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు పలాస లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం విఆర్ఎలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే గౌతు శిరీషకు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉన్న వీఆర్ఎలకు వీఆర్వో గా ప్రమోషన్లు ఇప్పించాలని కోరారు.. ఏళ్ల తరబడి నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఎలుగా నియమించాలని కోరారు. అటెండర్ మరియు నైట్ వాచ్ మెన్ ప్రమోషన్ కోటాను 20 శాతం నుండి 70 శాతానికి నికి పెంచాలని,అక్రమ డ్యూటీలను రద్దు చేయాలన్నారు.దీని పై ఎమ్మెల్యే గౌతు శిరీష సానుకూలంగా స్పందించి విఆర్ఎ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వినతి పత్రం అందజేస్తున్న వారిలో విఆర్ఎ సంఘం అధ్యక్షుడు సి హెచ్ లక్ష్మణరావు,కార్యదర్శి బి తిరుపతి రావు, సిహెచ్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి..



**శ్రీకాకుళం, జూన్ 18, మేజర్‌న్యూస్:** ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మొజ్జాడ యుగంధర్ విమర్శించారు. బుధవారం శ్రీకాకుళం పట్టణంలో ఉన్న పలు కోచింగ్ సెంటర్లో జూన్ 15 జులై 15 వరకు ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ/ ఉపాధి/నిరుద్యోగ భృతి సాధనకై ఐదు లక్షల అర్జీలను రాష్ట్ర గవర్నర్ కు , సీఎం కు పంపించే దరఖాస్తు ను నిరుద్యోగులకు అందించి దరఖాస్తును పూరించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మొజ్జాడ యుగంధర్ మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా మోసం చేసిందని 40 సంవత్సరాల రాజకీయం అనుభవం ఉన్న నన్ను గెలిపిస్తే రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని , అలా చేయలేని పక్షంలో ప్రతి నిరుద్యోగికి 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి సంవత్సరం పూర్తి అయిన ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ మినహాయించి ఏ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు ముఖ్యమంత్రికీ యువతకు ఉపాధి కల్పించే విషయంలో ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇప్పటికి నాలుగు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉండేదని అయితే కేవలం 16 వేల పోస్టులకు మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మిగతా శాఖల ఉద్యోగాల గురించి గానీ నిరుద్యోగ భృతి గాని మర్చిపోయారని విమర్శించారు ఎన్నికల హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న 2 లక్షల 60 వేల వాలంటరీల ను తొలగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అధికారం చేపట్టి సంవత్సరం పూర్తయిందని కేకులు కట్ చేసుకుని సంబరాలు చేసుకునే పాలకులు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ఏం చేశారని వారు ప్రశ్నించారు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయకుండా యువతను నిర్లక్ష్యం చేస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగమైన కల్పించండి, లేదంటే స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయండి,లేదంటే యువగళం పాదయాత్రలో నిరుద్యోగ భృతి కి ప్రణాళికల సిద్ధం చేశామన్న చెప్పిన విధంగా నిరుద్యోగ భృతి అయిన ఇప్పటివరకు ప్రతి ఒక్కరికి రావలసిన 36000 తోపాటు ప్రతి నెల 3000 ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర గవర్నర్ కి , సీఎం, నిరుద్యోగుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల అర్జీలు పంపించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపునివ్వడం జరిగిందని కావున అందులో భాగంగా ఈరోజు శ్రీకాకుళం జిల్లా సెంటర్ లో పలు కోచింగ్ సెంటర్లో దరఖాస్తులను నింపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్, ఏఐవైఎఫ్ నాయకులు వై.వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ

### కలెక్టర్ కు ఏపీయూడబ్ల్యూజే వినతి పత్రం



**శ్రీకాకుళం, జూన్ 18, మేజర్‌న్యూస్:** ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ తగిన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కు ఏపీయూడబ్ల్యూజే, స్నామ్నా జిల్లా నాయకత్వం అభ్యర్థించింది. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో ఈ మేరకు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావుకు యూనియన్ల నాయకత్వం బృందం వినతి పత్రం సమర్పించింది. వివిధ జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారుల ద్వారా ప్రైవేటు విద్యాసంస్థలకు తగిన ఆదేశాలు జారీ చేయించారని గుర్తుచేస్తూ, అయ్యా జిల్లాల కలెక్టర్లు ఇచ్చిన ఆదేశాల ప్రతులను వినతిపత్రంతో జత చేశారు. కలెక్టర్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకువచ్చి, తప్పకుండా న్యాయం చేస్తానని డిఆర్ఓ వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. ఆయనను కలిసిన వారిలో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్ .ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు సిహెచ్ జగదీష్, స్నామ్నా జిల్లా అధ్యక్షుడు సున్నం చిన్నారావు, గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎస్. నవ చైతన్య, కోశాధికారి చౌదరి సత్యనారాయణ ఉన్నారు.

## మండల కమిటీ నుంచి జిల్లా కమిటీ ఎంపిక

### జిల్లా కార్యదర్శిగా గెడ్డవలస నియామకం



**కొత్తూరు, జూన్ 18, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గా పనిచేసిన గెడ్డవలస కమలాకర రావు సేవలకు పార్టీ గుర్తించింది. ఇప్పటి వరకు ఈ పదవిలో పార్టీకి సేవలందించిన కమలాకరరావును తెలుగుదేశం జిల్లా కమిటీ లో కార్యదర్శి గా నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రకటించడం సంతోషించ దగ్గ విషయం. కలమట వెంకటరమణ ఎమ్మెల్యే గా పనిచేసిన హయాం లో మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తూ వస్తున్నారు. మెట్టూరు పరిసర ప్రాంతాల్లో ప్రజా సమస్యలు జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కార దిశగా పనిచేస్తూ ప్రజా కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. సామాన్య కార్యకర్త నుండి జిల్లా కేడర్ కు పార్టీ గుర్తించి ఎంపిక చేసింది.శాసన సభ సార్వత్రిక ఎన్నికలలో పాతపట్నం టిక్కెట్ మామిడి గోవిందరావు కు అధిష్టానం ఖరారు చేసేటప్పుడు కొన్ని రోజులు పార్టీ సంక్షోభం లో ఉంది. ఆసమయం లో కమలాకరరావు మామిడి విజయానికి కృషిచేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మామిడి మన్ననలు పొంది జిల్లావరకు వెళ్లడం విశేషం.

## జగన్నాథపురం గిరిజనులతో రెవిన్యూ చర్చలు



**కొత్తూరు, జూన్ 18, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం గులుమూరు పంచాయితీ జగన్నాథపురం గిరిజనులతో వ్యవసాయ కార్మిక సంఘం నేతల సమక్షంలో రెవిన్యూ అధికారులు చర్చలు జరిపారు.ఇరు వర్గాల మధ్య జరిగిన చర్చలలో గిరిజనులభూసమస్య ఈ నెల 24 లో పరిష్కరిస్తామని రెవిన్యూ అధికార్లు హామీ ఇచ్చారని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు తెలిపారు.చాపరాయి గూడ గ్రామం లో రెవిన్యూ అధికార్లు ఉమాశంకర్ సింహాచలం గిరిజనులతో చర్చలు జరిపారు.గత నలపై ఏళ్లుగా గిరి జనులు సాగుచేస్తున్న భూములు కొంతమంది గిరిజనేతరులు అక్రమంగా ఆక్రమించుకొని తప్పుడు పత్రాలు సృష్టించి ఆసక్రమించుకొన్నారని సిర్ల ప్రసాద్ అన్నారు. ఇచ్చిన హామీ మేరకు సమస్యల పరిష్కరించ నట్లైతే గిరిజనులందరినీ సమీకరించి ఈ నెల 26 న ఏరువాక చేపడతామని ప్రసాద్ అన్నారు.చర్చలలో గిరిజన నేతలు కె దాసు , పళ్ళ కృష్ణ ,ప్రసాద్ , ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ గా జానకిరామయ్య



**ఆమదాలవలస, జూన్ 18, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం దన్నానపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ జానకి రామయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ నారాయణరావు బదిలీపై శ్రీకాకుళం కళాశాలకు వెళ్లారు. బాధ్యతలు పెట్టిన ప్రిన్సిపాల్ జానకి రామయ్యను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ



**దేవరాపల్లి, జూన్ 18, మేజర్‌న్యూస్:** మండలంలోని తిమిరాం గ్రామం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, పాఠ్యపుస్తకా లను గ్రామ సర్పంచి రెడ్డి సూర్యనారాయణ, స్కూల్ చైర్మన్ గంటా శ్రీను తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి రాయపరెడ్డి ఈశ్వరరావు, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతా సాంబమూర్తి చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా తిమిరాం గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న జంగిల్ క్లియరెన్స్ ను గ్రామస్తులు బుధవారం శుభ్రపరిచారు. ఈ పనులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతా సాంబమూర్తి దగ్గరుండి పర్యవేక్షించారు.

## ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్‌లకు నియామక ఉత్తర్వులు అందజేత



**రావికమతం, జూన్ 18, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకంలో భాగంగా కొత్తగా ఉద్యోగం పొందిన ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లకు చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు బుధవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. కొట్నాబిల్లి ఫీల్డ్ అసిస్టెంట్ గా అరిగెల ప్రసాద్, టి. అర్జాపురం ఫీల్డ్ అసిస్టెంట్ గా మచ్చ వెంకటలక్ష్మి, కన్నంపేట ఫీల్డ్ అసిస్టెంట్ గా సేనాపతి పద్మ లు కొత్తగా ఫీల్డ్ అసిస్టెంట్ లుగా ఉద్యోగం పొందారు. వీరికి ఎమ్మెల్యే నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజన కొండ నాయుడు, మాజీ ఎంపిటిసి బంటు శీను, టి అర్జాపురం సర్పంచ్ మడగల పాల్గొన, బిజెపి మండల అధ్యక్షుడు గూటాల చిన్న ఉపాధి హామీ పథకం ఏపీవో చిన్నరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామాలయ వార్షికోత్సవం



**దేవరాపల్లి, జూన్ 18, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం.అలమండ గ్రామంలో రామాలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. గ్రామంలోని భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక సర్పంచ్ దాడి జగన్నాధరావు(జగన్), మాజీ సర్పంచ్ పోతల లక్ష్మి శంకర్, పోతల నాయుడు తదితర నాయకులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది.

## నర్సింగ్ రావు పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



**అచ్చుతాపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** వైస్ ఎంపీపీ కశిరెడ్డి నర్సింగ్ రావు జన్మదినం సందర్భంగా లాలం కోడూరు గ్రామంలో వినూత్నంగా, సేవా కార్యక్రమాలతో వేడుకలు నిర్వహించారు. భవాని కళాసి యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కేక్ కట్ చేసి కళాసిలుకు అవసరమైన టేబుల్స్, కుర్చీలు, ఇతర పనిముట్లు అందజేశారు. కేవలం గ్రామస్థాయిలోనే కాకుండా, మానవతా దృక్పథంతో అచ్యుతాపురం ప్రాంతంలోని యాచకులకు ఉచిత భోజనం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నర్సింగ్ రావు సేవా మనోభావానికి నిదర్శనంగా నిలిచింది. ఈ వేడుకలో డి.ఎస్.ఎన్. రాజు (బుజ్జి), మాజీ సర్పంచ్ రుత్తల గుణాకర్, లాలం రమణ, మరియు ఎల్‌కేఆర్ యూత్ ఫ్రెండ్స్ సభ్యులు పాల్గొన్నారు. "వృద్ధులకు అండగా, కళాకారులకు తోడుగా, పేదలకు భరోసాగా నర్సింగ్ రావు ఉన్నారు" అంటూ స్థానికులు ప్రశంసలు కురిపించారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయినికి ఘనంగా వీడ్కోలు




**రావికమతం, జూన్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో కుముందానిపేట ప్రాథమిక పాఠశాలలో 9 ఏళ్ళు విధులు నిర్వహించి బదిలీ అయిన ఉపాధ్యాయిని మాలతి కి గ్రామస్తులు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజారావు మాట్లాడుతూ తమ గ్రామానికి ఎటువంటి రవాణా సౌకర్యం లేనప్పటికీ అంకితభావంతో క్రమం తప్పకుండా నిర్దేశించిన సమయానికి పాఠశాలకు ఉపాధ్యాయిని మాలతి చేరుకొని విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. దీర్ఘకాలం పనిచేయడంతో విద్యార్థులతో పాటు గ్రామస్తులు కూడా ఉపాధ్యాయిని కుటుంబ సభ్యురాలు గా మారిందని కితాబు ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ తప్పనిసరి అయినందున ఆమె తదుపరి పాఠశాలలో కూడా ఉత్తమ ఉపాధ్యాయునిగా మెలగాలని ఆకాంక్షించారు.

## పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా "సీఎం రిలీఫ్ ఫండ్"



**సబ్బవరం, జూన్ 18, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం చిన్న యాతపాలెం గ్రామానికి చెందిన దొడ్డి ప్రకాష్ రావుకి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 60 వేల రూపాయల చెక్కును పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నిరుపేదలకు అనారోగ్య సమస్యలపై ఆర్థికంగా వారికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పడం జరిగింది.

## మడుతూరు పాల సంఘ అధ్యక్షులుగా శనివాడ జగన్నాథరావు ఏకగ్రీవ ఎంపిక



**అచ్యుతాపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం మడుతూరు గ్రామంలో పాల సంఘ అధ్యక్షులుగా నేడు జరిగిన సమావే శంలో కూటమి అభ్యర్థి శనివాడ జగన్నాధ రావు ఏకగ్రీవంగా ఎంపిక య్యారు గత పది సంవత్సరాలుగా పాల సంఘ అధ్యక్షులుగా పనిచేస్తున్న శనివాడ ఆనందరావు పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో శనివాడ జగన్నాధ రావు మరో డైరెక్టర్ శనివాడ పోతురాజు నాయుడు స్థానంలో పారిపల్లి కోటేశ్వరరావు ను డైరెక్టర్గా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు అనంతరం జరిగిన పాలకవర్గ సమావేశంలో శనివాడ జగన్నాధ రావుని పాల సంఘం అధ్యక్షులుగా డైరెక్టర్లు ఎన్నుకున్నారు అనంతరం ఎలమంచిలి శాసనసభ్యులు శ్రీ సుందరపు విజయ్ కుమార్ రాష్ట్ర రోడ్లు రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు లను మర్యాదపూర్వకంగా కలిశారు వారిరువురూ కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు, సభ్యుడిని ఇతర పాలకవర్గాన్ని పాల రైతుల అభివృద్ధికి పని చేయాలని సూచించారు. పాల సంఘ అధ్యక్షులు శనివాడ ఆనందరావు ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీవేణి కూటమి నాయకులు మాజీ సర్పంచ్ మోటూరు భద్రాద్రి మాజీ పాల సంఘం అధ్యక్షులు మోటూరు నాగేశ్వరరావు ,బలిరెడ్డి శ్రీనివాసరావు ,నీరుకొండ సంతోష్, సుంకర శ్రీనివాసరావు ,దేశంశెట్టి సన్యాసినాయుడు ,పారిపల్లి నానాజీ ,నందారపు నారాయణరావు ,ఇందల సూరిబాబు శనివాడ నూకు నాయుడు వెల్లంశెట్టి శశిరావు,అప్పికొండ శ్రీనివాసరావు బుద్ధన నరేష్, శనివాడ ప్రేమ్ కుమార్ డైరీ సూపర్వైజర్ మూర్తి జే ఓ గురునాధరావు పాల సంఘం డైరెక్టర్లు పారిపల్లి బుచ్చిబాబు ,జమ్ముల రాంబాబు, నూనె అప్పారావు, మోటూరు నూకరాజు, జనపరెడ్డి సత్య రావు ,శనివాడ సత్తిబాబు, మోటూరు రమణ పాల సంస్థ సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

## రాయితీపై విత్తనాలు పంపండి



**అచ్చుతాపురం, జోన్ 18, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం వెదురువాడ సచివాలయం వద్ద.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-వ్యవసాయశాఖ ఖరీఫ్ 2025 రాయితీ పై విత్తనాలు పంపిణి కార్యాక్రమము పాల్గొన్న ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్య. రైతులకు రాయితీపై విత్తనాలను పంపిణీ చేశారు. రైతులకు ఆధునిక సాంకేతికత ఆధారంగా పరికరాలు అందించడమే లక్ష్యమన్నారు, డ్రోన్ల సాయంతో ప్రస్తుతం రైతులు వ్యవసాయ పనులను సులభతరం చేసుకుంటున్నారని అన్నారు. నియోజవర్గంలోని రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు యూరియా అందుబాటులో ఉన్నాయని, వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలతో పాటు, ప్రతి మండలంలోని కాలవలో ని పూడిక తీయించడంతో పాటు సమృద్ధిగా నీరు లభించే విధంగా అన్ని చర్యలు చేపట్టానని తెలిపారు. అధికారులు జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## పలాస కు కోర్టు భవనం మంజూరు చేయాలి



**పలాస, జూన్ 18, మేజర్‌న్యూస్:** పలాసకు కోర్టు భవనంతో పాటు,షాదిఖానా మంజూరు చేయాలని బుధవారం శ్రీకాకుళం విచ్చేసిన న్యాయశాఖ,మైనారిటీ వెల్ఫేర్ మంత్రి ఎండి ఫరూక్ కు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు.పలాస కోర్టు గత కొన్నేళ్ల నుంచి అద్దెభవనాలలో,ఇరుకు గదుల మధ్య నడుస్తుంది. ఇరుకు గదులతో న్యాయమూర్తి,న్యాయవాదులు, కోర్టు సిబ్బంది,కక్షిదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని మంత్రి దష్టికి తీసుకువెళ్లారు. పలాస పాత కోర్టు ప్రాంతం భవనం శిధిలావస్థకు చేరుకోవడంతో దానిని తొలిగించడం జరిగిందని వివరించారు.అయితే కోర్టుకు సంభందించి పాత కోర్టు స్థలం సిద్ధంగా ఉందని,కోర్టు భవనాలు మంజూరుకు నిధులు కేటాయిస్తే కోర్టు భవనం నిర్మించుకుంటామని ఆమె మంత్రిని కోరారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేశారు.

## సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేర్చే వరకు పోరాటాలు ఆగవు



**సంతబొమ్మాళి, జూన్ 18, మేజర్‌న్యూస్:** గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి నేతలు సూపర్ సిక్స్ తో పాటు 180కి పైగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు పోరాటాలు ఆగవని సంతబొమ్మాళి మండలం జడ్పీటీసీ, వైసీపీ నాయకులు పాల వసంత రెడ్డి స్పష్టం చేశారు. జగన్ అంటే నమ్మకం..చంద్రబాబు అంటే మోసం' పుస్తకాన్ని మంగళవారం వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మండలంలోని హనుమంతు నాయుడు పేట వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు పాల వసంతరెడ్డి మాట్లాడుతూ,కూటమి ఏడాది పాలలో ప్రజలను అన్ని విధాలా మోసం చేసారని దుయ్యబట్టారు. రాష్ట్రం లో అభివృద్ధి చేయకపోగా,వారు చేసిన మోసాలను,అరాచకాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు.కూటమి ఏడాది పాలనంతా విధ్వంసమేనని ధ్వజమెత్తారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేయ లేదని విమర్శించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేశారని, దీనికి సంబంధించిన వాస్తవాలు,ఆధారాలతో ఈ పుస్తకం రూపొందించిందని చెప్పారు.మోసపు హామీలు, అబద్ధపు మాటలతో మభ్యపెట్టి రాష్ట్ర ప్రజలకు ఏవిధంగా వెన్నుపోటు పొడిచారో ఈ పుస్తకంలో వివరించారని తెలిపారు. మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అంటున్నారని, దీనిలో చంద్రబాబు ఎన్ని మతలబులు పెడతారో వేచి చూడాలని అన్నారు.ఏ మెలికా పెట్టకుండా ఆయన ఏ ఒక్క పథకమూ అమలు చేయరని, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి,ఒక్కటి మాత్రమే ఇచ్చారని అన్నారు. గత ఏడాది ఇవ్వాల్సిన మరో రెండు సిలిండర్లు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు.18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు ప్రతి నెలా రూ.1,500 ఇస్తామన్న హామీ కూడా అమలు చేయ లేదన్నారు. రైతు భరోసా, నిరుద్యోగ భృతి వంటి హామీలను పక్కన పెట్టారన్నారు. గత ఏడాది ఎగ్గొట్టిన తల్లికి వందనం, రైతు భరోసా వంటివి కూడా చెల్లించాలని డిమాండ్ చేశాడు.లేకుంటే ప్రజల తరపున పోరాడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుడ్డ మోహన్ రెడ్డి ,పిట్ట పాపారావు ,గిన్ని ప్రకాష్ ,నీలకంఠం తతిదారులు పాల్గున్నారు.

## శుక్రవారం అల్లాడ ఫీడర్‌లో పవర్ కట్



**జలుమూరు, జూన్ 18, మేజర్‌న్యూస్:** జలుమూరు విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి 33/11కేవీ చల్లవానిపేట సబ్ స్టేషన్ పరిధిలోగల,11కేవీ అల్లాడ ఫీడర్ పరిధి లో గల చెట్టుకొమ్మలు తొలగించడానికి, మరమత్తులు కొరకు తేదీ, 20:06:2025 శుక్రవారం నాడు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00గంటల వరకు జలుమూరు మండల పరిధిలోగల అల్లాడ ,సవిరిగాం, రామ దాస్పేట, కరవంజ ,తమ్మయ్యపేట,పాగొడు,గొట్టివాడ.తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్కలి జి శంకర్ రావు విజ్ఞప్తి చేశారు.

## సోలో యోగా సాంగ్ పోటీలలో తృతీయ బహుమతి

### సాయి కృష్ణ యోగ గురువు గేదెల చంద్రశేఖర్



**టెక్కలి, జూన్ 18, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలు లో భాగంగా సోలో యోగా సాంగ్ పోటీలో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి గ్రహీత గా గేదెల చంద్రశేఖర్ నిలిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా బుధవారం అవార్డును అందుకున్నారు. దీంతో పలువురు యోగ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## ఏ బి వి పి ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి విగ్రహ ప్రతిష్ట



**శ్రీకాకుళం టౌన్, జూన్ 18, మేజర్‌న్యూస్:** వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి అందరికీ ఆదర్శమని, లక్ష్మీబాయి జీవిత చరిత్రను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్మించిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతి సందర్భంగా విగ్రహాన్ని కళాశాల ప్రాంగణంలో ప్రతిష్ట చేయటం ఆనందంగా ఉందని, ఈ మహోత్సవానికి స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారన్నారు. బావితర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, విగ్రహ ఆవిష్కరణ అనంతరం వక్తలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బోర గోపి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సూర్యారావు , ఆర్ఎస్ఎస్ , విశ్వహిందూ పరిషత్ ,బిజెపి నాయకులు, ప్రముఖులు, విద్యార్థులు, మహిళలు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజాభిమానానికి "పాదాభివందనం" శాసన సభ్యులు గొండు శంకర్



**శ్రీకాకుళం టౌన్, జూన్ 18, మేజర్‌న్యూస్:** ప్రజాభిమానానికి పాదాభివందనమని, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు. శంకర్ అన్నారు. స్థానిక విశాఖ కోలనీ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయటానికి సుదూర ప్రాంతాలనుండి తరలివచ్చిన ప్రజలకు, అభిమానులకు, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, డివిజన్ ఇంచార్జ్ లకు, తెలుగు మహిళా నాయకులకు, విద్యార్థి విభాగాలకు, కళాశాలలకు, పాఠశాలలకు, ప్రముఖవైద్యులకు, లాయర్లకు, జిల్లా అధికారులకు, వక్తలు, నగర ప్రముఖులకు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ప్రతినిధులకు, స్వచ్ఛంద సంస్థలకు , సభ్యుల బృందానికి, జనసేన, బిజెపి నాయకులకు, స్థానికులకు, తదితరులకు పేరు పేరు నా కృతజ్ఞతలన్నారు. అలాగే జన్మదినం సందర్భంగా ఆర్భాటాలు, వేడుకలకు, బహుమతులు నేను దూరమని, బహుమతులకు బదులు, మీ ఆశీర్వాదాలు నాకు పెద్ద బహుమతులన్నారు. ఇంతటి అభిమానాన్ని చూపిస్తున్న ప్రతీ ఒక్కరికీ రుణపడి ఉంటానని, ప్రతీ కార్యకర్తకు, ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజాసేవకై ముందుంటానని తెలిపారు. సుదీర్ఘ ప్రాంతాల నుండి వచ్చినవారు, సురక్షితంగా ఇంటికి చేరుకొని సమాచారమందించాలని ఈ సందర్భంగా కోరారు.

## రోడ్డెక్కిన వ్యాపారం..! జటిలమైన ట్రాఫిక్..?

**నరసన్నపేట, జూన్ 18, మేజర్‌న్యూస్:** దినదిన అభివృద్ధి చెందుతున్న



నరసన్నపేట పట్టణం రోడ్డెక్కిన వ్యాపారంతో ట్రాఫిక్ కష్టాల్లోకి జారుకుంటుంది. స్థానిక కాంప్లెక్స్ నుండి పాత బస్టాండ్ వరకు రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణలు విపరీతంగా పెరగడం, తోపుడు బండ్ల వ్యాపారులు రోడ్డు మధ్య వరకు ఆక్రమించుకుంటూ వ్యాపారాలు నిర్వహించడంతో ఈ సమస్య ఇంకా రోజురోజుకీ జటిలమవుతుంది. మారుతి నగర్ జంక్షన్ ప్రాంతం సాయంత్రం బజార్ ను తలపిస్తుంది. స్థానిక కళాశాల రహదారి బజారు ప్రాంతం ట్రాఫిక్ కష్టాలతో నిత్య నరకాన్ని అనుభవిస్తున్నామని ప్రయాణికులు, పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ కష్టాలు తీర్చేది ఎవరు అని ఎదురుచూస్తున్నారు. ట్రాఫిక్ సమస్యపై, రోడ్ల ఆక్రమణలపై, రోడ్డెక్కిన వ్యాపారంపై పోలీస్ పంచాయతీ అధికారుల స్పందన కరువు అవడంతో పట్టణ ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ అధికారులు స్పందిస్తారా? ట్రాఫిక్ కష్టాలు తీరుతాయా? అనే అనుమానం పట్టణ ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. నరసన్నపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్య చాలా కాలంగా ఉందని అధికారులు స్పందించాలని విజ్ఞప్తులు చేస్తున్నారు.

# ఆటో డ్రైవర్‌పై కేసు



అచ్యుతాపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:రోడ్డు ప్రమాదాల నివారణ దృష్ట్యా అచ్యుతాపురం పోలీసు విభాగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. మోటార్ వాహనాల చట్టాన్ని ఉల్లంఘిస్తూ పరిమితికి మించి కార్మికులను ఆటోలో తరలిస్తున్న ఓ వాహన యజమానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రధాన రహదారిపై తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులకు ఓ మినీ ఆటోలో 15 మందికి పైగా కార్మికులు తరలిస్తున్న దృశ్యం కనిపించింది. సాధారణంగా 6-7 మంది మాత్రమే ప్రయాణించాల్సిన ఆటోలో ఈ విధంగా అధిక లోడుతో ప్రయాణించడం చట్టవిరుద్ధం కావడంతో వాహనాన్ని స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌పై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పోలీసుల హెచ్చరిక: "ప్రాణాలతో చెలగాటమాడే విధంగా ప్రజలను తరలించడాన్ని సహించం. ఇది కేవలం చట్ట విరుద్ధమే కాదు, నేరంగా పరిగణించబడుతుంది," అని అచ్యుతాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్ హెచ్చరించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరంతర తనిఖీలు కొనసాగుతాయన్నారు. ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకుంటూ ఇలాంటివారిపై సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే యోగా చేయాలి

### : ప్రగడ నాగేశ్వరరావు



అచ్చుతాపురం, జోన్ 18, మేజర్‌న్యూస్: ఎలమంచిలి నియోజక వర్గంలో ఎలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జరిగే యోగాంధ్ర కార్యక్రమం కోసం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ రాయలసీమ ఆర్టీసీ చైర్మన్ నాగరాజు రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ దూలి రంగనాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలోనే యోగా దినోత్సవం వేడుకల్లో చరిత్రలో నిలిచిపోయే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన విశాఖపట్నం మహానగరంలో యోగ దే వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారని, ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్కు ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకురావడానికి మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, కూటమి పార్టీల నాయకులు ఈ యోగ దే వేడుకను ప్రస్తుతం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఈ వేడుకను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్లో ప్రజల సహకారంతో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డును సృష్టించాలన్న ఉద్దేశంతో విశాఖపట్నంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుక జరుగుతుందని, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో యోగాను ఒక భాగంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లె నానాజీ, పెంటకోట విజయ్, పీలా తులసీరామ్, రాజాన నారాయణమ్మ, సేనాపతి నాగేశ్వరరావు, ఎరిపిల్లి అజయ్, ఆడారి రమణబాబు, బొద్దపు రమణ, నమ్మి రమణ, పతివాడ చిన్నయ్య నాయుడు,పోనమల్ల కొండబాబు, యాంద్ర అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం చేయాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు




కశింకోట, జూన్ 18, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మారిన విద్యా విధానానికి అనుగుణంగా విద్యాబోధన, పాఠశాల నిర్వహణ జరగాలని జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదుల సంఖ్య పెరగాలి జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. బుధవారం బయ్యవరంలో గల సెయింట్ జాన్స్ పాఠశాలలో జరుగు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని మన అనకాపల్లి జిల్లాలో శత శాతం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు కోరారు. అనకాపల్లి జిల్లా కసింకోట సెయింట్ ఆన్స్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల నిర్వహణ, బోధన, మూల్యాంకనం, మధ్యాహ్న భోజన పథకం తదితర అన్ని కార్యక్రమాల్లో మార్పు వచ్చిందన్నారు. కొత్త ఆవిష్కరణల్లో భాగంగా ప్రభుత్వం విడుదల చేసిన అకడమిక్ క్యాలెండర్, టీచర్ హ్యాండ్ బుక్ లను అన్ని పాఠశాలల్లో, అందరు ఉపాధ్యాయులు శత శాతం అమలు చేయాల్సిందేనన్నారు. అర్హులందరికీ ఇప్పటికే తల్లికి వందనం నగదు ప్రోత్సాహం తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. అర్హులు ఎవరికైనా తల్లికి వందనం పథకం వర్తింపు జరగని పక్షంలో సంబంధిత గ్రామ సచివాలయాల్లో తెలియజేసి, వారి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని పాఠశాలలో విద్యార్థుల నమోదులు పెంచాలన్నారు. స్థానికులను భాగస్వాములు చేసుకుని ఆయా ప్రాంతాల్లో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలన్నారు. పదోన్నతులు, బదిలీల ద్వారా దాదాపుగా అన్ని పాఠశాలలకు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు రావడం జరిగిందన్నారు. అవసరం మేరకు పాఠశాలను ఉన్నత పాఠశాలలుగా, మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా స్థాయిని పెంచడం జరిగిందన్నారు. ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్ల కొరత ఎదురైతే సర్దుబాటు చేస్తామన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న సన్న బియ్యంను మాత్రమే వినియోగించాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే అన్ని పాఠశాలల పర్యవేక్షణ, పరిశీలన పెంచడం జరుగుతుందన్నారు. జిల్లాలో మంచి లక్ష్యాలు, ఫలితాలను సాధించే దిశగా ప్రారంభం నుంచే ప్రణాళికా యుతంగా అందరం కలిసి ముందుకు వెళదామని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పొన్నాడ అప్పారావు, ఏసీ శ్రీధర్ రెడ్డి, డిసిసిబి కార్యదర్శి సత్యనారాయణ, సి సి వెంకటేశ్వరరావు, ఎంఈఓ లు, హెచ్.ఎం.లు పాల్గొన్నారు.

## భూ వివాదంలో వైసిపి కార్యకర్తపై కత్తితో దాడి



దేవరాపల్లి, జూన్ 18, మేజర్‌న్యూస్: మండలంలోని ఎం. అలమండ గ్రామానికి చెందిన యర్రా నరసింహమూర్తి పై కత్తితో దాడి జరిగిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ విషయానికి సంబంధించి బాధ్యుడు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. తన పొలంలో తాను పని చేసుకుంటూ ఉండగా టిడిపికి చెందిన సింగంపల్లి పోలునాయుడు, లక్ష్మి దంపతులు తనపై దాడి చేశారని తెలిపారు. భార్య కళ్ళల్లో కారం కొట్టగా, భర్త కత్తితో దాడి చేశారని, దీంతో తలపై, చేతిపై తీవ్ర గాయాలు అయ్యాయని బాధితులు వాపోయాడు. అపస్మారస్థితిలో పడిపోగా తన కుటుంబ సభ్యుల దేవరాపల్లి పిహెచ్సి కు చికిత్స నిమిత్తం తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్ లో కె. కోటపాడు సిహెచ్ కి తరలించారు. తనపై దాడి చేసిన భార్యాభర్తల ఇద్దరిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని, తనకు ప్రాణ రక్షణ కల్పించాలని పోలీసులకు ఫిర్యాదు ఇవ్వనున్నట్లు బాధితులు పేర్కొన్నాడు. టిడిపికి చెందిన సింగంపల్లి పోలునాయుడు, లక్ష్మీ లను వివరణ కోరగా.. తమ పశువులు వారి పొలంలోకి మేతకు వెళ్లాయనే నెపంతో, తనే తమపై దాడికి పాల్పడ్డాడని వారు తెలిపారు. ఇదివరకు పలు తగాదాలు కోర్టులో నడుస్తున్నాయని వారన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమాన్ని ఒక పండగలా నిర్వహించుకోవాలి

### ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



అచ్చుతాపురం, జోన్ 18, మేజర్‌న్యూస్: ఎలమంచిలి లో జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ లో సమావేశంలో..పాల్గొన్న ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఎమ్మెల్సీ బత్తుల రాజశేఖర్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు.. కూటమి నాయకులు... ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో ఎలమంచిలి నియోజకవర్గంలో నుంచి అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారి పాల్గొనే ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా, చరిత్రలో నిలిచిపోయే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఒక పండగలా జరుపుకోవాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. టిడిపి ,బీజేపీ, జనసేన శ్రేణులతో మరియు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో బాధ్యతగా ప్రతి ఒక్కరూ జనాన్ని తరలించి చరిత్రలో విశాఖ నగరం నిలిచే విధంగా కృషి చేయుటలో కీలక పాత్ర వహించాలని ఆయన తెలిపారు. .యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి కూడా బస్సు సదుపాయంతో పాటు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు . ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ గారు మరియు మంత్రి వర్గం ఎంతో కృషి చేస్తుం దని, యోగాంధ్ర విజయవంతం చేయడం లో యంత్రాంగమంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గంలో నాలుగు మండలాలు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## పుస్తెలతాడు లాక్కుని పారిపోయిన ముద్దాయి అరెస్ట్



పరవాడ, జూన్ 18, మేజర్‌న్యూస్: నాలుగు తులాల బంగారు పుస్తెల తాడు, నేరానికి ఉపయోగించిన టీవీఎస్ జుపిటర్ యాక్సెస్ స్కూటీ స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మల్లికార్జు నరావు గత కొన్ని రోజుల క్రితం పరవాడ బీసీ కాలనీ, గొర్లవాని పాలెంకు చెందిన గొర్ల దేవి అనే మహిళ గొర్లవానిపాలెం బీసీ కాలనీ వీధిలో నడుచుకుంటూ వెళుతుండగా, ఓ గుర్తు తెలియని వ్యక్తి స్కూటీపై వచ్చి ఆమె మెడలో ఉన్న ఐదు తులాల బంగారం ఆభరణాలను (నాలుగు తులాల పుస్తెలతాడు, ఒక తులం శతమానాలు) లాక్కుని పరారయ్యాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరవాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. ఈ దర్యాప్తు పరవాడ డీఎస్పీ వల్లెం విష్ణు స్వరూప్ పర్యవేక్షణలో, సీఐ ఆర్. మల్లికార్జునరావు నేతృత్వంలో కొనసాగించగా సాంకేతిక ఆధారాలు, సీసీ ఫుటేజ్‌లను విశ్లేషించి నిందితుడిని గుర్తించి, బుధవారం కూర్మన్నపాలెం జంక్షన్ వద్ద బోండా అరుణ్ కుమార్ అనే ముద్దాయిని అరెస్ట్ చేసామని తెలిపారు. ఇతనిది వడ్లపూడి ప్రాంతం, కూర్మన్నపాలెం అని విచారణలో అతను నేరాన్ని ఒప్పుకొని, దొంగిలించిన బంగారం ఆభరణాలను ఓ గోల్డ్ లోన్ కంపెనీలో తాకట్టు పెట్టినట్టు తెలిపాడని అన్నారు. పోలీసులు అక్కడికి వెళ్లి పంచనామా నిర్వహించి పుస్తెలతాడును స్వాధీనం చేసుకున్నామన్నారు.నేరానికి ఉపయోగించిన టీవీఎస్ జుపిటర్ యాక్సెస్ స్కూటీని కూడా అతని వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ అరెస్టులో ఏఎస్ఐ బి.వై. నాయుడు, హెడ్ కానిస్టేబుల్ సాయి సంతోష్, క్రైమ్ కానిస్టేబుల్ జి.ఎస్.ఎస్.వి. నాయుడు లు చురుకుగా పాల్గొన్నారనీ అన్నారు.ముద్దాయిని రిమాండ్ నిమిత్తం అనకాపల్లి కోర్టుకు హాజరు పరుస్తామని అన్నారు. బోండా అరుణ్ కుమార్‌పై గతంలో ఆనందపురం, సబ్బవరం, ఉయ్యూరు టౌన్ పోలీస్ స్టేషన్లలో మూడు చైన్ స్నాచింగ్ కేసులు, ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో మోటార్ సైకిల్ దొంగతనం కేసు నమోదు కాగా, దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో షీట్ కూడా ఓపెన్ చేయబడి ఉంది.ఇతను బెట్టింగ్ పేకాట వ్యసనం తో నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.

## యోగాంధ్రా స్ఫూర్తితో యోగా చైతన్యం ప్రపంచానికి చాటుదాం



**శ్రీకాకుళం, జూన్ 18, మేజర్‌న్యూస్:** యోగాంధ్రా కార్యక్రమం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచింది. ఈ స్ఫూర్తితో యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పే అరుదైన అవకాశం మనకొచ్చిందని శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. 80 అడుగుల రోడ్డు కూడలిలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగాంధ్రా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన యోగాసనాల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించిన యోగాంధ్రా కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక దృష్టి సారించారని, ఆయుష్ విభాగం, యోగా గురువులు, శిక్షకులు, సాధకుల సహకారంతో ప్రతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల రోజుల పాటు ప్రజల భాగస్వామ్యంతో శ్రీకాకుళంలో యోగాంధ్రా ఉత్సవాల్లా సాగుతోందని తెలిపారు. ఈ నెల 21న విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా పట్ల విశేష ప్రాధాన్యం ఇస్తున్నారని గుర్తుచేశారు. మన శరీరం, మనసుపై నియంత్రణకు యోగా ఎంతో ఉపయోగకరమైన సాధనం. ఇది భారతీయ జీవన విధానంలో భాగమైపోయింది. ఒత్తిడిని జయించాలంటే యోగా తప్పనిసరని శంకర్ తెలిపారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ సహా అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంపై ప్రజలకు అపారమైన నమ్మకముందన్నారు. యోగాంధ్రా వేడుకలతో విశాఖలో సరికొత్త చరిత్ర లిఖించబోతోందని, అందులో భాగంగా శ్రీకాకుళం నుంచి పెద్ద సంఖ్యలో సాధకులు, ప్రజలు పాల్గొని జిల్లా సత్తా చాటాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ జన్మదినం కావడంతో శుభాకాంక్షలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. అన్ని విభాగాల జిల్లా అధికారులు, యోగా గురువులు, సాధకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## అంగన్‌వాడీ కేంద్రాలు తనిఖీ

### కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు నోటీసులు





**పాతపట్నం, జూన్ 18, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలం ప్రహరాజపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్ళిన గుడ్లు పంపిణీ వార్తలుపై పై అధికారులు స్పందించారు. బుధవారం పాతపట్నం మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను అంగన్‌వాడీ అధికారిని తనిఖీలు చేపట్టారు. ప్రహరాజపాలెం అంగన్‌వాడీ కేంద్రంకు అలాగే మండలంలోని మరో కేంద్రంకు కుళ్ళిన కోడిగుడ్లు సరఫరా చేసిన కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చారు.

## 1404 మంది రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

### – జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు భవానిశంకర్



**కోటబొమ్మాళి, జూన్ 18, మేజర్‌న్యూస్:** జిల్లాలో రూ. 2.09 కోట్లుతో 1404 మంది చిన్న, సన్నకారు రైతులకు రాయితీపై బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లర్లు, రోటవేటర్లు, బ్రష్ కట్టర్లు అందజేయటం జరిగిందని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు భవానిశంకర్ అన్నారు. ఆయన బుధవారం మండలంలో గల నిమ్మాడ రైతుసేవా కేంద్రంలో మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ చేతులు మీదుగా రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా రైతులకు వ్యవసాయయాంత్రీకరణ కోసం ఈ నిధులు విడుదల చేశారని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి వ్యవసాయ సంహాయ సంచాలకులు బి.వి. తిరుమలరావు, కోటబొమ్మాళి వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ వెలమల విజయలక్ష్మి, కామేశ్వరావు, మాజీ జడ్పీటీసీ ఎన్. శ్రీనివాసరావు, నీటిసంఘం అద్యక్షుడు కర్రి అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

## రామ్ గోపాల్ నాయుడుకు వైసీపీ నాయకులు అభినందనలు



**సంతబొమ్మాళి, జూన్ 18, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వం ప్రకటించిన కీర్తి చక్ర అవార్డును ఇటీవల భారత రాష్ట్రపతి చేతుల మీదగా అందుకున్న మేజర్ రామ్ గోపాల్ నాయుడు కు సంతబొమ్మాళి మండలం వైసీపీ నాయకులు బుధవారం అభినందనలు తెలిపారు. రామ్ గోపాల్ నాయుడు తన స్వగ్రామం మండలంలో నగిరిపెంట వచ్చిన విషయం తెలుసుకున్న వైసీపీ మండల కేడర్ ఆ గ్రామానికి వెళ్లి పుష్ప గుత్యం అందించి అభినందనలు తెలిపారు. ముద్దుబిడ్డ మల్ల రామ్ గోపాల్ నాయుడు కీర్తి చక్ర పొందడం పట్ల అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కెల్లి జగన్నయకులు ( గోవింద్ ), సంతబొబొమ్మాళి మండలం ఎంపీపీ ప్రతినిధి మెరుగు అప్పారావు , వైస్ ఎంపీపీ ప్రతినిధి లు నక్క భీమారావు, పొందల రామకృష్ణ , దండు గోపాలపురం సర్పంచ్ ప్రతినిధి మార్పు నాగభూషణ్ , జగన్నాధపురం సర్పంచ్ జోగి రాములమ్మ , నౌపడ -2 ఎంపిటిసి బత్సల సుధా , లక్కివలస ఎంపిటిసి రాజులు , ఎస్ బి కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి ఉప్పాడ లోకనాథం , పాలతలగం సర్పంచ్ నక్కిట్ల అప్పన్న ,చింతాడ శ్యామల రావు , బోరుభద్ర వైసీపీ నాయకులు ముద్దపు ఆనంద్ , హనుమంతు చంద్రయ్య , పొందూరు చలపతి , పీస పాపారావు ముఖ్యులందరూ ఆయనకు అభినందనలు పాల్గున్నారు.

## రెవెన్యూ ఆక్రమణలు ఎవరిని అడగాలి?

### ఎమ్మార్వో గైర్హాజరు పై ప్రశ్నించిన సభ్యులు
### పారిశుద్యపనులు పై అధికారులే స్పందించటంలేదు...
### 2 నెలలు కావస్తున్న15 వ ఆర్థిక సంఘం నిధులు ఎక్కడ?
### సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆరోపణలు



**కోటబొమ్మాళి, జూన్ 18, మేజర్‌న్యూస్:** కిష్టాపురం వంటి పంచాయతీల్లో రెవెన్యూ ఆక్రమణలు జరిగితే ఎవరిని అడగాలని?, మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి మండల తహసీల్దార్ గైర్హాజరుపై సభ్యులు ప్రశ్నించగా, ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ప్రోగ్రాం వలన హాజరు కాలేకపోతున్నాను అని తహసిల్దార్ ముందుగానే తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. తరువాత ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామాల్లో ముమ్మరంగా పారిశుద్య పనులు చేపట్టాలని మండల ఈవోపీఆర్డీ జే. అనందరావు ఎంపీటీసీలకు, సర్పంచ్‌లకు సూచించడంతో వెంటనే స్పందించిన సభ్యులు తాము గ్రామాల్లో పారిశుద్ధ్యపనులు నిర్వహించటానికి సిద్దంగానే ఉన్నామని కానీ అధికారులే ముందుకు రావడం లేదని ఆయనకు గట్టిగా బదులిచ్చారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరావు ఆద్వర్యంలో ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు జిల్లాకు సుమారు 39 కోట్లు మంజూరు చేసి సుమారు 2 నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు అవి పంచాయతీ ఖాతాలలో జమకాలేదని పలువురు సర్పంచ్‌లు ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. మండలంలో చాలా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు లేకపోవడంతో ఆ పాఠశాలలు కొనసాగించలేమని, ముఖ్యంగా మండలం మహదేవపురం పాఠశాలలో ఒక్క విద్యార్థికూడా లేకపోవడంతో ఆ పాఠశాల ఎత్తివేయటకు సిద్దంగా ఉందని కనుక ప్రజాప్రతినిధులు స్పందించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈవో ఎల్వీ. ప్రతాప్ తెలిపారు. కాగా ఈ సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు పిర్యాదులు తీసుకురాగా ఎంపీడీవో స్పందించి పిర్యాదులకే సర్వసభ్య సమావేశం కాదని, మిగత సమయంలో పిర్యాదు ఉంటే సంబందిత అధికారికి పిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు దుక్క రోజారామక్రిష్ణ, బోయిన నాగేశ్వరరావు, సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, కాళ్ళ సంజీవరావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేవరాపల్లి 'డిప్యూటీ ఎంపీడీవో'గా ప్రసాద్



**దేవరాపల్లి, జూన్ 18, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండలానికి డిప్యూటీ ఎంపీడీవోగా నూతనంగా నియమితులైన ఎస్.కె.వి. ప్రసాద్ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో కొయ్యూరు మండలంలో సేవలందించిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, పంచాయతీ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమర్థవంతంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, డ్రెయినేజ్, స్కూల్ మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి సమాచారం సేకరించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పంచాయతీల కార్యదర్శులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేకంగా మాట్లాడారు. గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలపై ఫీల్డ్ స్థాయిలో సమగ్ర నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను అధికార యంత్రాంగం ప్రత్యక్షంగా స్వీకరించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## విశాఖ నగరంలో వాయు ఫుడ్ డెలివరీ సేవలు ప్రారంభం

**విశాఖపట్నం, జూన్ 18, మేజర్‌న్యూస్:** భారత దేశంలో జీరో కమీషన్ పైన ఫుడ్ డెలివరీ చేసే ప్రప్రథమ వేదిక వాయు యాప్ బుధవారం విశాఖపట్నంలో తన సేవలను ప్రారంభించింది. ఈ సందర్భంగా వాయు డైరక్టర్ అనిరుద్ధ కోటగిరి మాట్లాడుతూ విస్తరిస్తున్న విశాఖ నగరంలో రుచికరమైన వంటకాలను అందించే అనేక రెస్టారెంట్ల నుంచి ప్రజల కోరుకునే వాటిని అందించేందుకు వాయు తమ సేవలను ఈరోజు అధికారికంగా ఆవిష్కరించినట్టు చెప్పారు. భారత దేశంలోని రెస్టారెంట్లను బలోపేతం చేయాలనే లక్ష్యంతో వాయు యాప్ సేవలు అందిస్తుందన్నారు. ఆర్థిక రాజధానిగా వ్యాపార పారిశ్రామిక నగరంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరానికి వాయు రాక కమీషన్ ప్రాతిపదికమైన డెలివరీ ఇబ్బందులు లేకుండా స్థానిక రెస్టారెంట్లు తమ వ్యాపారాన్ని మరింత విస్తృత పరచుకోవటానికి దోహదపడుతుందన్నారు. వాయు యాప్ సేవలు ప్లాట్ లేదా హెచ్చు కమీషన్ పద్ధతి పైన పనిచేసే సాంప్రదాయ వేదికల (ప్లాట్ ఫాం) మాదిరి కాకుండా, ప్రాంతీయ ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని రెస్టారెంట్ ప్రాధాన్యత విధానంతో పనిచేస్తుందన్నారు. జీరో ఆర్డరు కమీషన్ పైన పనిచేయటం వలన ఇది రెస్టారెంట్లకు అత్యంత లాభదాయకంగా, ముఖ్యంగా తక్కువ మార్జిన్ ఉన్న మార్కెట్లలో బాగా రాణించుటకు మంచి అవకాశాలు కలిగిస్తుందని తెలిపారు. వాయు ఫుడ్ డెలివరీ యాప్ వ్యవస్థను మొదటగా స్వీకరించిన స్థానిక రెస్టారెంట్ యజమాని రామ్ శ్రీ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నగరంలో రెస్టారెంట్ నడపటంలో అనేక సవాళ్లు ఎదుర్కోవలసి వస్తుంది అన్నారు. ఇతర ఫుడ్ వేదికల ద్వారా సగటు ఆర్డరు విలువలు తక్కువగాను మరియు డెలివరీ చార్జీలు అధికంగాను, ఖాతాదారుతోటి పరస్పర సంబంధాలు లేకపోవటం జరుగుతుందని, వాయు ఫుడ్ డెలివరి రాక వీటిని అధిగమించి న్యాయం చేకూరుస్తుందని ఆశిస్తున్నాను అన్నారు.

## ఆల్‌ఇన్ వన్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌ను ఆవిష్కరించిన టాటా అసెట్ మేనేజ్‌మెంట్

**విశాఖపట్నం, జూన్ 18, మేజర్‌న్యూస్:** యూజర్లు తమ ఆర్థిక ప్రపంచ సమగ్ర ముఖచిత్రాన్ని ఒకే చోట చూసుకునే వీలు కల్పించే లక్ష్యంతో టాటా అసెట్ మేనేజ్‌మెంట్ సరికొత్త యాప్‌ను ఆవిష్కరించింది. ఈ తరహా యాప్‌లలో ఇదే మొట్టమొదటిది. ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాంగా తీర్చిదిద్దిన ఈ యాప్ సరళంగా, స్మార్ట్‌గా, వ్యక్తిగతీకరించుకునే విధంగా ఉంటుంది. "వన్ యాప్. వన్ వ్యూ. ఇన్ఫినిట్ ఆపర్చూనిటీస్" అనే బ్రాండ్ ప్లాట్‌ఫాం కింద ఇది రూపొందించబడింది. పెట్టుబడుల ప్రక్రియను మరింత సరళంగా, స్మార్ట్‌గా, అందరికీ అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దే దిశగా ఈ మొబైల్ యాప్ ఆవిష్కరణ ఒక కీలక ముందడుగులాంటిది. బ్రాండ్ ఇచ్చే"వన్ యాప్. వన్ వ్యూ. ఇన్ఫినిట్ ఆపర్చూనిటీస్" హామీతో,నేర్చుకోవడం, పెట్టుబడులు పెట్టడం నుంచి తమ ఆర్థిక లక్ష్యాలన్నింటినీ ఒకే చోట ట్రాక్ చేసుకునే వరకు ఇన్వెస్టర్లకు అవసరమైనవన్నీ ఈ యాప్ అందిస్తుంది. తమ బ్రాండ్ హామీకి అనుగుణంగా కొత్తగా ఆవిష్కరించిన యాప్ అనేది టాటా అసెట్ మేనేజ్‌మెంట్ డిజిటల్ పరివర్తనలో కీలక మైలురాయిగా నిలుస్తుంది. ఈ ఏడాది తొలినాళ్లలో ఆవిష్కరించిన సరికొత్త లోగో, బ్రాండ్ ఐడెంటిటీకి ఇది కొనసాగింపుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు మారిపోతున్న డిజిటల్ ప్రపంచంలో నేటి ఇన్వెస్టర్ల అవసరాలకు అనుగుణంగా సేవలందించాలన్న కంపెనీ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. లక్ష్యాలను నిర్దేశించుకునేందుకు, ట్రాక్ చేసుకునేందుకు ఈ యాప్‌లో ఫైనాన్షియల్ రోడ్‌మ్యాప్ మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీ, బ్యాంక్ ఖాతాలను ఒకే చోట చూసుకునేందుకు పోర్ట్‌పోలియో360 త్వరితగతిన రిటైర్మెంట్ ప్లానింగ్ కోసం ఫైర్ కాల్‌క్యులేటర్ పెట్టుబడుల ఎంపికలను సేవ్ చేసుకునేందుకు, పెట్టుబడుల ప్రక్రియను సరళంగా, సురక్షితంగా మార్చేందుకు స్మార్ట్ కార్ట్ లాంటి ఫీచర్లు ఉన్నాయి.

## అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీలు పట్టివేత

**కశింకోట, జూన్, 18, మేజర్‌న్యూస్:** కశింకోటలోని సింగవరం గ్రామం సమీపంలో మంగళవారం అర్ధరాత్రి అక్రమంగా గ్రావెల్ ను తరలిస్తున్న మూడు టిప్పర్ల లారీలను పట్టుకున్నామని కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు బుధవారం తెలిపారు. అక్రమంగా గ్రావెల్ తరలించకపోతున్నారని సమాచారం రావడంతో సిఐ స్వామి నాయుడు తన సిబ్బందితో వెళ్లి అక్రమంగా గ్రావెల్ ను తరలించకపోతున్న తిప్పల లారీలను సీజ్ చేసామని తెలిపారు. అనంతరం తగ్గు చర్యల కోసం కశింకోట తహసిల్దార్ కు బుధవారం తిప్పల లారీలను పంపించారాని సిఐ స్వామినాయుడు తెలిపారు.



## స్మశానములో విద్యుత్ దీపాలు ఏర్పాటు

**పరవాడ, జూన్ 18, మేజర్‌న్యూస్:** మండల జనసేన పార్టీ కార్యదర్శి మరియు కన్నూరు పంచాయతీ జనసేన నాయకుడు మడక రమణ పుట్టినరోజు సందర్భంగా కన్నూరు పంచాయతీ పరిధిలో గల కన్నూరు, మడక పాలెం మరియు మామిడివానిపాలెం మూడు గ్రామాలలో ఉన్నటువంటి స్మశాన వాటికలలో రాత్రి వేళల్లో చేయు కార్యక్రమాలకు వెళ్లే వారికి ఇకపై ఇబ్బంది పడకుం డా తన స్వంత ఆర్థిక సహాయంతో సుమారు 15000 రూపాయలు వెచ్చించి మూడు స్మశాన వాటికలలో సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. రమణను పలువురు అభినందించారు భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.



## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**గరుగుబిల్లి, జూన్ 18, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు పలుచోట్ల విద్యుత్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టనున్న నేపథ్యంలో గరుగుబిల్లి మండలంకు సంబంధించి ఆయా గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నారు. పలు చోట్ల నిర్వహణ పనులు కారణంగా గరుగుబిల్లి, నాగూరు, విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపు దల చేయనున్నారు. ఈమేరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గరుగుబిల్లి తోపాటు గొట్టివలస, గొల్లవానివలస, తులసిరామినాయు డువలస, మరుపెంట, దలాయి వలస,బురదవెంకటాపురం, పెద్దూరు,చినగుడబ,పెదగుడబ, వల్లరిగుడబ, సన్యాసిరాజుపేట, కొత్తపల్లి, శివ్వాం ,సీమలవానివలస, పోలినాయుడు వలస,తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయనున్నారు. గ్రామాల పరిధిలో పలుచోట్ల విద్యుత్ వైర్లను సరి చేయడంతో పాటు విద్యుత్తు సరఫరా చేస్తున్న విద్యుత్తు లైన్ లకు ఆనుకుని ఉన్న చెట్లు కొమ్మలను తొలగించడం జరుగుతుం దన్నారు. నిర్వహణ పనులు కారణం గా విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్న నేపథ్యంలో వినియోగ దారులు ఈవిషయంను గమనిం చాలని మండల విద్యుత్ శాఖ అసి స్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాస నాయుడు తెలిపారు.

## బ్రెయిన్ ఆపరేషన్ చేసుకున్న రోగికి సీఎం సహాయనిధిని అందజేసిన ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, జూన్ 18 మేజర్ న్యూస్:** మండలంలోని కొట్యాడ గ్రామానికి చెందిన పిల్ల రాజు అనే వ్యక్తి బ్రెయిన్ ఆపరేషన్ చేసుకున్నాడు ఇతను పేద కుటుంబం కి చెంది నా వాడు కావడం ఆలాగే ఈ ఆపరేషన్ కి ఆరోగ్య శ్రీ వర్తించక పోవడం తో ఈ విషయం ఎమ్మెల్యే ద్రుష్టి కి రాగ ఆమె పిల్లా రాజు కిస బుధవారం తన క్యాంపు కార్యాలయంలో 1,20,000/- రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తెప్పించి సంబందించిన చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది పేద వారి ఆరోగ్యం కాపాడాలి అనే సంకల్పం తో ఎందరో పేద రోగులకి సీఎం సహాయ నిధి ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని ఎమ్మెల్యే ఈ సందర్బంగా అన్నారు... ఈ కార్యక్రమంలో కొత్తవలస మార్కెట్ కమిటీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి, సర్పంచులు నవీన్, కోళ్ల భూపాల్ నాయుడు, మాజీ ఎంపీటీసీ కొట్యాడ రాము మరియు తదితరులు పాల్గొన్నారు..

## సీఐటీయూ భీమిలి మండల మహాసభ




**భీమునిపట్నం, జూన్ 18, మేజర్‌న్యూస్:** సిఐటియు భీమిలి మండల మహాసభ చిట్టివలస జూట్ మిల్ కళ్యాణ్ మండపం లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జోన్ కార్యదర్శి ఆర్. ఎస్. ఎన్.మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటాలు చేయాలని, జులై 9వ తేదీ నాడు అఖిలభారత పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక హక్కులు కాపాడాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం ఆపాలని తొలగించిన కార్మికులు విధుల్లోకి తీసుకోవాలని, ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలునీ డిమాండ్ చేశారు. భీమిలి జోన్ కార్యదర్శి రవ్వ నర్సింగరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలు చేస్తుందని, కార్మికులకు పని గంటలు పెంచ వెట్టి చాకిరి చేయించాలని చూస్తుందని, నిత్య చేసిన ధరలు పెంచి సామాన్య ప్రజలు కార్మికులు నడ్డి విరుస్తుందని, ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. భీమిలి సిఐటియు నూతన మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా అధ్యక్షుడిగా నేలతి రాము, ఉపాధ్యక్షులుగా పల్లా పెంట్రాజు, కార్యదర్శిగా గొరిసి శ్రీను, సహాయ కార్యదర్శి మొగుడే ఈశ్వరరావు, కోశాధికారిగా సుకాసు వెంకట సత్యం ఎన్నికయ్యారు. కమిటీ నెంబర్లుగా ఆశ అంగన్వాడి వివో ఏ, క్వారీ తోపుడు బండ్లు రంగాల నుంచి కమిటీ నెంబర్లుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ ఉపాధ్యక్షులు ఎస్. అప్పలనాయుడు, ముద్దాడ రాము, ఈ. నాగరాజు తదితర రంగాల నుంచి కార్మికులు పాల్గొన్నారు.

## మదపాడ కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాప్రతినిధులు



**ఆనందపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** మండలంలోని గండిగుండం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మదపాడ అచ్చిబాబు ఆయన కుమారుడు బంగారయ్య సంస్మరణార్థంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, అభిమానులు, మిత్రులు పాల్గొని మదపాడ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమాన్ని అచ్చిబాబు కుమారుడు మదపాడ శ్రీను కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యులు బాబోజమ్మ అప్పలరాజు, దుర్గారావు, ప్రసాద్, మహేష్, రాజేష్ లను పలువురు నాయకులు పరామర్శించి, సంతాపం తెలిపారు. కష్ట సమయంలో తాము కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే ఆదిప్ రాజు, పీల గోవింద్, పీల శ్రీనివాసరావు, వైసీపీ విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు కేకే రాజు, వీఎంఆర్డిఈ మాజీ చైర్మన్ అక్రమాని విజయనిర్మల, వెంకట్రావు, గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్, కౌన్సిలర్ ముక్క ముత్యాల నాయుడు, శ్రావణి తెలుగుదేశం పార్టీకి చెందిన కోరాడ రాజబాబు, గన్ రెడ్డి సోంబాబు, జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ పంచకర్ల సందీప్, స్థానిక నాయకులు బంక సత్యం, గన్ రెడ్డి శ్రీనివాసరావు, కాకర్లపూడి శ్రీకాంత్, మజ్జి వెంకట్రావు, పాండ్రంకి శ్రీను, బోట్ట రామకృష్ణ, మదపాడ సత్తిబాబు, తాట్రాజు ఆదినారాయణ, బీఆర్‌బీ నాయుడు, బంక సూర్యనారాయణ, సింహాచలం నాయుడు, బంక శ్రీను, బంక కృష్ణం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం




**గుమ్మలక్ష్మీపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** కురుపాం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల జియ్యమ్మవలస మండలంలోని సి. కేటగిరి గ్రామాలైన బొమ్మిక జగన్నాథపురం, పిప్పలభద్ర, గెడ తిరువాడ గ్రామాలను మరియు గుమ్మలక్ష్మీపురం మండలంలో గల బాలేసు బి.కేటగిరి కొత్తవలస,సి. కేటగిరి గ్రామములను నవోదయం 2.0 కార్యక్రమానికి సంబంధించిన గ్రామ స్థాయి సమావేశాలను నిర్వహించామని కురుపాం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిఐ బి.శ్రీనివాసరావు తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, పై ఐదు గ్రామాలను నాటు సారా రహిత, నాటు సారా లేని గ్రీన్ గ్రామములుగా దత్తత అధికారులు డిక్లేర్ చేసి తీర్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, వీఆర్వోలు, మహిళ సంఘాల ప్రతినిధులు, పంచాయతీ సెక్రటరీలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ జగదీశ్వరిని కలిసిన నీటి సంఘం అధ్యక్షులు,టిసిలు



**గరుగుబిల్లి, జూన్ 18, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని బుధవారం తోటపల్లి పాత రెగ్యులేటర్ కుడి కాలువ పరిధిలోని కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపి నాయుడు మరియు టీసీలు మర్యా దపూర్వకంగా కలిశారు.కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపినాయుడుతోపాటు టిసి మెంబర్లు ద్వారపురెడ్డి అప్పల నాయుడు ,బర్ల రాంబాబు,అల్లు అప్పలనాయుడు ,గుంట్రెడ్డి మధు సూదనరావు,గులిపల్లి వెంకటనా యుడు,గంట కృష్ణమూర్తి ,తదితర టిసి మెంబర్లు ఎమ్మెల్యే జగదీశ్వరిని కలిశారు.ఈసందర్భంగా కుడి కాలు వ పరిధిలోని కొత్తూరు నీటి సంఘం పరిధిలో కాలువ అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానం కాపీని శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ జగదీశ్వరికి సంఘ అధ్యక్షులు పాపినాయుడు ఆధ్వర్యంలో టి సి మెంబర్లు అందజేశారు.

## అన్న క్యాంటీన్‌కు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజకవర్గ కేంద్రంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు కోసం స్థలాన్ని బుధవారం ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్నా క్యాంటీన్ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల కోసం వచ్చిన గిరిజనులకు ఇతర అవసరాల కోసం మండల కేంద్రానికి వచ్చిన వారికి అతి తక్కువ ధరకు భోజనం ప్రతి పేదవారికి అందడమే ప్రభుత్వ లక్ష్యమని, త్వరగా అన్నా క్యాంటీన్ ఏర్పాటు పూర్తి చేస్తామని అన్నారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు కె.కొండయ్య, నాయకులు పురుషోత్తం నాయుడు, రాంబాబు, వెంకట నాయుడు, సింహాచలం, సాయి, హౌసింగ్ పీడీ ఆర్.వంశీకృష్ణ, రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్

### ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** ప్రజలు విన్నవించే ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ను నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను కోరారు. బుధవారం ఎమ్మెల్యే టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో ప్రజలు ఎమ్మెల్యేకు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గంలో గల సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలం, పట్టణానికి సంబంధించిన పలువురు ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, కాలువలు, బదిలీలు, పలు సమస్యలపై వినతలు అందించారు. తక్షణ పరిష్కారానికి ఈ వినతులను పరిశీలించి సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు.

## మాజీ ఎంపీపీ రమణమూర్తిను పరామర్శించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** కురుపాం మాజీ ఎంపీపీ గుంటముక్కల రమణ మూర్తి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, ఈమధ్య కాలంలో ఆపరేషన్ చేయించుకున్నారన్న విషయం తెలుసుకుని బుధవారం ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి రమణ మూర్తి స్వగృహానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని, మరల పార్టీ కార్యక్రమాల్లో ఎప్పటిలాగే చురుగ్గా పాల్గొనాలని ఆమె ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు కలిసేటి కొండయ్య, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే జగదీశ్వరిని కలిసిన ఎ.సత్యవతి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గల ఏపీ గిరిజన గురుకుల బాలికల (పీటీజీ) పాఠశాల ప్రిన్సిపాల్ గా ఏ.సత్యవతి కొద్ది రోజులు ముందు బాధ్యతలు చేపట్టారు. అనంతరం బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉన్నతమైన విద్యను అందించాలని ప్రిన్సిపాల్ కు ఎమ్మెల్యే సూచించారు. అందరి సహకారంతో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు కల్పించేలా కృషి చేస్తానని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

## సంస్థాగత ఎన్నికలపై టీడీపీ కసరత్తు



**చీపురుపల్లి జూన్ 18 మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు సూచనలతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అధ్యక్షతన చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణ కసరత్తు బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సంస్థాగత ఎన్నికల నిర్వహణలో భాగంగా గ్రామ మండల స్థాయిలతోపాటు అనుబంధ సంఘాల ఎన్నికలను గ్రామ మండల స్థాయిలో జరిపించుకొనుచు, అన్ని కులాలు, అన్ని మతాల వారికి పార్టీ పరంగా వారికి అన్ని స్థాయిలలో అవకాశం కల్పించమని చంద్రబాబు నాయుడు సూచించినట్టు వారికి క్షేత్ర స్థాయిలో రాజకీయ అవకాశాలు కల్పించమని చెప్పినట్టు నియోజకవర్గ పరిశీలకులు సవలాపురపు వెంకటరమణ మాదిగ, గుండురోతు గోవిందరావు, ఏపీ స్టేట్ తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీ వరప్రసాద్ లు తెలిపారు. వారికి పార్టీ ఇచ్చిన బాధ్యతలను అనుసరించి ఇప్పటివరకు జరిగిన పార్టీ ఎన్నికల సరళిని పరిశీలించి పార్టీ నియమావలికి అనుగుణంగా ఉన్న కమిటీలను మరోసారి పరిశీలించి అందులో నియమావళికి వాటిని గుర్తిస్తూ గ్రామ మండలస్థాయిలో ఆయా సభ్యులతో కూడిన జాబితాలను పార్టీ అధిష్టానం కు పంపించి తగు విధంగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయా పరిశీలకులు చెప్పారు. ఈ సందర్భంగా కిమిడి రామ్ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ఆదేశాలు ప్రకారం పార్టీ ఎన్నికల కార్యకలాపాలు నిర్వహించామన్నారు. అలాగే ఇప్పటివరకు బూత్ కమిటీలు, కుటుంబ సాధికార సారధి కమిటీలు, క్లస్టర్, యూనిట్ కమిటీలను పూర్తి చేసామని రామ్ మల్లిక్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు, చీపురుపల్లి టౌన్ ప్రెసిడెంట్ గవిడి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి మహంతి అప్పాలనయుడు, దన్నాన సూరపునాయుడు, బెవర పురుషోత్థమ్, వలిరెడ్డి శ్రీరాములు, కలిశెట్టి సత్యనారాయణ, చల్లా శ్రీరామ్, బీసీ సెల్ ప్రతినిధి దాసరి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



**అరకులోయ,జూన్18,మేజర్ న్యూస్:** యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల భవన ప్రాంగణంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు కలిసి బుధవారం యోగాసనాలు చేశారు.జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో యోగా శిక్షకురాలు వై. విజయలక్ష్మి ప్రత్యేకంగా యోగాసనాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాసనాల మీద దృష్టి సారించి యోగాను దినచర్యగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కొండబాబు,జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ పి. నాగబాబు,ఎం.అనితకుమారి, పిడి ఎస్.అప్పారావు, అధ్యాపకులు బి.లచ్చున్న,ఎస్. రాజు,ఎస్.సోంబాబు, కె.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది కూటమి పాలనలో ఎన్నో అద్భుతాలు సృష్టించాం

### ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే ఎన్నో అద్భుతాలు సృష్టించామని ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు అనేక పథకాలు అమలు చేసి రికార్డు నెలకొల్పినట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర స్పష్టం చేశారు. పార్వతీపురం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమిష్టిగా అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేస్తూ అందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని వెల్లడించారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం పథకంతో తల్లులు కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తోందని తెలిపారు. చదువుకున్న పిల్లలు ఎంతమంది ఉంటే అందరికీ 13,000 చొప్పున తల్లులు ఖాతాల్లోకి మరో రెండు వేలు పాఠశాల అభివృద్ధికి విడుదల చేయడం గొప్ప విషయం అన్నారు. అది ముందుచూపు ఉన్న ముఖ్యమంత్రి సామర్థ్యానికి నిదర్శనమని వెల్లడించారు. నిన్న మొన్నటి వరకు హేళనగా మాట్లాడిన శాడిస్ట్ వైసిపి నాయకులకు ఇప్పుడు మాటలు రావడం లేదని ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరస్తుడు రాజకీయ ముసుగులో ఉంటే ఎలా ఉంటుందో కళ్లారా చూస్తున్నాం

**విశాఖపట్నం, జూన్ 18, మేజర్‌న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత బుధవారం విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడారు. పల్నాడు జిల్లాలో జగన్ పర్యటన పై ఆమె స్పందించారు. నేరస్తుడు రాజకీయ ముసుగులో ఉంటే ఎలా ఉంటుందో జగన్ చూస్తే అర్థమవుతుందని, రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు జరుగుతు న్నాయని ఆమె అన్నారు.



ఇటీవల జగన్ చేపట్టిన పర్యటనలపై వ్యాఖ్యానిస్తూ, చంపడం – పరామర్శించడం అనే అంశాలనే రాజకీయ ఎజెండాగా మార్చుకున్నారని ఆరోపించారు. హెలికాప్టర్ లో సమస్యలు ఉన్నాయని సీన్ క్రియేట్ చేయడం, బెట్టింగ్ లో డబ్బులు పోయిన నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి బాధ్యతను పోలీసుల మీద వేయడం దుర్మార్గమని విమర్శించారు. గత ఏడాది జూన్ లో మరణించిన నాగమలేశ్వరరావును ఇప్పుడు పరామర్శించడం విడ్డూరమని అభిప్రాయపడ్డారు. జడ్ కేటగిరీ భద్రత కలిగిన వ్యక్తి పర్యటనలకు ఏడు రోజులు ముందే అనుమతులు తీసుకోవాల్సిన అవసరం ఉందని, పోలీసుల సూచనలను విస్మరించడం బాధ్యతారాహిత్యంగా ఉందన్నారు.జగన్ పర్యటన సందర్భంగా రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, ర్యాలీలో వైసీపీ కార్యకర్త సింగయ్య మరణంపై స్పందించకపోవడం విచారకరమన్నారు. జగన్ శవ రాజకీయాల్లో దిట్ట అని, రాజకీయ ముసుగులో కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. ఆయనను చూస్తే రాజకీయ సైకో ఏవిధంగా ఉంటాడో తెలుస్తుందని హోం మంత్రి అనిత అన్నారు. ప్రజల్లో తన ఉనికిని కోల్పోతున్నాడు అన్న భయంతో జగన్ ఈ చేష్టలు చేస్తున్నారని, జగన్ లాంటి వ్యక్తులు సమాజంలో ఉండే అర్హత కోల్పోయారన్నారు. నాయకుల్ని చూసే కార్యకర్తలు 'సినిమా చూపిస్తాం, తాట తీస్తాం' వంటి దిగజారుడు పదాలు వాడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇళ్ల బకాయి బిల్లులు విడుదల చేయాలని డిమాండ్




**అరకులోయ,జూన్18,మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి జన్మన్ పథకం ఇళ్ల బకాయి బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు.స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇళ్ల బకాయి బిల్లులు ఇంతవరకు మంజూరు చేయకపోవడంతో ఆదిమ జాతి గిరిజన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారన్నారు. అత్యంత వెనుకబడిన పివిటిజి తెగల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం 2023 వ సంవత్సరంలో పీఎం జన్మన్ పథకాన్ని ప్రారంభించినట్టు ఆయన తెలిపారు.కూడు, గూడు లేని పి వి టి జి తెగల కుటుంబాలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేస్తున్నప్పటికీ, సకాలంలో సక్రమంగా ఇళ్ల బిల్లులు చెల్లించకపోతుండడం వల్ల కోట్లాది రూపాయల బిల్లులు బకాయి పడినట్టు ఆయన చెప్పారు.అనంతగిరి మండలంలో 616 మంది లబ్ధిదారులకు 89 లక్షల రూపాయలు,అరకులోయ మండలంలో1989 మందికి కోటి 69 లక్షలు,డుంబ్రిగుడ మండలంలో 849 మందికి 70 లక్షలు,హుకుంపేట మండలంలో1211 మందికి కోటి 59 లక్షలు, ముంచంగిపుట్టు మండలంలో 31374 మందికి కోటి 57 లక్షలు,పెదబయలు మండలంలో 2180 మందికి మూడు కోట్ల ఆరు లక్షలు, పాడేరు మండలంలో 1503 మందికి కోటి 94 లక్షలు,జి. మాడుగుల మండలంలో 2572 మందికి రెండు కోట్ల 55 లక్షలు,చింతపల్లి మండలంలో 2478 మందికి కోటి 86 లక్షలు, జీకే వీధి మండలంలో 1744 మందికి రెండు కోట్ల 63 లక్షలు, కొయ్యూరు మండలంలో 476 మంది లబ్ధిదారులకు 50 లక్షల రూపాయల వంతున కేంద్ర ప్రభుత్వం ఆదిమ జాతి గిరిజన లబ్ధిదారులకు బకాయి బిల్లులు చెల్లించాల్సి ఉందని ఆయన వివరించారు.ఈ మేరకు కోట్లాది రూపాయల బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పాడేరు ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఈ నెల 27వ తేదీ శుక్రవారం ధర్నా చేపడుతున్నట్టు ఆయన చెప్పారు.ఈ ధర్నాలో పివిటిజి తెగల లబ్ధిదారులు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని పొద్దు.బాలదేవ్ కోరారు. విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు జి.బుజ్జి బాబు, జగన్నాథం,రామన్న,వెంకట్, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## యోగా డే ను విజయవంతం చేద్దాం

### విశాఖ గొప్పతనాన్ని చాటుదాం

### ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** భారత దేశ చారిత్రక నేపథ్యం గల యోగాను ఐక్యరాజ్యసమితి గుర్తించి పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా విశాఖలో యోగ డే ఘనంగా నిర్వహించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోందని అందులో పార్వతీపురం మండలం జిల్లా ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బోనేల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. పార్వతీపురం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా విశాఖలో ఈ కార్యక్రమం చేయడానికి ప్రతిపాదించడం ముఖ్యమంత్రి చంద్రబాబు సామర్థ్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఏపీ ఆర్థిక రాజధాని విశాఖలో వరల్డ్ రికార్డు యోగా కార్యక్రమం జరగడం అందులో మనందరం భాగస్వాములు కావడం అదృష్టమన్నారు. యోగ డే ను విజయవంతం చేయడానికి ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## చింతపల్లి సీజన్ -3' యూనిటీ కప్ హనుమాన్ జిమ్ సొంతం

### ట్రోఫీతో పాటు రూ.75 వేలు బహుమతి సొంతం



**చింతపల్లి జూన్ 18 మేజర్ న్యూస్ :-** గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతరను పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గడచిన నెల రోజులుగా ఉత్సాహ భరిత వాతావరణం లో నిర్వహించిన అంతర్రాష్ట్ర 'యూనిటీ చింతపల్లి సీజన్ 3' క్రికెట్ పోటీలు (టోర్నమెంట్) ఘనంగా ముగిశాయి. ఈ టోర్నమెంట్ లో మొత్తం 65 జట్లు పోటీ పడగా ఫైనల్ లో హనుమాన్ జిమ్ జట్టు, సి సి సి జట్ల మధ్య ఉత్కంఠ భరితంగా జరిగిన పోరులో సిసిసి జట్టుపై హనుమాన్ జిమ్ జట్టు పై చేయి సాధించి కప్పు కైవసం చేసుకుంది. ఉత్కంఠ గా సాగిన ఈ పోటీలో హనుమాన్ జిమ్ కెప్టెన్ పచ్చిపాల లోవరాజు ఆధ్వర్యంలోని జిమ్ సభ్యులతో విజేతల ట్రోఫీతో పాటు రూ.75,000 నగదు బహుమతిని అందుకున్నారు. రన్నర్ గా ద్వితీయ స్థానంలో నిలిచిన సిసిసి జట్టు కెప్టెన్ డి. చినబాబు రూ.35,000 నగదు బహుమతితో పాటు రన్నరప్ ట్రోఫీని అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు వేడుకలు ఎంతో వైభవంగా సాగాయి. ప్రధాన అతిథులుగా టోర్నీ నిర్వాహకులు దొండ చినబాబు, మండి భూషణం, గోవింద్, లోకేష్ తదితరులు పాల్గొని, విజేతలకు బహుమ తులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తినీ పెంపొందించడంలో ఇటువంటి క్రీడల పాత్ర కీలకమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ వంటి క్రీడల అభివృద్ధికి ఇటువంటి టోర్నమెంట్ లు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా విన్నర్, రన్నర్ లుగా నిలిచిన జట్ల సభ్యులను నిర్వాహకులు అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజులలో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లు నిర్వహించాలని లక్ష్యంతో ఉన్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన హనుమాన్ జిమ్ కెప్టెన్ లోవరాజు మాట్లాడుతూ హనుమాన్ జిమ్ (వ్యాయామశాల) లో ప్రతిరోజు వ్యాయామాలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే గాక క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని తమ బృందం ముందుకు సాగుతుందన్నారు. జిమ్ చేయడం వలన ఆరోగ్యం మెరుగవుతుందని, శరీరం దృఢత్వంగా మలుచుకు నేందుకు మంచి మార్గ మన్నారు. అదే క్రమంలో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేవిగా ఉన్నా యన్నారు. క్రీడా స్ఫూర్తితో క్రికెట్ పాల్గొన్న తమ జట్టు ఈ విజయంతో మరింత స్ఫూర్తి పొందుతూ రానున్న రోజుల్లో మరిన్ని టోర్నమెంట్లలో పాల్గొని జిల్లా, రాష్ట్ర స్థాయి లలో తమ ప్రతిభను ప్రద ర్శించాలనే లక్ష్యంతో ఉన్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. తమను ప్రోత్సహించి క్రీడలలో విజేతగా నిలి చేందుకు దోహద పడిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా హనుమాన్ జిమ్ క్రికెట్ జట్టు కెప్టెన్ లోవరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## షిప్ యార్డ్ ఇన్టెక్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. శ్రీరామమూర్తి



**మల్కాపురం, జూన్ 18, మేజర్‌న్యూస్:** హిందుస్థాన్ షిప్ యార్డ్ మాజీ సొసైటీ కార్మికుడు బీశెట్టి శ్రీనివాసరావు ఇటీవల అకాల మరణం చెందటంతో ఆ కుటుంబానికి సొసైటీ కార్మికులు ఒకరోజు వేతనాన్ని అందించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. శ్రీరామమూర్తి, ఇతర యూనియన్, సొసైటీ నాయకుల చేతుల మీదుగా ఒక రోజు వేతనం సేకరించిన రూ.1,75,953 మొత్తాన్ని చెక్ గా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు అల్లాడ గోవింద్, భాస్కర పాడీ, కన్వీనర్ యువి రావ్, నల్లా నాగరాజు ఇతర సొసైటీ ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.